www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శుక్రవారం | 11-1-2019 | పేజీలు: 16 + 20 | వెల: రూ. 6.50 | సంపుటి: 15 సంచిక: 186

శ్రీవిళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, శుక్లపక్షం; తిథి: పంచమి రా. 7.55 తదుపరి షష్ఠి; నక్షత్రం: పూర్వాభాద్ర పూర్తి; వర్జ్యం: మ.1.04-2.51; దుర్ముహూర్తం: ఉ.9.06-9.50, మ.12.45-1.29; అమృతఘడియలు: రా.11.47-1.34; రాహుకాలం: ఉ.10.30-12.00; సూర్యోదయం: 6.54; సూర్యాస్తమయం: 5.53

నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai

Joyalukkas
World's favourite jeweller
Shop online @ www.joyalukkas.com

Joyalukkas
World's favourite jeweller
Shop online @ www.joyalukkas.com




హైదరాబాద్‌లో వన్డే.. విశాఖలో టీ20

న్యూఢిల్లీ: భారత్‌లో ఆస్ట్రేలియాతో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్ తొలి వన్డేకు హైదరాబాద్ వేదిక కానుండగా.. టీ20 మ్యాచ్‌కు విశాఖ ఆతిథ్యం ఇవ్వనుంది. వచ్చే నెల 24 నుంచి ఆరంభమయ్యే టూర్‌లో భారత్-ఆస్ట్రేలియా 2 టీ20లు, 5 వన్డేల సిరీస్‌ల్లో తలపడనున్నాయి. ఇందుకు సంబంధించిన వేదికలను బీసీసీఐ విడుదల చేసింది. టీ20లు రాత్రి 7 గంటలకు, వన్డేలు మధ్యాహ్నం 1.30 గంటలకు ఆరంభం కానున్నాయి.

భారత్‌లో ఆస్ట్రేలియా పర్యటన..

తేదీ	మ్యాచ్	వేదిక
ఫిబ్రవరి 24	తొలి టీ20	బెంగళూరు
ఫిబ్రవరి 27	రెండో టీ20	విశాఖపట్నం
మార్చి 2	తొలి వన్డే	హైదరాబాద్
మార్చి 5	రెండో వన్డే	నాగపూర్
మార్చి 8	మూడో వన్డే	రాంచీ
మార్చి 10	నాలుగో వన్డే	మొహాలీ
మార్చి 13	ఐదో వన్డే	ఢిల్లీ



'సిక్సర్' కొట్టకుండానే విజయం

క్లబ్ మ్యాచ్‌లో విచిత్రం

ముంబై: ఆఖరి బంతికి ఆరు పరుగులు రావాల్సి ఉంటే ఆ మ్యాచ్ ఇచ్చే కిక్కే వేరు. ఉత్కంఠ తారస్థాయికి చేరి ఏం జరుగుతుందా.. అని అభిమానులు టెన్షన్ పడుతుంటారు. అంత టెన్షన్ పెట్టిన మ్యాచ్ చివరికి తుస్సుమనిపిస్తే ఎలావుంటుందో, అలాంటి పరిస్థితే మహారాష్ట్రలో జరిగిన ఓ లోకల్ మ్యాచ్‌కూ ఎదురైంది. సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్న ఈ మ్యాచ్ విశేషాల్లోకి వెళితే... దేశాయ్, జుని డోంబివ్లి జట్ల మధ్య ఐదు ఓవర్ల క్రికెట్ మ్యాచ్ జరిగింది. 76 పరుగుల లక్ష్యం కోసం బరిలోకి దిగిన దేశాయ్ జట్టు 4.5 ఓవర్లలో 70/4 స్కోరుతో ఉంది. ఇక గెలవాలంటే ఆఖరి బంతికి సిక్సర్ బాదాల్సిందే.. దీంతో ఇరు జట్ల మధ్య తీవ్ర ఉత్కంఠ ఏర్పడగా అటు ఒత్తిడికి లోనైన బౌలర్ తొలి బంతిని వైడ్‌గా వేశాడు.. రెండో బంతి కూడా వైడే.. ఇలా చిత్రంగా ఆరు బంతులనూ వైడ్‌గానే వేసి ప్రత్యర్థికి అనూహ్యంగా గెలుపునందించాడు. దీంతో అధికారికంగా మరో బంతి మిగిలి ఉండగానే దేశాయ్ జట్టు గట్టెక్కింది.

బ్రాండ్ విలువలో కోహ్లీనే టాప్

ముంబై: దేశంలో అత్యధిక బ్రాండ్ విలువ కలిగిన జాబితాలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీ రెండోసారీ అగ్రస్థానంలో నిలిచాడు. అయితే 2017 కంటే ఈసారి అతడి విలువ 18 శాతం పెరిగి రూ.12 వందల కోట్లకు చేరింది. డఫ్ అండ్ ఫెల్ప్స్ అనే సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం.. గతేడాది నవంబర్ వరకు కోహ్లీ ఖాతాలో 24 బ్రాండ్లు ఉన్నాయి. ఇక 21 బ్రాండ్లు కలిగిన బాలీవుడ్ నటి దీపికా పడుకోన్ (రూ.722 కోట్లు) రెండో స్థానంలో ఉంది. 700 కోట్ల రూపాయల క్లబ్‌లో వీరిద్దరే ఉండడం విశేషం. మరోవైపు గతేడాది రెండో స్థానంలో ఉన్న షారుఖ్ ఖాన్ (రూ.427 కోట్లు) ఐదో స్థానానికి పడిపోయాడు. ధోనీ (రూ.189 కోట్లు) 12వ స్థానంలో, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు (రూ.152 కోట్లు) 15వ స్థానంలో ఉన్నారు.





భారత్ పరాజయం

● 0-2తో యూఏఈ చేతిలో ఓటమి ● ఆసియా కప్

అబుదాబి: ఆసియా కప్ తొలి మ్యాచ్‌లో థాయ్‌లాండ్‌పై ఘన విజయం సాధించిన భారత్.. అదే జోరు కొనసాగించలేకపోయింది. గురువారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 0-2తో యూఏఈ చేతిలో పరాజయం పాలైంది. కల్ఫన్ ముబారక్ (41వ నిమిషం), అలీ మబ్‌కౌట్ (88వ) గోల్స్ చేసి యూఏఈని గెలిపించారు. ఆరంభం నుంచే యూఏఈ దూకుడు ప్రదర్శించింది. తొలి ఐదు నిమిషాల్లో రెండుసార్లు భారత పోస్టుపై దాడి చేశారు. అయితే, గోల్ కీపర్ గురుప్రీత్ సింగ్ అప్రమత్తతో యూఏఈ ఖాతా తెరవలేక పోయింది. 9వ నిమిషంలో భారత్ దాదాపు గోల్ చేసినంత పని చేసింది. సందేశ్ జింగాన్ హెడ్డర్ బార్‌పై నుంచి బయటకు పోయింది. ఊపిరిపీల్చుకున్న యూఏఈ వరుసగా దాడులతో భారత రక్షణ పంక్తిని ఇబ్బంది పెట్టినా టీమిండియా డిఫెన్స్ సమర్థంగా అడ్డుకుంది. అయితే, 13వ నిమిషంలో భారత్‌కు లభించిన సువర్ణావకాశాన్ని ఆషిక్ కురియన్ వృథా చేశాడు. 11వ నిమిషంలో డిఫెన్స్‌ను తప్పించుకుంటూ ఛెత్రి ఇచ్చిన పాస్‌ను అందుకున్న ఆషిక్.. గోల్ పోస్టు ముందు గోల్ కీపర్‌ను తప్పించ లేకపోయాడు. మరో 12 నిమిషాల తర్వాత ఛెత్రి కొట్టిన హెడ్డర్‌ను యూఏఈ కీపర్ అద్భుతంగా అడ్డుకోవడంతో భారత ఆటగాళ్లు తీవ్రంగా నిరాశచెందారు. అయితే, ఫస్టాఫ్ మరో మూడు నిమిషాల్లో ముగుస్తుందనగా కల్ఫన్ ముబారక్ ఫ్రీకిక్‌ను గోల్‌గా మలచి ఆతిథ్య జట్టును 1-0 ఆధిక్యంలో నిలిపాడు. కానీ, తర్వాతి నిమిషంలోనే ఛెత్రి స్కోరు సమం చేసినంత పని చేశాడు. డిఫెన్స్‌ను తప్పించుకుంటూ దూసుకెళ్లిన ఛెత్రి.. క్రాస్‌గా కొట్టిన కిక్.. త్రుటిలో గోల్ పోస్టు పక్కకు పోయింది. సెకండాఫ్ మొదలైన 8వ నిమిషంలోనే భారత్‌కు గోల్ చేసే అవకాశం లభించింది. అయితే, ఉదంతా సింగ్ కొట్టిన షాట్ క్రాస్ బార్‌కు తగిలి వెనక్కు రావడంతో మరో అవకాశం చేజారింది. 88వ నిమిషంలో అలీ మబ్‌కౌట్ గోల్‌తో స్కోరు డబులైంది.



పాండ్యా, రాహుల్‌లపై బోర్డు సీరియస్

వేటు ఖాయమే!

ముంబై: భారత క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌ల అసభ్య వ్యాఖ్యలపై బీసీసీఐ కఠిన చర్యలకు దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓ టీవీ చాట్ షోలో మహిళల గురించి వీరిద్దరు నోరు జారడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమైన విషయం తెలిసిందే. ఇప్పటికే వీరికి బీసీసీఐ షోకాజ్ నోటీసు జారీ చేయగా పాండ్యా బహిరంగ క్షమాపణ తెలిపాడు. కానీ వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో క్రికెట్ పరిపాలక కమిటీ (సీఓఏ) చీఫ్ వినోద్ రాయ్.. రెండు మ్యాచ్‌ల నిషేధాన్ని ప్రతిపాదించారు. 'హార్దిక్ వివరణపై నేను సంతృప్తి చెందలేదు. అందుకే ఇద్దరిపై రెండు మ్యాచ్‌ల నిషేధాన్ని విధించాలని సూచించాను. డయానా ఎడుల్జీని సంప్రదించాక తుది నిర్ణయం తీసుకుంటాం' అని రాయ్ తెలిపారు. అలాగే ఈ వ్యవహారాన్ని డయానా బీసీసీఐ లీగల్ సెల్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. దీంతో పాటు బోర్డు తాత్కాలిక అధ్యక్షుడు వీకే ఖన్నా, కార్యదర్శి అమితాబ్ చౌధురి, కోశాధికారి అనిరుధ్ చౌధురిల అభిప్రాయాన్ని కూడా ఆమె కోరారు. దీనిపై స్పందించిన అనిరుధ్ చౌధురి.. ఆటగాళ్లపై కఠినంగా వ్యవహరించాలని, తక్షణం వారిపై వేటు వేయాలని తెలిపారు.

అనుమతి ఎవరిచ్చారు?

అసలు ఓ వినోద కార్యక్రమంలో పాల్గొనేందుకు పాండ్యా, రాహుల్‌లకు ఎవరు అనుమతించారని కోశాధికారి అనిరుధ్ చౌధురి ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై వెంటనే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. 'కాంట్రాక్ట్ ఆటగాళ్లు ఇలాంటి వాటిలో పాల్గొనాలంటే ముందుగా బోర్డు నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ వారికి నిజంగానే పర్మిషన్ లభించి ఉంటే ఎవరిచ్చారో తేలాలి' అని అన్నారు.



భారత మేటి బాక్సర్ మేరీ కోమ్ టాప్ లేపింది. వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో పసిడి పంచ్‌తో అదరగొట్టిన మేరీ.. ఐబా ర్యాంకింగ్స్‌లో నెం:1 ర్యాంక్‌ను కైవసం చేసుకుంది. 2018లో అద్భుత ప్రదర్శన చేసిన కోమ్.. 48 కిలోల విభాగంలో మొత్తం 1700 పాయింట్లతో అగ్రపీఠమెక్కింది. 57 కిలోల్లో సోనియా లాథర్ రెండో ర్యాంక్ దక్కించుకుంది.

Yes... నేనే నెం.1

● అగ్రస్థానంలో మేరీకోమ్
● ఐబా తాజా ర్యాంకింగ్స్

న్యూఢిల్లీ: మహిళల వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో ఆరు స్వర్ణాలతో చరిత్ర సృష్టించిన మేరీ కోమ్.. అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ (ఐబా) ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. గత నవంబర్‌లో ఢిల్లీలో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్ 48 కిలోల విభాగంలో స్వర్ణం నెగ్గిన మేరీ.. గురువారం తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో మొత్తం 1700 పాయింట్లతో నెం:1 ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. 36 ఏళ్ల మేరీ 2020 ఒలింపిక్స్‌లో 51 కిలోల విభాగంలో బరిలోకి దిగనుంది. 48 కిలోల విభాగాన్ని టోక్యో విశ్వక్రీడల నుంచి తప్పించడంతో ఆమె తన వెయిట్ కేటగిరీని మార్చుకోవాల్సి వచ్చింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో కోమ్ కాంస్య పతకం సాధించిన సంగతి తెలిసిందే. ముగ్గురు పిల్లల తల్లయిన కోమ్.. 2018 కామన్వెల్త్ గేమ్స్, పోలెండ్‌లో జరిగిన టోర్నీలో పసిడి పతకాలతో మెరవగా.. బల్గేరియాలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక స్ట్రాండ్జా మెమోరియల్‌లో రజతం దక్కించుకుంది. గత ఏడాది పేలవ ప్రదర్శన చేసినా.. 57 కిలోల విభాగంలో సోనియా లాథర్ రెండో ర్యాంక్‌ను సొంతం చేసుకోవడం విశేషం. కాగా, యువ బాక్సర్లు పింకీ జాంగ్రా (51 కిలోలు), ఆసియా రజత పతక విజేత మనీషా మౌన్ (54 కిలోలు) ఆయా విభాగాల్లో ఎనిమిదో ర్యాంక్‌లో నిలిచారు. వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో రజతం సాధించిన సిమ్రన్‌జిత్ కౌర్ (64 కిలోలు) 4వ, వెటరన్ బాక్సర్ సరితాదేవి 16వ స్థానాల్లో నిలిచారు. ఇండియా ఓపెన్ స్వర్ణ పతక విజేత, వరల్డ్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన లవ్లీనా (69 కిలోలు) 5వ ర్యాంక్ సాధించింది. కాగా పురుషుల ర్యాంకులను ఇంకా అప్‌డేట్ చేయలేదు.



సూపర్ బాక్సర్ మేరీ..

దేశం గర్వించదగిన బాక్సర్ మేరీ కోమ్. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన ఏకైక మహిళా బాక్సర్ మేరీనే..! తల్లిదండ్రులు 'మాంగ్తే చుగ్నేజంగ్'గా నామకరణం చేయగా.. బాక్సర్‌గా ఎదిగిన తర్వాత 'మేరీ'గా మార్చుకుంది. పేద కుటుంబంలో జన్మించిన కోమ్‌కు చిన్నతనంలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ వైపు ఆకర్షితురాలైనా.. ఆసియాడ్ స్వర్ణం సాధించిన డింకో సింగ్ స్ఫూర్తితో బాక్సింగ్‌ను ఎంచుకుంది.

- నలుగురు సంతానంలో చిన్నదైన మేరీ.. తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటూ పొలం పనులు కూడా చేసింది.
- 2000లో రాష్ట్రస్థాయి పోటీల్లో తొలి విజయాన్ని రుచి చూసిన కోమ్.. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఈస్టిండియా మహిళల చాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శన కనబరచింది.
- 2000 నుంచి 2005 మధ్య ఐదుసార్లు జాతీయ చాంపియన్‌గా నిలిచింది. 2001లో జరిగిన వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో రజతం సాధించిన మేరీ.. 2002, 2005, 2006, 2008, 2010ల్లో స్వర్ణాలతో మెరిసింది. ఆ తర్వాత 2018లో పసిడితో చరిత్ర సృష్టించింది.
- 2010లో ఢిల్లీలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో క్వీన్స్ బ్యాటన్ బేరర్‌గా గౌరవం అందుకుంది.
- 2010 ఆసియా క్రీడల్లో 51 కిలోల విభాగంలో తలపడిన మేరీ కాంస్యం సొంతం చేసుకుంది. ఒలింపిక్ పతకం నెగ్గిన భారత తొలి మహిళా బాక్సర్‌గా నిలిచింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లోనూ కాంస్యం సాధించింది. ఇంచియాన్‌లో జరిగిన ఆసియాడ్‌లో స్వర్ణం నెగ్గింది.
- అర్జున, రాజీవ్ ఖేల్‌రత్న అవార్డులతోపాటు ప్రతిష్ఠాత్మక పౌర పురస్కారం 'పద్మ భూషణ్' కూడా అందుకుంది.
- కోమ్ బయోగ్రఫీ 'అన్ బ్రేకబుల్' 2013లో విడుదలైంది. ఆ తర్వాత ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలో బయోపిక్ కూడా నిర్మితమైంది.

ధోనీ.. ఓ దిక్సూచి

● ఓపెనర్ రోహిత్ శర్మ



సిడ్నీ: రాబోయే వన్డే ప్రపంచ కప్‌లో ఎంఎస్ ధోనీ కీలక పాత్ర పోషిస్తాడని భారత జట్టు ఓపెనర్ రోహిత్ శర్మ అభిప్రాయపడ్డాడు. ఇటీవలి కాలంలో వెటరన్ కీపర్ ధోనీ బ్యాటింగ్ ఫామ్ తరచూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. కానీ అతను జట్టులో ఉంటే ఆటగాళ్లకు భరోసాగా ఉంటుందని, అందరికీ దిక్సూచిలా ఉపయోగపడతాడని రోహిత్ కొనియాడాడు. 'కొన్నేళ్లుగా ధోనీ ప్రభావాన్ని డ్రెస్సింగ్ రూమ్‌లో, మైదానంలో చూస్తూనే ఉన్నాం. అతను వికెట్ల వెనకాల ఉంటే కెప్టెన్‌కు ధైర్యంగా ఉంటుంది. అలాగే ధోనీతో కలిసి ఉంటే యువ ఆటగాళ్లలోనూ ప్రశాంతచిత్తం అలవడుతుంది. మ్యాచ్‌ల్లో ఇది చాలా ముఖ్యం. కెప్టెన్‌గా ధోనీ జట్టును చాలా ఏళ్లు నడిపించాడు. ఆ హోదా నుంచి తప్పుకున్నాక కూడా అతడి విలువైన సలహాలు జట్టుకు ఉపయోగపడ్డాయి. అంతేకాకుండా లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ బలంగా ఉంటుంది. ఫినిషర్‌గా అతడు ఎన్ని మ్యాచ్‌లను గెలిపించాడో మనమంతా చూసిందే. చాహల్, కుల్దీప్‌లాంటి యువ బౌలర్లు ధోనీ సలహాలతో లాభపడ్డారు' అని రోహిత్ వివరించాడు.

ప్రపంచకప్ జట్టులో మార్పులుంటాయి!

ఆటగాళ్ల ఫామ్ ఆధారంగా వచ్చే ప్రపంచకప్‌లో ఆడే జట్టులో ఒకటి రెండు మార్పులకు అవకాశం ఉంటుందని రోహిత్ శర్మ తెలిపాడు. 'ప్రపంచకప్‌కు ముందు జరిగే వన్డేలను ప్రస్తుత జట్టు ఆడే చాన్స్ ఉంది. కానీ ఇంగ్లండ్‌లో ఆడేందుకు ప్రతీ ఆటగాడి స్థానం పక్కా అని ఇప్పుడే చెప్పలేం. వచ్చే కొన్ని నెలల్లో ఆటగాళ్ల ఫామ్, గాయాల ఆధారంగా స్వల్ప మార్పులూ ఉండవచ్చు' అని రోహిత్ అన్నాడు. ఈ ఫార్మాట్‌లో టాపార్డర్ బాగానే ఉన్నా మిడిలార్డర్ సమస్య వేధిస్తున్న విషయం తెలిసిందే.



శ్రీకాంత్

అవధెతో బెంగళూరు ఢీ

నేడు తొలి సెమీస్ ● ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్

బెంగళూరు : ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ తుది అంకానికి చేరుకుంది. శుక్రవారం జరిగే తొలి సెమీఫైనల్లో బెంగళూరు రాప్టర్స్-అవధె వారియర్స్ తలపడనున్నాయి. శనివారం..హైదరాబాద్ హంటర్స్-ముంబై రాకెట్స్ నడుమ రెండో సెమీస్ జరగనుంది. ఇక..గురువారం జరిగిన ఆఖరి పోరులో చెన్నై స్మాషర్స్‌ను 3-2తో ఓడించిన బెంగళూరు రాప్టర్స్ సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. తొలి మ్యాచ్‌లో పరాజయం చవిచూసిన బెంగళూరు..చెన్నై ట్రంప్ మ్యాచ్‌ను చేజిక్కించుకొని సెమీస్ పోటీలో కొచ్చింది. ట్రంప్ మ్యాచ్‌లో ఓటమితో ఈ పోరు ద్వారా ఆరు పాయింట్లు సాధించే అవకాశాలు చెన్నై చేజార్చుకుంది. మొదటి పురుషుల డబుల్స్ మ్యాచ్‌లో అహసాన్/సెతియవాన్‌ల బెంగళూరు జోడీ 15-14, 9-15, 11-15 స్కోరుతో అడ్‌కాక్/చుంగ్ చేతిలో ఓడిపోయింది. అయితే చెన్నై ట్రంప్‌గా ఎంచుకున్న పురుషుల సింగిల్స్‌లో సాయిప్రణీత్ 15-11, 15-12 స్కోరుతో వెటరన్ పారుపల్లి కశ్యప్‌పై గెలిచి బెంగళూరును ఆధిక్యంలో నిలిపాడు. ఇక తమ ట్రంప్ మ్యాచ్‌లో బెంగళూరు కెప్టెన్ కిడాంబి శ్రీకాంత్ 15-10, 15-10 స్కోరుతో చాంగ్ వీ ఫెంగ్‌పై గెలుపొందాడు. దాంతో బెంగళూరు 3-0 ఆధిక్యం ప్రదర్శించింది. కానీ తరువాతి మహిళల సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో చెన్నై గెలుపొందినా ప్రత్యర్థి ఆధిక్యాన్ని మాత్రమే తగ్గించగలిగింది.



సెరెనాకు సంక్లిష్టం

ఆస్ట్రేలియన్ ఓపెన్

మెల్‌బోర్న్: రికార్డు స్థాయిలో 24వ గ్రాండ్‌స్లామ్ కోసం ఎదురుచూస్తున్న సెరెనా విలియమ్స్‌కు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో క్లిష్టమైన డ్రా ఎదురైంది. నాలుగో రౌండ్‌లో 16వ సీడ్ సెరెనా.. ప్రపంచ నెంబర్‌వన్ సిమోనా హలెప్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అలాగే గతేడాది యూఎస్ ఓపెన్ ఫైనల్‌లో సెరెనాను ఓడించిన నవోమి ఒసాక కూడా ఇదే పార్శ్వంలో ఉంది. 2017లో ఏడు వారాల గర్భవతిగా ఉన్న సమయంలోనే సెరెనా ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. మరో పార్శ్వంలో ఉన్న డిఫెండింగ్ చాంప్ కరోలిన్ వోజ్నియాకి మూడో రౌండ్‌లో మరియా షరపోవాను ఢీకొంటుంది. పురుషుల విభాగంలో హ్యాట్రిక్ టైటిల్ కోసం పోటీపడుతున్న మూడో సీడ్ రోజర్ ఫెడరర్‌కు క్వార్టర్స్ వరకు పోటీ లేదు. అంతా సవ్యంగా సాగితే మరోసారి సెమీస్‌లో నడాల్, ఫెడరర్ పోటీ జరిగే చాన్స్ ఉంటుంది. టాప్ సీడ్ జొకోవిచ్ క్వార్టర్స్‌లో నిషికొరితో తలపడవచ్చు.

తొలి వన్డేకు మిచెల్ మార్ష్ దూరం

సిడ్నీ: అనారోగ్యం కారణంగా ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ మిచెల్ మార్ష్ భారత్‌తో శనివారం జరిగే తొలి వన్డేకు దూరమయ్యాడు. అతని స్థానంలో ఆస్టన్ టర్నర్ వన్డేలలో అరంగేట్రం చేయనున్నాడు. గత రెండు రోజులుగా మార్ష్ అజీర్తితో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు కోచ్ జస్టిన్ లాంగర్ తెలిపాడు. అతని పరిస్థితిని సమీక్షించిన తరువాత చివరి రెండు వన్డేలకు అందుబాటులో ఉండేది...లేనిదీ నిర్ణయిస్తామన్నాడు. మార్ష్ స్థానంలో బిగ్‌బాష్ లీగ్‌లో ప్రతిభ చూపిన 25 ఏళ్ల టర్నర్‌ను జట్టులో చేర్చామన్నాడు.





www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
శుక్రవారం | 11-1-2019
Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal
Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai
వెల: రూ. 6.50 | పేజీలు: 16 + 20 | సంపుటి: 15 సంచిక: 186 | నిజామాబాద్ సిటీ*



దేశానికి క్షిపణి రక్షణ

ప్రతి పరిశోధనశాలలో ఉన్న శాస్త్రవేత్తల్లో 25 శాతం మంది.. భవిష్యత్తు టెక్నాలజీలపైనే పరిశోధనలు చేయాలి. వాటిని అభివృద్ధి చేయడానికి అవసరమైన వ్యూహాలను రూపొందించుకోవాలి. వచ్చే పదేళ్లలో పూర్తి స్వయం సమృద్ధి సాధించాలనేది మా లక్ష్యం.

డాక్టర్ జి.సతీశ్ రెడ్డి.. దేశ రక్షణలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్న రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) పగ్గాలను పిన్నవయసులో చేపట్టిన తెలుగువాడు! మన క్షిపణులు, ఇతర రక్షణ వ్యవస్థల్లో ఉపయోగించే కీలక నేవిగేషన్ పరికరాలెన్నింటినో రూపొందించిన విశిష్ట శాస్త్రవేత్త. నెల్లూరుజిల్లా మహిమలూరులో పుట్టిపెరిగి.. 'డీఆర్‌డీఎల్' లో యువశాస్త్రవేత్తగా కెరీర్ మొదలుపెట్టి.. రక్షణమంత్రి శాస్త్రీయ సలహాదారు స్థాయికి ఎదిగిన ప్రతిభాశాలి. డీఆర్‌డీవో చైర్మన్‌గా పదవి చేపట్టిన తరువాత తొలిసారి ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. డీఆర్‌డీవో ప్రస్తుత ప్రాథమ్యాలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు.



- క్షిపణి రంగంలో మనకు తిరుగులేదు.. అనేక రంగాల్లో స్వావలంబన సాధించాం
- సెన్సర్ల పరంగా అభివృద్ధి చెందాలి.. భవిష్యత్తు టెక్నాలజీల తయారీలో 25% శాస్త్రవేత్తలు
- అణు జలాంతర్గాములు, తేలికపాటి యుద్ధ విమానాలను అభివృద్ధి చేసిన దేశాల్లో మనం
- రక్షణ రంగంలోనూ 'మేకిన్ ఇండియా'.. ప్రైవేటు భాగస్వామ్యమూ రక్షణకు కీలకమే
- ఆకాశ్ క్షిపణుల విడిభాగాలు ప్రైవేటు సంస్థలవే.. కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం

'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో సతీశ్ రెడ్డి

'డేర్ టు డ్రీమ్' అనే ఒక పోటీని రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ఈ పోటీలో ఆరు విభాగాలున్నాయి. విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ కంపెనీలు ఇలా ఈ ఆరు విభాగాల్లో ఎవరైనా తమకు వచ్చిన ఆలోచనలను పోటీకి పంపవచ్చు. మొదటి బహుమతి కింద రూ.10లక్షలు ఇస్తాం. గొప్ప ఆలోచన సాకారం కావడానికి నిధులనూ అందిస్తాం.

చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత డీఆర్‌డీవో శాస్త్రవేత్తలకు, సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాలేమిటి?

మన దేశ రక్షణ విషయంలో డీఆర్‌డీవో పాత్ర మున్ముందు మరింతగా పెరగనుంది. ఇందుకుగాను మా సిబ్బందికి, శాస్త్రవేత్తలకు రెండు లక్ష్యాలను నిర్దేశించాం. ఒకటి.. ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేసి, సైనిక దళాలకు అందించడం. రెండు.. భవిష్యత్తులో మనకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం. ఈ లక్ష్యాల ప్రాతిపదికనే మా కార్యక్రమాలన్నీ జరుగుతాయి. దీని కోసం కొన్ని ప్రణాళికలను కూడా

మిగతా 15వ పేజీలో...



వ్యాపారులకు తాయిలం

- జీఎస్టీ మినహాయింపు పరిమితి రెట్టింపు
- 20 లక్షల మంది వ్యాపారులకు ప్రయోజనం
- జీఎస్టీ మండలి నిర్ణయం.. మరిన్ని వరాలు!

సార్వత్రిక ఎన్నికల వేళ బీజేపీ క్రమేణా తన ఓటు బ్యాంకును పదిలపర్చుకొంటోంది. ఆర్థికంగా బలహీనవర్గాల వారికి పది శాతం రిజర్వేషన్లతో అగ్రవర్ణాల ఓట్లకు గాలం వేసిన కమలం పార్టీ- ఇపుడు వెంటనే మరో ఓటుబ్యాంకైన బనియాలను (వ్యాపారులను) తనవైపు తిప్పుకొనే తాయిలం విసిరింది. వస్తు-సేవల పన్ను (జీఎస్టీ)కిందకు వచ్చే వ్యాపార పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ. 20 లక్షల నుంచి రూ. 40 లక్షలకు పెంచింది. జీఎస్టీతో దెబ్బతిన్న వ్యాపారవర్గాలను ప్రసన్నం చేసుకొనేందుకుగాను ఈ నిర్ణయం తీసుకుంది.



అంతేకాదు.. కాంపోజిషన్ పథకం కింద ఉన్న పరిమితిని కోటిరూపాయల నుంచి కోటిన్నరకు పెంచుతూ జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంది. 50 లక్షల టర్నోవర్ ఉండే వస్తుసేవల సంస్థలు కావలిస్తే కాంపోజిషన్ స్కీంలో చేరి ఆరుశాతం పన్ను కట్టడానికి కూడా వెసులుబాటు కల్పించింది. ఏప్రిల్ 1 నుంచి ఇది అమల్లోకి వస్తుంది. జీఎస్టీ పరిధి నుంచి పూర్తిగా వైదొలిగే అవకాశాన్ని కూడా చిన్న కంపెనీలకు ఇచ్చింది. వార్షిక టర్నోవర్

మిగతా 14వ పేజీలో...

ఉద్యోగుల బిల్లులూ పెండింగ్

దాదాపు 400 కోట్ల రూపాయలు బకాయి

- జీపీఎఫ్ రుణాలు, గ్రాట్యుటీకీ కటకటే.. మెడికల్ రీయింబర్స్‌మెంట్‌లోనూ జాప్యం
- అడ్వాన్సులు, గృహ, వాహన రుణాలు లేవు.. 3 నెలలుగా ఉద్యోగులకు తిప్పలు
- ఆఫీసుల చుట్టూ రిటైర్డ్ ఉద్యోగుల ప్రదక్షిణ.. వేతనాలు ఏడెనిమిది రోజుల ఆలస్యం

హైదరాబాద్ ఉపాధ్యాయురాలు సుజాత సెప్టెంబరులో పదవీ విరమణ చేశారు. జీపీఎఫ్, గ్రాట్యుటీ డబ్బు కోసం దరఖాస్తు చేసుకున్నారు. గ్రాట్యుటీ రూ.12 లక్షలు, జీపీఎఫ్ రూ.18 లక్షలు రావాలి. మొత్తం రూ.30 లక్షల బిల్లులు విద్యా శాఖలో ప్రాసెస్ అయి నవంబరులో జిల్లా పే అండ్ అకౌంట్స్ ఆఫీసు(డీపీఏవో)కు చేరాయి. కానీ... డీపీఏవో అధికారులు బిల్లును పాస్ చేయడం లేదు. ఎందుకంటే... విద్యా శాఖ ఖాతాలో నిధుల్లేవు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చెందిన రాధాదేవి టీచరు సమస్య కూడా ఇలాగే ఉంది. రిటైర్మెంట్‌తో ఆమె నవంబరులో జీపీఎఫ్, గ్రాట్యుటీ సొమ్ము కోసం దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం రూ.28 లక్షల వరకూ రావాలి. కానీ బిల్లులు డీపీఏవోలో ఆగిపోయాయి.

హైదరాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు, గెజిటెడ్, నాన్-గెజిటెడ్ అధికారులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, కింది స్థాయి సిబ్బంది బిల్లులన్నీ పెండింగ్‌లో పడిపోతున్నాయి. దాదాపు మూడు నెలలుగా రకరకాల ఆటంకాలు ఎదుర్కొంటున్నాయి. అవి ఏ రకమైనా బిల్లులైనా

మిగతా 6వ పేజీలో...



నారాయణపేటను జిల్లాగా చేస్తామని ప్రకటించిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి(నారాయణపేట), చిట్టెం రామ్మోహన్‌రెడ్డి (మక్తల్)





అలోక్‌కు ఉద్వాసన!

- సీబీఐ డైరెక్టర్‌గా రెండోసారి తొలగింపు
- పునఃప్రతిష్ఠించిన 48 గంటల్లో బదిలీ
- అగ్నిమాపక శాఖ డీజీగా నియామకం
- ఉన్నత స్థాయి కమిటీ మెజారిటీ నిర్ణయం
- డైరెక్టర్‌గా మళ్లీ నాగేశ్వరరావుకే బాధ్యతలు
- అలోక్ తొలగింపును వ్యతిరేకించిన ఖర్గే

15



మేరీకోమ్ నంబర్ వన్

ప్రపంచ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం

సూపర్ బాక్సర్ మేరీ కోమ్ అంతర్జాతీయ బాక్సింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్ లేపింది. గత నవంబరులో జరిగిన మహిళల వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో ఆరో స్వర్ణంతో చరిత్ర సృష్టించిన మేరీ.. తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకుంది. 48 కిలోల విభాగంలో మేరీకోమ్ 1700 పాయింట్లు సాధించింది.

2

సర్పంచులకు భారీగా నామినేషన్లు

- సర్పంచ్ పదవులకు 27,940
- వార్డు సభ్యులకు 97,690
- 21న తొలి విడత పంచాయతీ
- రెండో విడతకు నామినేషన్ల దాఖలు నేటి నుంచే

11



బొటానికల్ గార్డెన్ నమూనాను పరిశీలిస్తున్న ఏపీసీ పార్థసారథి

ఇదేమి బీమా!?

- ప్రీమియం వసూలుపై శ్రద్ధ క్లెయిముపై ఏదీ!?
- పంట క్షేత్రాల పరిశీలనకు సిబ్బంది కరువు
- నష్టం అంచనాల తయారీలో సిబ్బంది విఫలం
- బీమా కంపెనీలపై పార్థసారథి అసంతృప్తి
- పంటల బీమాకు ఇక ఏడాదికి ఒకేసారి టెండర్
- అడవి పందులు, కోతులు, జింకల నష్టానికీ బీమా
- ఉరుములు, మెరుపులు, అగ్ని ప్రమాదాలకు కూడా

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): "ప్రీమియం సేకరణపై చూపించే శ్రద్ధ.. రైతులు నష్టపోయినప్పుడు.. క్లెయిమ్ సెటిల్‌మెంట్ చేసే సమయంలో ఉండడం లేదు. సిబ్బందిని సరిపడా నియమించడం లేదు. దాంతో, పంట క్షేత్రాలను పరిశీలించడం ఇబ్బందిగా మారింది. పంట నష్టం జరిగినప్పుడు అంచనాలు తయారు చేయటంలో కూడా విఫలమవుతున్నారు" అంటూ క్రాప్ ఇన్సూరెన్స్ కంపెనీల అధికారులు, సిబ్బందిపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బీమా

మిగతా 6వ పేజీలో...

85 డిపోల్లో నష్టాలే

- డీజిల్ ధరల పెరుగుదలే కారణం
- ఆదాయాన్ని 10% పెంచాల్సిందే
- లాభాల కోసం ప్రత్యేక కమిటీ
- వెయ్యి బస్సుల కొనుగోలు
- ఆర్టీసీపై సమీక్షలో ఎండీ సునీల్‌శర్మ

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) మరింత నష్టాల్లో కూరుకుపోతోంది. లాభాల కోసం చేస్తున్న ప్రయత్నాలు, అనుసరిస్తున్న విధానాలు ఫలించడం లేదు. డీజిల్ ధరలు, వేతనాల పెరుగుదల మేరకు టికెట్ చార్జీలు పెరగకపోవడం వంటి అంశాలు ఇందుకు కారణంగా కనిపిస్తున్నాయి. గత ఏడాది వరకు 23 డిపోలు లాభాల్లో ఉంటే.. ఇప్పుడు ఆ సంఖ్య 12కు పడిపోయింది. ఏడాది కాలంలో మరో 11 డిపోలు నష్టాల్లోకి కూరుకుపోయాయి. ఈ నేపథ్యంలో నష్టాల నుంచి గట్టెక్కడానికి కొత్త వ్యూహాలను అనుసరించాలంటూ రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి, సంస్థ

మిగతా 6వ పేజీలో...

రాహుల్‌గాంధీకి మహిళా కమిషన్ నోటీసు



- నిర్మలపై ఆయన వ్యాఖ్యలు అనైతికం
- స్త్రీద్వేషపూరితం, అసభ్యకరం: రేఖా శర్మ
- సోనియాను మోదీ ఎన్నో అన్నారు: కాంగ్రెస్

16





ఆధార్‌తో బడిపిల్లల అనుసంధానం



- వేలి ముద్రలు, ఐరిస్ వివరాల సేకరణ
- హాజరు, ప్రవేశాల వివరాలకు ఉపయోగం

14

సీసీఎల్ఏకు మంగళం!

- స్టాంపులు, రిజిస్ట్రేషన్, సర్వే సెటిల్‌మెంట్
- కమిషనరేట్లన్నీ రెవెన్యూ శాఖలో విలీనం

14

వాయిదా పర్వంలో అయోధ్య

ఎంతో మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్న అయోధ్య కేసు విచారణ మరోమారు వాయిదాపడింది. ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం నుంచి జస్టిస్ లలిత్ తప్పుకోవడంతో, ఆయన స్థానంలో మరొకరిని చేర్చుకొని కొత్త ధర్మాసనం జనవరి 29నుంచి విచారణ ఆరంభించబోతున్నది. ధర్మాసనంలో జస్టిస్ లలిత్ ఉండటంపై ముస్లిం పిటిషనర్ల తరఫు న్యాయవాది రాజీవ్ ధావన్ అభ్యంతర పెడుతూ, ఇరవైయేళ్ళక్రితం లలిత్ న్యాయవాదిగా కల్యాణ్ సింగ్ తరఫున ఇదే కేసులో వాదించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కేసుకూ అప్పటికేసుకూ ప్రత్యక్ష సంబంధమేమీ లేదని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేసినప్పటికీ, న్యాయ మూర్తుల రహస్య చర్చల తరువాత, లలిత్ తప్పుకోవాలనే నిర్ణయించుకున్నారు. అయోధ్య కేసులో మరింత జాప్యం అధికారపక్షాన్ని ఇబ్బందిలో పడ వేసేదే.

ధర్మాసనంలో లలిత్ ఉనికిని ప్రస్తావించిన ధావన్, ఈ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని గతంలో పట్టుబట్టిన విషయం అటుంచితే, ముగ్గురు సభ్యుల బెంచ్ ముందుకు రావల్సిన ఈ కేసును ప్రధాన న్యాయ మూర్తి హఠాత్తుగా మనసు మార్చుకొని ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి తెచ్చారు. కేసులో ఇమిడివున్న సంక్లిష్ట అంశాలు, పరిస్థితుల వల్ల ధర్మాసనం ఏర్పాటుకు ఇది పూర్తిగా అర్హమైనదని గొగోయ్ అంటున్నారు. యాభై ట్రంకు పెట్టెల నిండా ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించాల్సి ఉన్నదనీ, వాటిలో అనేకం సంస్కృతం, అరబిక్, ఉర్దూ, హిందీ, గురుముఖి ఇత్యాది భాషల్లో ఉన్నందున అనువాదాలు కూడా జరగవలసి ఉన్నదని గొగోయ్ గుర్తుచేశారు. కేసు లోతైనదీ, భారమైనదీ అని గుర్తుచేయడం ఆయన ఉద్దేశం కావచ్చు. కేసును భూ వివాదంగా మాత్రమే చూస్తానని ప్రకటించిన గొగోయ్, ధర్మాసనం ప్రకటించడం ఆశ్చర్యకరమైన పరిణామమే. గత ఏడాది సెప్టెంబరు 27న ముస్లిం పక్షాలు ఈ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని అభ్యర్థించినప్పుడు, దీపక్ మిశ్రా ఆధ్వర్యంలోని ముగ్గురు సభ్యుల బెంచ్ తిరస్కరించింది. 1994నాటి ఇస్మాయిల్ ఫారూకీ కేసులో సుప్రీంకోర్టు నమాజ్‌కు, మసీదుకు మధ్య ఉన్న సంబంధాన్ని తెంపివేస్తూ తీర్పు చెప్పడంతో, అది అలహాబాద్ హైకోర్టు తీర్పును ప్రభావితం చేసి తాము భూమి హక్కులను కోల్పోయేట్టు చేసిందన్నది ముస్లిం పక్షాల వాదన. అలహాబాద్ హైకోర్టు వివాదాస్పద ప్రాంతాన్ని మూడు ముక్కలు చేసి సున్నీవక్ఫ్‌బోర్డు, నిర్మోహి అఖాడా, రామ్‌లల్లాలకు పంచిన విషయం తెలిసిందే. ఫారూకీ కేసులో తీర్పు 1993 నాటి 67 ఎకరాల అయోధ్య భూసేకరణ చట్టానికి పరిమితమైనదిగా చూడాలనీ, అందువల్ల దానిని సమీక్షించాల్సిన అవసరం లేదని దీపక్ మిశ్రా బెంచ్ సెప్టెంబరులో తేల్చేసింది. 2.77 ఎకరాల అసలు భూ వివాదాన్ని ఫారూకీ కేసు ప్రభావితం చేయబోదు కనుక విస్తృత ధర్మాసనం అవసరం లేదని ప్రకటించింది. జస్టిస్ నజీర్ ఈ తీర్పుతో విభేదిస్తూ, మసీదుకు నమాజ్‌కు మధ్య ఉన్న బంధాన్ని మత ప్రాతిపాదికన నిర్ధారించాల్సి ఉందని ప్రకటించారు.

పలు వివాదాలను, అడ్డంకులనూ ఛేదించి దీపక్ మిశ్రా అందించిన ఈ కేసు గొగోయ్ వచ్చిన తరువాత కూడా వేగంగా కదులుతుందని బీజేపీ నాయకులు అప్పట్లో ఆశించారు. అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న ఈ కేసును భూ వివాదంగా మాత్రమే చూస్తానని ప్రకటించిన గొగోయ్ ఇప్పటివరకూ ముగ్గురు సభ్యులతోనే నడిపి, ఇంతలోనే ధర్మాసనాన్ని ప్రకటించడం వెనుక గతాన్ని తవ్వితీసే ఆలోచన ఉన్నదా? అని పలువురి అనుమానం. మతం, విశ్వాసాల లోతుల్లోకి పోదల్చుకోనప్పుడు, రాజ్యాంగాన్ని భాష్యం చెప్పవలసిన అవసరం లేనప్పుడు, ఈ కేసుకు రాజ్యాంగ ధర్మాసనం అక్కరలేదు. కేసు తీవ్రతను బట్టి ఎంతమంది న్యాయమూర్తులు ఉండాలో నిర్ణయించే అధికారం చీఫ్ జస్టిస్‌కు ఉన్నప్పటికీ, సత్వర విచారణ అవసరం లేదని అంటూ ఈ కేసును వాయిదాలు వేస్తూ వచ్చిన ప్రధాన న్యాయమూర్తి ఇప్పుడు గతాన్ని తిరగదోడేందుకు సిద్ధపడుతున్నారా? అన్నది పలువురి అనుమానం. గత తీర్పులో విస్మరించిన, పరిగణనలోకి తీసుకోని అంశాలను పునఃస్సమీక్షించే ఉద్దేశం ఆయనకు ఉండి ఉండవచ్చు. అయోధ్య కేసు విచారణ ఇలా జాప్యం అవుతూండటం ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో అధికారపక్షానికి ఇబ్బందికరమైనదే. ఈ కేసులో తీర్పు వెలువడ్డాకే తాము చేయదల్చుకున్నది చేస్తామని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ప్రధాని విస్పష్టంగా ప్రకటించేశారు. ఎన్నికల ముందు తీర్పు వ్యతిరేకంగా వస్తే ఆర్డినెన్సు మార్గంలో అధికారపక్షం అద్భుతమైన లబ్ధిపొందగలుగుతుంది. ఇప్పుడు ఎన్నికల్లోగా తీర్పు వెలువడే అవకాశం లేదు కనుక, వాదోపవాదాలు ఒక్కటే ఓటర్లను ఎంత మేరకు ప్రభావితం చేయగలవో చూడాలి.

భ్రష్ట పాలన ఫలితమే 'పది శాతం'

సార్వత్రిక ఎన్నికలు సమీపించిన తరుణంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పూనుకున్నారు. ఆయన ఆ విషయాన్ని ప్రకటించిన తక్షణమే 'బీజేపీకి వ్యతిరేకంగా పెచ్చరిల్లిపోతోన్న ప్రజల అసంతృప్తి, ఆగ్రహావేశాలకు అడ్డుకట్టవేసి, రాబోయే ఎన్నికలలో ఆ పార్టీకి విజయాన్ని సమకూర్చే నిర్ణయమని' ప్రభుత్వ అనుకూల మీడియా ఘంటాపథంగా చాటింది. అయితే 'పది శాతం కోటా' విశదం చేసిన ఒకే ఒక వాస్తవం: వచ్చే లోక్‌సభ ఎన్నికలలో గెలిచేందుకు మోదీ బృందం ఎంతకైనా తెగిస్తుంది. అవును, వోటర్లను ఆకట్టుకోవడానికి ఏమైనా చేస్తుంది. ఏమైనా మాట్లాడుతుంది, ఎటువంటి హామీనైనా ఇస్తుంది– అవెంత ఆక్షేపణీయమైనవైనా సరే! అగ్రకులాల పేదలకు పదిశాతం రిజర్వేషన్ల నిర్ణయాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం కచ్చితంగా అంగీకరించబోదు. అయితేనేం, మహా తెలివిపరులైన మోదీ ఆంతరంగికులకు న్యాయ నిర్ణయాల గురించి ఎటువంటి చింత లేదు. ఈ 'పదిశాతం కోటా' వ్యవహారాన్ని కీలకం చేస్తూ ఎన్నికల ప్రచార వ్యూహాలను సరికొత్తగా రూపొందించుకునేందుకై ప్రధానమంత్రికి, తమకు అనుకూలంగా ఉన్న శక్తిమంతమైన మీడియా వర్గాలు విశేషంగా తోడ్పడగలవనేది వారి భరోసా.

ఆత్మస్తుతులు చేసుకోవడానికి, అహంకృతాలకు పాల్పడేందుకు మోదీ పరివారానికి హక్కు ఉండవచ్చుగాక. అయితే వారు చేస్తున్న ఈ వంచనకు దేశ ప్రజలు గురికాకుండా చూడడం ప్రజాస్వామిక, ఉదారవాద, ప్రగతిశీల, లౌకిక శక్తుల విధ్యుక్త ధర్మం. ఐదేళ్ళ పాలనాకాలపు చివరిదశలో ప్రధానమంత్రి తన ప్రత్యర్థులు, ప్రతిపక్షాలపై 'పేదలకు కోటా' రూపేణా పాల్పడిన అనూహ్య రాజకీయ దాడిని, నిజంగా అదేమిటో అర్థం చేసుకోవాల్సిన అవసరమున్నది. తన ప్రభుత్వ అసమర్థ పాలన, 2019లో బీజేపీ వైపు వోటర్లు మొగ్గేలా చేయలేదనే కఠోర వాస్తవాన్ని ప్రధాని మోదీ బహిరంగంగా అంగీకరించడమే ఆ పది శాతం కోటా నిర్ణయం. వికాస్ (అభివృద్ధి) మంత్రం అనేది ఇంకెంత మాత్రం ప్రభావశీలంగా పనిచేయడం లేదన్న ఒప్పుదల కూడా ఆ నిర్ణయంలో అంతర్లీనంగా ఉన్నది.

నాగపూర్ పెద్ద మనుషుల ప్రబోధాలు, పిలుపులను ఎవరూ ఆలకించడం లేదు. రాఫెల్ కళంకాన్ని తుడిచివేసుకోవడం 'చౌకీదార్'కు చాలా కష్టంగా ఉన్నది. మూడు కీలక హిందీ రాష్ట్రాలలో పార్టీ పరాజయాలతో వోటర్లు ఇక తమను విశ్వసించబోరనే నిష్ఠుర సత్యాన్ని బీజేపీ 'చాణక్యులు' గ్రహించారు. తత్ఫలితమే కొత్త రిజర్వేషన్లు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చే లోగా పది శాతం కోటా తరహా నాటకాలు మరిన్ని ప్రదర్శితమవుతాయి సుమా!

బీజేపీ ఆవశ్యకతలు ఏమైనా కావచ్చు గానీ, మోదీ ప్రభుత్వ వైఫల్యాలు, తప్పులను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై ఉన్నది. ప్రజా న్యాయస్థానంలో మోదీ సర్కార్‌ను దోషిగా నిలబెట్టి తీరాలి. ఎన్నికల ప్రచార కథనాలలో తన అసమర్థతలను కప్పిపుచ్చుకునే అవకాశాన్ని మోదీ సర్కార్‌కు ఎట్టి పరిస్థితులలో ఇవ్వకూడదు. డిమానిటైజేషన్ (పెద్ద నోట్ల రద్దు) అనే మహా కుంభకోణాన్ని ప్రజలు విస్మరించకుండా చూడాల్సిన బాధ్యత విపక్షాలపై ఉన్నది. ఒక చపల చిత్త ప్రధానమంత్రి ప్రభుత్వాధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేసిన ఫలితమే ఆ మహా కుంభకోణం. ఇరుగు పొరుగు దేశాలలో మన భౌమ వ్యూహాత్మక వాతావరణాన్ని మోదీ ప్రభుత్వం ఎలా తారుమారు చేసిందో ప్రజలకు వివరించాలి. ఇరుగు పొరుగుల సుహృద్భావాన్ని కోల్పోవడం దేశానికి ఎలా మేలు చేస్తుంది? గోరక్షణ పేరిట సమాజంలోని వివిధ వర్గాల వారిని పలు వేధింపులకు గురిచేసిన వైనాన్ని కూడా వోటర్లకు తెలియజేయాలి మరీ ముఖ్యంగా లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తామని, నల్ల ధనం బెడదను అరికడతామని ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చలేదన్న వాస్తవాన్ని యువ వోటర్లకు పదే పదే గుర్తుచెయ్యాలి. సుపరిపాలన నందించడంలో మోదీ ప్రభుత్వ మహా అసమర్థత, ఘోర వైఫల్యాలను మరింత సమగ్రంగా విపుల వివరాలతో వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

గత ఐదేళ్ళ పాలనా రికార్డు ప్రాతిపదికన తన ప్రభుత్వంపై ప్రజా తీర్పును కోరడానికి ప్రయత్నించకూడదని మోదీ నిర్ణయించుకున్నట్టుగా కన్పిస్తోంది.



కొత్త రిజర్వేషన్లు వాస్తవంగా ఏమిటి? తన ఐదేళ్ళ పాలన ప్రశస్తంగా లేదని, 2019 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీకి వోటర్ల మద్దతు సాధించబోదని ప్రధాని మోదీ బహిరంగంగా అంగీకరించడమే కాదూ! 2014లో దేశ ప్రజలు తన నాయకత్వంపై ఉంచిన పరిపూర్ణ విశ్వాసానికి అర్హుడిని కానని మోదీ స్వయంగా నిరూపించుకున్నారు.

2014కు పూర్వం కాంగ్రెస్ పార్టీపై ప్రజలలో విస్తృతంగా నెలకొనివున్న వ్యతిరేకతను, అసంతృప్తిని మళ్ళీ రెచ్చగొట్టి లబ్ధి పొందడానికి ఆయన ఇప్పటికే ప్రయత్నిస్తున్నారు. యూపీఏ ప్రభుత్వాల హయాంలో చోటు చేసుకున్న అవినీతి బాగోతాలను ప్రజలకు గుర్తు చేస్తున్నారు. మోదీ వ్యూహమేమిటో అర్థం చేసుకోవడం కష్టమేమీకాదు. తన రాజకీయ ప్రత్యర్థులు, వ్యతిరేకులు అందరూ నీతి బాహ్యులని, అధికారాన్ని అప్పగించాలని కోరేందుకు వారికి ఎటువంటి అర్హత లేదని మోదీ అంటున్నారు. మళ్ళీ ఎన్నుకోమని కోరే హక్కు తనకు, తన ప్రభుత్వానికి మాత్రమే ఉందని ప్రధాని అంటున్నారు. ఈ దేశ సంపదను, సమగ్రతను, భద్రతను, నైతిక గొప్పదనాన్ని సంరక్షించగల ఏకైక నాయకుడిని తాను మాత్రమేనని మోదీ అంటున్నారు. ఆయనలో మహాత్వోన్మాదం అవధులు మీరిపోయింది. ఇలా ఆయన ధోరణికి ఆయన్ని వదిలి వేస్తే ప్రధానమంత్రి పదవిని మళ్ళీ కైవసం చేసుకోకుండా తనకు ఆటంకంగా పరిణమించే ప్రతి సవాల్‌ను న్యాయవిరుద్ధమైనదిగా ప్రకటించేందుకు మోదీ వెనుకాడబోరు.

బీజేపీ ఆవశ్యకతలు, అంచనాలు ఏమైనప్పటికీ, మోదీ ప్రభుత్వం చేసిన రాజ్యాంగబద్ధ గారడీ ప్రభావం మన సువ్యవస్థిత ప్రజాస్వామ్య ప్రస్థానానికి తీవ్ర ఇబ్బందులు కలిగించనున్నది. తీవ్ర నిరాశానిస్పృహలతోనే పాలకులు అందుకు ఒడిగట్టారన్నది స్పష్టం. ఈ'నవ భారత్' ప్రవక్తలు, ప్రవర్తకులు ఒక్కసారిగా తాము గతంలో 'ఓటు బ్యాంకు' రాజకీయాలకు పాల్పడుతున్నారని నిందించిన పాత భారత్ నేతలవలే, మరింత స్పష్టంగా చెప్పాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాల నాయకులవలే వ్యవహరిస్తున్నారు మౌలిక మార్పును సాధిస్తామని గొప్పలు చెప్పుకున్న 'సంస్కర్తలు' అధికార దాహంతో విలువలు విడనాడుతున్నారు. మరి ప్రజలు సహేతుకంగానే వారిని పరిహసిస్తున్నారు.

అనివార్యంగా మన మనస్సులను తొలిచివేసే కొన్ని ప్రశ్నలు: మోదీ పరివారం తమ రాజకీయ మనుగడ, అభ్యున్నతి మినహా మరిదేనినైనా విశ్వసిస్తున్నారా? నరేంద్ర మోదీ మినహా మరి దేనికోసమైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రద్ధ చూపుతున్నారా?

ప్రజల ప్రాథమిక వివేకాన్ని పాలకవర్గీయులు స్పష్టంగా తిరస్కరిస్తున్నారు. ఈ తిరస్కారానికి ఆవల ఉన్న ఒక మౌలిక విషయాన్ని మనం విస్మరించకూడదు. అది ప్రభుత్వ వ్యవస్థలు ప్రభుత్వ నాయకులలో నమ్మకం. రాజ్యాంగ పదవులలో ఉన్నవారు, రాజ్యాంగ బాధ్యతలు నిర్వహిస్తున్నవారు ఈ విశ్వాసాన్ని కాపాడాలి. ప్రజల విజ్ఞతలో నాయకులకు, నాయకుల దక్షతలో ప్రజలకు విశ్వాసం ఉండాలి. ఈ పరస్పర విశ్వాసం ప్రాతిపదికన తమ రాజకీయాలు నడవాలని ప్రతి ప్రజాస్వామిక సమాజమూ కోరుకొంటోంది. అలా విశ్వసనీయంగా వ్యవహరించడం ప్రభుత్వాల కర్తవ్యం. పరిణత ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రభుత్వాధినేతల ఏకపక్ష నిర్ణయాలను, చపలచిత్త తీరుతెన్నులను స్పష్టంగా తిరస్కరిస్తాయి. సరిగ్గా ఈ విషయంలోనే ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తికి తావిస్తున్నారు. సిబిఐ డైరెక్టర్ అలోక్ వర్మను అర్ధరాత్రి సెలవుపై వెళ్ళిపోవాలని ఆదేశించడంపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చదివితే ఈ వాస్తవం విశదమవుతుంది. ప్రభుత్వానికి అధినేతగా ఉన్న వ్యక్తికి అధికార దుర్వినియోగాన్ని నిరోధించే వ్యవస్థలను, జవాబుదారీతనాన్ని నిర్మూలించేందుకు లైసెన్స్ లేదన్న సత్యాన్ని ప్రధాని మోదీ ఒక నిశ్చిత వైఖరితో, ఉద్దేశపూర్వకంగా తిరస్కరిస్తున్నారు.

యూపీఏ ప్రభుత్వాల అవినీతి పాలన నుంచి, కాంగ్రెస్ అసమర్థ నాయకత్వం నుంచి దేశాన్ని విముక్తం చేసి ఒక సరికొత్త పథంలో ముందుకు తీసుకు వెళతానని హామీ ఇచ్చిన ఫలితంగానే 2014లో నరేంద్రమోదీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మరి మోదీ ఇప్పుడు, స్వీయప్రయోజనాలకు మినహా మరిదేనికీ ప్రాధాన్యమివ్వని నాయకుడని ప్రజలు విశ్వసించక తప్పని విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ సువిశాల దేశ ప్రజలు తనపై పెట్టుకున్న నిండు నమ్మకాన్ని మోదీ పూర్తిగా వమ్ముచేశారన్న వాస్తవాన్ని ప్రతిపక్షాలు ప్రజలకు విపులంగా వివరించాలి.

ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ ఒక కపట సంస్కృతిని ప్రవేశ పెట్టారు. 2017 డిసెంబర్‌లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (ఇంకా మాజీ ఉపరాష్ట్రపతి, సైనిక దళాల మాజీ ప్రధానాధికారిపై కూడా) మోదీ చేసిన నిరాధార ఆరోపణలే అందుకు నిదర్శనం. ఆ అసెంబ్లీ ఎన్నికలలో పాకిస్థాన్‌కు ప్రమేయం కల్పించేందుకు మన్మోహన్ తదితరులు 'కుట్ర' చేశారని మోదీ నిందించారు. ఆ అసెంబ్లీ ఎన్నికలలో 150 సీట్లను గెలుచుకోవాలన్న తన లక్ష్య సాధనలో బీజేపీ విఫలమయింది. మరొక వాస్తవాన్ని కూడా గుర్తించాల్సిన అవసరమున్నది. 2017 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగో గట్టెక్కిన అనంతరం బీజేపీ ఇంతవరకు ఏ ఒక్క రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలోనూ విజయం సాధించలేదు. మన్మోహన్ సింగ్‌పై నిరాధార ఆరోపణ చేసిననాడే మోదీ జాతి విశ్వాసాన్ని కోల్పోయారు. ఒక ప్రధాన మంత్రి కపటంగా వ్యవహరించడం తగదు. నరేంద్ర మోదీ ఇందుకు మినహాయింపు కాదు. అలా వ్యవహరించినవారిని ప్రజలు క్షమించరు.

సరే, పాలన అనేది తమాషా వ్యవహారం కాదు. రాజకీయాలు అంటే ఎత్తుగడలు వేయడం, గారడీలు చేయడం కాదు. ప్రజలను భ్రమల్లో పెట్టి స్వప్రయోజనాలను సాధించుకోవడం రాజకీయాల లక్ష్యం కాదు, కారాదు. నాయకుల సత్యసంధత, సత్ప్రవర్తన ప్రజా జీవితానికి ప్రాతిపదిక కావాలి. అప్పుడే పౌర భద్రతకు, సమాజ సంక్షేమానికి ఎటువంటి ముప్పు వాటిల్లదు. ప్రజలను నాయకులు విశ్వసించాలి. వారి వివేకాన్ని గౌరవించాలి. అప్పుడే ప్రజలూ నాయకులను విశ్వసిస్తారు. పాలకులు తమ పట్ల ప్రజా విశ్వాసాన్ని నిరంతరమూ పెంపొందించుకుంటూ ఉండాలి. ఈ దేశ పౌరులు తన నాయకత్వంపై ఉంచిన పరిపూర్ణ విశ్వాసానికి తాను అర్హుడిని కానని మోదీ స్వయంగా నిరూపించుకున్నారు.

■ హరీష్ ఖరే
సీనియర్ జర్నలిస్ట్

సిబిఐ సమస్య పరిష్కారమయ్యేనా?

ఈమధ్య కాలంలో సిబిఐ ఉన్నతాధికారుల మధ్య వచ్చిన వివాదంలో డైరెక్టర్ అలోక్ వర్మ సి.వి.సి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని, తనకు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టే విధంగా తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టును ఆశ్రయించటం జరిగింది. అర్ధరాత్రి వేళ విడుదల అయిన ఆ ఉత్తర్వుల సారాంశం ఏమిటంటే, డైరక్టర్, స్పెషల్ డైరక్టర్ సెలవులో వెళ్ళాలని, సమస్యను హైపవర్ కమిటీ పరిష్కరించేంతవరకు అప్పటి దాకా జాయింట్ డైరక్టర్‌గా వున్న నాగేశ్వర్రావు డైరక్టర్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించాలని! సుప్రీంకోర్టు మూడు విషయాలను పరిష్కరించాల్సిన అవసరం ఆ అర్ధరాత్రి డ్రామా కల్పించింది.

1) సీబిఐని ఏర్పరచిన ఢిల్లీ స్పెషల్ పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ పరిమితులు;
2) సివిసి యాక్ట్ పరిధి
3) వినీత్ నారాయణ్ కేసులో సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పు నేపథ్యం ఎంతవరకు వర్తిస్తుంది!?

– ఈ మూడూ కూలంకషంగా పరిశీలిస్తే అలోక్‌వర్మ సుప్రీం కోర్టును సూటిగా ఒక ప్రశ్న అడిగినట్లుగా భావించవచ్చు.

తన నియామకాన్ని (కాలపరిమితి వున్న నియామకం) సివిసి, కేంద్ర ప్రభుత్వం కలిసి హై పవర్ కమిటీ జోక్యం లేకుండా ప్రక్కన పెట్టొచ్చా అనే అలోక్ వర్మ సుప్రీం కోర్టును అడిగిన ప్రశ్న! సిబిఐ డైరెక్టర్ నియామకానికి సంబంధించినంత వరకు హై పవర్ కమిటీ (ప్రధాన మంత్రి, ప్రతిపక్ష నాయకుడు, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్)కి మాత్రమే అధికారాలు వున్నాయని వినీత్ నారాయణ్ కేసు, ఇంతవరకు ప్రభుత్వం అవలంబించిన విధానాలు స్పష్టపరుస్తున్నాయి. కానీ కేంద్రం, సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ ఈ విధానాన్ని తోసి రాజనటం వల్ల అలోక్ వర్మ సుప్రీం కోర్టుకు వెళ్ళాల్సివచ్చింది.

అయితే సుప్రీం కోర్టు జనవరి 8 నాడు ఈ సందర్భంగా ఇచ్చిన తీర్పు ఆకుకు అందకుండా పోకకు పొందకుండా వుందని న్యాయ నిపుణుల అభిప్రాయం. అలోక్ వర్మకు ఊరట లభించిందా? స్పెషల్ డైరక్టర్, డైరక్టర్‌తో విభేధించి ఫిర్యాదు చేయటం జరిగింది. ఈ జడ్జిమెంట్ అతని సంగతి తేల్చిందా? మధ్యంతరంగా వచ్చిన ఇన్‌చార్జ్ డైరెక్టర్ (నాగేశ్వర్రావు) చేసిన తబాదలాలు చెల్లుతాయా? మేధావులూ, న్యాయనిపుణులు, సుప్రీం తీర్పు అర్థం కాక తలలు గోక్కునే పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్యను అవగాహన చేసుకుని తీర్పు కోసం వేచివున్నవారు అనుకుంటున్నారు.



అలోక్‌వర్మ కేసులో సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వల్ల కేంద్ర ప్రభుత్వానికి కొంత వెసులుబాటు సాధ్యపడిందని అనుకొనే వారూ వున్నారు. ఒక ఉన్నతమైన వ్యవస్థకు ఇలాంటి సందిగ్ధత వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరుతుంది అనేది న్యాయ నిపుణులను, సిబిఐ మేలు కోరే వారిని వేధిస్తున్న ప్రశ్న.

దాదాపు మూడు నెలలు సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇవ్వటానికి తీసుకుంది. కానీ తీర్పులో స్పష్టత లేదన్న అభిప్రాయం చాలా మందికి వచ్చింది. అలోక్‌వర్మ తిరిగి బాధ్యతలు స్వీకరించాడు కానీ విధాన పరమైన పెద్ద నిర్ణయాలు తీసుకోగూడదని ఆంక్ష విధించటంతో ఆయన త్రిశంకు స్వర్గంలో వున్నారు. ధైర్యం చేసి, ఇన్‌చార్జ్ డైరక్టర్ చేసిన ట్రాన్స్‌ఫర్స్ రద్దు చేసాడు కానీ, ఆ చర్య ఎంతవరకు సమంజసం అనేది ప్రశ్నార్థకంగానే వుంది.

ఒక విధంగా ఆలోచిస్తే కేంద్ర ప్రభుత్వానికి కొంత వెసులుబాటు జడ్జిమెంట్ వల్ల సాధ్యపడిందని అనుకొనే వారూ వున్నారు. అయితే యింత ఉన్నతమైన వ్యవస్థకు ఇలాంటి సందిగ్ధత వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరుతుంది అనేది న్యాయ నిపుణులను, సిబిఐ మేలు కోరే వారిని వేధిస్తున్నదనేది ఒప్పుకోక తప్పదు.

అలోక్‌వర్మ సుప్రీం కోర్టును ఊరట కోసం ఆశ్రయించినప్పుడే అతని మీద అస్థానా (స్పెషల్ డైరక్టర్) చేసిన అవినీతి ఆరోపణలు కోర్టు దృష్టికి వచ్చాయి. ఈ సందర్భంగా 'సీల్డు కవర్' తతంగం కూడా నడిచింది. కోర్టు 'సీల్డ్ కవర్'లోని విషయాలు ఏ విధంగా బయటకు వొచ్చాయని గూడా వాద ప్రతివాదులను తప్పు పట్టింది కానీ ఆ విషయం గూడా తేల్చకపోవటం వల్ల హైపవర్ కమిటీ ఈ బాధ్యతను గూడా నెత్తిన వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే అలోక్‌వర్మకు తిరిగి డైరక్టర్ బాధ్యతలు సుప్రీంకోర్టు వొప్పచెప్పటం వల్ల, ఆయన మీద వొచ్చిన అవినీతి ఆరోపణలు అర్థం లేనివిగా భావించవచ్చా? ఈ విషయంగూడా ఇదమిత్థం తేలని పరిస్థితే!

సుప్రీం కోర్టు తీర్పు మాత్రం ఒక విషయాన్ని స్పష్టపర్చింది. కేంద్ర ప్రభుత్వం, సి.వి.సి తమ పరిధులను దాటి అలోక్ వర్మను డైరెక్టర్ బాధ్యతల నుంచి తప్పించిందన్నది న్యాయపరమైనదిగా స్పష్టపర్చింది. డైరక్టర్‌ను నియమించాలన్నా, తొలగించాలన్నా హైపవర్ కమిటీకే 'అథారిటీ' వుందన్న విషయాన్ని గూడా తేల్చి చెప్పింది.

అలోక్ వర్మ ఈ నెల చివర్లో రిటైర్ అవుతున్నారు. అందుకనే సుప్రీంకోర్టు తీర్పులో స్పష్టతను కావాలనే మరుగున పెట్టిందా అన్న సందేహం గూడా న్యాయకోవిదులకు కలుగుతున్నది.

ఈ జడ్జిమెంట్ సంగతి పక్కన పెట్టి ఆలోచిస్తే, న్యాయస్థానాలు సున్నితమైన సమస్యలను ఎంతవరకు పరిష్కరించగలుగుతున్నాయి? చట్టాలను సంక్లిష్టత లేని విధంగా ఎలా ఇంటర్‌ప్రెట్ చేస్తున్నాయనేది ప్రస్తుతానికి మిలియన్ డాలర్ ప్రశ్నగానే మిగిలిపోతున్నది.

హైపవర్ కమిటీ 10–01–2019 నాడు ఒక నిర్ణయం తీసుకున్నట్లుగా సంచలన వార్త. అలోక్ వర్మను తొలగిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో యిప్పుడే చెప్పటం కష్టం – అయితే చార్జి తీసుకోగానే అలోక్‌వర్మ కీలక ట్రాన్స్‌ఫర్ చేయటం ఈ కమిటీ అర్జెంటుగా కూర్చోటాన్ని వేగిరం చేసి వుండొచ్చు. సి.బి.ఐలోని సంక్షోభం ఈ నిర్ణయంతో తొలిగిపోయే అవకాశం లేనట్లే. రాఫెల్ సమస్య చుట్టూ సి.బి.ఐ ప్రక్షాళన జరుగుతున్నదా? ఏమో ఎవరు చెప్పగలరు? కొత్త డైరక్టర్ ఏ విధంగా వ్యవహరించగలరో ఊహించటం కష్టం!

■ రావులపాటి సీతారాంరావు

ఆదివాసీల ఆత్మపరిశోధకుడు 'డార్ఫ్'

మన దేశంలో ఆదిమ జాతులపై నిరంతర పరిశోధనలు జరిపిన భారత తొలి మానవ పరిణామ శాస్త్రవేత్త హైమండార్ఫ్. ఆస్ట్రియా రాచరిక వంశంలో 1909, జూన్ 15న పుట్టిన ఆగర్భ శ్రీమంతుడు క్రిస్టాఫ్ వాన్ ఫ్యూరర్ హైమండార్ఫ్ విశ్వకవి ఠాగోర్ రచనలు చదివి భారత్‌పై మక్కువ పెంచుకున్నాడు. మొదట ఆగ్నేయాసియా గిరిజనులపై అధ్యయనానికి గెల్డెర్న్‌ను స్ఫూర్తిగా తీసుకున్నాడు. 1936లో మానవ పరిణామ శాస్త్ర అధ్యయనానికి ఈశాన్య భారతంలోని నాగా (గిరిజను)లను మొదట ఎంచుకున్న డార్ఫ్ అనుబంధం జీవితాంతం ఆదివాసులతో కొనసాగింది. భార్య బెట్టి ఎలిజబెత్‌తో కలిసి భారత ఆదివాసుల సామాజిక జీవిత అధ్యయనాన్ని, బలహీన వర్గాల ప్రజలకు మేలు చేయడాన్ని జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు. తన జీవిత చరమాంకం వారితోనే గడిపిన హైమండార్ఫ్ స్వదేశంలోని లండన్‌లో 1995, జనవరి 11న తుదిశ్వాస విడిచారు. అతని చివరి కోరికగా 2012లో డార్ఫ్ అస్థికలను మార్లవాయిలోనే ప్రతిష్టించడం గోండుల ఆత్మీయతకు ప్రతీక.

– గుమ్మడి లక్ష్మీ నారాయణ
ఆదివాసీ రచయితల సంఘం
(నేడు హైమండార్ఫ్ వర్ధంతి)

నోముల వలపోతలో...

ఒక సాహిత్యకారుడు ఎలా ఉండాలో ఉదహరించమంటే నోముల సత్యనారాయణ పేరు గుర్తుకొస్తుంది. ఆయనో విశిష్ట సాహిత్య జీవి. వందలాది మిత్రులు, అభిమానులు అంతటా ఆయన లేని లోటును గ్రహిస్తున్నారు. ఒకసారి అందరం ఒక చోట కలిసి ఆయన జ్ఞాపకాలను యాది చేసుకుందాం. నోముల స్మరణ సభ నేటి సాయంత్రం 5గంటలకు టి.పి.ఎస్.కె, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్‌లో జరుగుతుంది.

– తెలంగాణ రచయితల వేదిక
తెలంగాణ సాహితి సంఘటిత వేదిక


సవరణ

జనవరి 10, 2019 గురువారం నాటి 'సందర్భం' కాలమ్‌లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో వివాదాస్పద ప్రసంగం చేసిన ఒక శాస్త్రజ్ఞుని పేరు పొరపాటున నరసింహారావు అని ప్రచురితం అయింది. ఆయన పేరు నాగేశ్వరరావుగా గమనించగలరు. పొరపాటుకు చింతిస్తున్నాను.

– కె. శ్రీనివాస్

పాదయాత్ర – పదవీ యోగం

■ తెలకపల్లి రవి



గమనం

ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహనరెడ్డి పాద యాత్ర జయప్రదంగా ముగించి ఎన్నికల యాత్ర మొదలు పెట్టడానికి సిద్ధమవుతున్నారు. గతంలో ఆయన తండ్రి రాజశేఖరరెడ్డి చేపట్టిన ప్రజా ప్రస్థానమే అందరూ గుర్తు పెట్టుకున్నారు గాని తర్వాత మరో ఎన్నికల యాత్ర చేశారు. ఈ రెండూ ఒకటి కాదని చెప్పడానికే ఇది గుర్తు చేయడం. 2017 నవంబరు 6న యాత్ర ప్రారంభించిన జగన్ 2019 జనవరి 9న ముగించే సరికి 3648 కిమీ నడిచారు. సిబిఐ కోర్టులో హాజరవడానికి ప్రతి గురువారం మధ్యాహ్నం యాత్ర నిలిపివేసి మళ్లీ ప్రారంభించడం అరుదైన పరిస్థితి. వారం వారం కోర్టుకు వెళుతున్నారని ఎగతాళి చేయడానికి తెలుగుదేశం దీన్ని ఉపయోగించుకుంటే చట్టాన్ని గౌరవించడంగా వైఎస్‌ఆర్‌సిపి సమర్థించుకుంది. ఈ కేసులూ విచారణలూ అంతకు ముందు ఎన్నికలలోనూ వున్నవే గనక ఆ కోణంలో దాడి ప్రయోజనం లేనిది. ఎవరు ఎలా చూసినా అదో రాజకీయ వాస్తవం. అంతే. కేసుల కారణంగా ప్రధాని మోదీతో జగన్ మెతగ్గా వుంటున్నారనే విమర్శకు ఆస్కారమేర్పడుతుంటుంది. తమ నాయకుడు కేంద్రంపై మరీ ఎక్కువగా విరుచుకుపడకపోవడాన్ని వాస్తవికంగా అర్థం చేసుకోవాలని వైసీపీనేతలు చెబుతుంటారు. హైకోర్టును విడదీసినప్పుడు కూడా జగన్ కేసులు ఆలస్యం కావడానికి విభజన వేగంగా చేసినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపణ చేశారు. వాటిని పునః ప్రారంభిస్తున్నట్టు సమాచారం వుంది. అయితే నూతన న్యాయస్థానాల ఏర్పాటుపై సుదీర్ఘ కసరత్తులో సూత్రధారిగా వున్న చంద్రబాబుకు ఈ సంగతి తెలియదా? ఈ ప్రశ్న ఇక్కడ ప్రధానాంశం కాదు.

ఈ 341 రోజులలోనూ జగన్ 175 నియోజక వర్గాలలోనూ 130 సందర్శించారు. 124 బహిరంగ సభలు, 55 బృంద సమావేశాలు, జరిపారు. ప్రజలలో ఇంత విస్తృతంగా పర్యటించడం అనుకూలాంశమే. వైసీపీ ఎంఎల్ఎలు 23 మంది, ఎంపిలు ఎంఎల్‌సిలు టిడిపిలోకి ఫిరాయించడం వల్ల కలిగిన నష్టాన్ని భర్తీ చేసుకుని పార్టీని సంఘటితపర్చుకోవడం పాదయాత్ర ఉద్దేశాల్లో ఒకటి. అందుకే లెక్కలేనని పార్టీ భేటీలు జరిగాయి. కొందరు నియోజకవర్గ ఇన్‌చార్జిలను మార్చడం, కొందరు పార్టీ మారడం కూడా సంభవించింది. ఎన్నికల ముందు వలస పక్షులు అటూ ఇటూ మారుతున్న మొత్తం దృశ్యంలో భాగంగానే దీన్ని చూడగలం. శాసన సభలో ప్రభుత్వాన్ని నిలదీయకుండా పాదయాత్రలు చేస్తే ప్రయోజనమేమిటన్నది జగన్ ఎదుర్కొన్న ప్రధాన విమర్శ. ఇది ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన బాధ్యతా రాహిత్యం అన్నవారున్నారు. తను లేకున్నా తమ శాసనసభా పక్షం సజావుగా నడుస్తుందనే సంకేతం వెళ్లడం ఇష్టంలేకనే సభను బహిష్కరించారన్న ఆరోపణ కూడా వచ్చింది. ఏమైనా ప్రాంతీయ పార్టీలలో నాయకుడి మాటే శిలాశాసనం గనక అలాగే జరిగిపోయింది. సభలో వున్నా మాకు అవకాశం ఇచ్చి వినడం లేదు గనక అంతకంటే బయిటే బాగా వినిపించామని పాదయాత్ర ముగింపు ఇంటర్వ్యూలో జగన్ సమర్థించుకున్నారు గనక ఆయన ధోరణిలో పెద్ద మార్పు లేదని అర్థమవుతుంది.

పాదయాత్ర ప్రభావాన్ని మదింపు వేయాలంటే ఇదేదో ఏకాఎకిన ముఖ్యమంత్రి పీఠంపైకి నడిపించేస్తుందనుకోవడం అతిశయోక్తి. మూడో వంతు మంది ఎంఎల్ఎలను కోల్పోయిన వైసీపీ అన్నిచోట్ల వచ్చే ఎన్నికల పోరాటానికి సిద్ధం కావడానికి ఇది భూమిక అవుతుందని మాత్రం చెప్పొచ్చు. టిడిపికి జగన్ ఒక ప్రధాన సవాలుదారుగా వుంటాడనడంలో సందేహం లేదు గాని ఏకైక పోటీదారు కాబోరు. జనసేన, వామపక్షాల కలయిక కూడా బలమైన పోటీ నిస్తుంది. ఈ త్రిముఖ పోటీలో త్రిశంకు సభ వచ్చినా ఆశ్చర్యం లేదు. 2019 ఎన్నికలు గతసారికి పూర్తి భిన్నంగా వుంటాయి.



పాదయాత్రకు ముందు జగన్ సీనియర్ పాత్రికేయులు కొందరితో ఇష్టాగోష్టి జరిపారు. మొదటి సారి అలాటి భేటీకి వెళ్లిన నేను మూడు ప్రస్తావనలు చేశాను. ఒకటి చంద్రబాబు ప్రభుత్వ తప్పిదాలు పొరబాట్లపై విమర్శ చేయొచ్చు గాని మీ నిర్దిష్ట ప్రణాళిక వుండాలి కదా అన్నది మొదటిది. ప్రత్యేక హోదా ఇంతగా నిరాకరించిన తర్వాత కూడా బిజెపి ఇస్తే బలపరుస్తామని చెప్పడంలో ఔచిత్యం వుందా అన్నది రెండవది. (తర్వాతి కాలంలో రాజీనామాలు అవిశ్వాస తీర్మానం వచ్చాయి). మీ పార్టీ వైఖరి గురించి ఏదైనా ఆత్మవిమర్శ చేసుకున్నారా? నష్టం చేసిన అతి విశ్వాసం నుంచి, నంద్యాల ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్నారా అన్నది మూడవది. తాము కొత్త పరిష్కారాలతో వస్తామని చెప్పిన జగన్ బహుశా నవరత్నాల రూపంలో వాగ్దానాలు ఆవిష్కరించారు. కేంద్రంలో వున్నది కాంగ్రెస్, బిజెపి రెండే అయినప్పుడు ఎవరు ఇస్తేవారికి మద్దతు అనడం తప్పనిసరి అంటూనే బిజెపికి టిడిపి వంతపాడిన తీరును వివరించారు. రైతు రుణమాఫీ వాగ్దానం, బిజెపి జనసేన మద్దతు వల్ల టిడిపి గెలిచింది తప్ప తమ లోపమేదీ లేదన్న భావం వెలిబుచ్చారు. ఏదైనా నచ్చకపోతే విమర్శించవచ్చు గాని కొన్ని మీడియా సంస్థలను బహిష్కరించడం సరికాదనిచెబితే ఒప్పుకోలేదు. యాత్ర ప్రారంభించక ముందున్న తీరు యాత్ర పొడుగునా కొనసాగింది. ముగింపులోనూ ఆయనలో ఆయన సన్నిహితులలో అతి విశ్వాసం కొనసాగుతున్నట్టే కనిపిస్తుంది తప్ప ఆత్మ విమర్శనాత్మక కోణం తక్కువ. తాము చేసేవన్నీ బాగున్నాయనుకుంటే నేర్చుకునేది మార్చుకునేది వుండదు.

ఈ పాదయాత్ర ప్రారంభానికి ముందు, తర్వాత కూడా కట్టగట్టుకుని దాడి చేసిన రాష్ట్ర మంత్రుల, టిడిపి నేతల తీరు అనుచితమైంది. అవతలి వారి కార్యక్రమాలను సహించలేకపోతే ప్రజాస్వామ్యం అన్న మాటకు విలువేవుండదు. తలలు నిమరడం, ముద్దు పెట్టుకోవడం వంటివాటిపైన కూడా మంత్రులే మాట్లాడి వుండాల్సింది కాదు. ముగిసిన తర్వాత కూడా ముఖ్యమంత్రితో సహా మొత్తం నాయకత్వం పాదయాత్రకు పవిత్రత లేదని తీర్పు చెబుతున్నారు. పవిత్రతకు ముద్రలేమైనా వున్నాయేమో తెలియదు గాని అవి రాజకీయ కొలబద్దలు కాబోవు. ఈ పాదయాత్ర క్రమంలోనే విశాఖ విమానాశ్రయంలో ఆయనపై కత్తితో దాడి, రాజకీయ వివాదం చూశాం. ఇప్పటికి వచ్చే సరికి హైకోర్టు వ్యాఖ్యల ఆధారంగా ఎన్ఐఎ దర్యాప్తుకు ఆదేశాలివ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి మింగుడు పడని పరిణామం గనక ప్రతిష్టంభన కొనసాగుతున్నది.

పాదయాత్ర ప్రభావాన్ని మదింపు వేయాలంటే ఇదేదో ఏకాఎకిన ముఖ్యమంత్రి పీఠంపైకి నడిపించేస్తుందనుకోవడం అతిశయోక్తి. మూడో వంతు మంది ఎంఎల్ఎలను కోల్పోయిన వైసీపీ అన్నిచోట్ల వచ్చే ఎన్నికల పోరాటానికి సిద్ధం కావడానికి భూమిక అవుతుందని మాత్రం చెప్పొచ్చు. టిడిపిని బలపర్చిన బిజెపి, జనసేన దూరమయ్యాయి గనక వారి బలం తగ్గిపోతుందనే వాదనే వైసీపీ చేస్తున్నది. అయితే పవన్ కళ్యాణ్ కూడా నిరంతరం ప్రజల్లో వుంటూ ముఖ్యంగా యువతను కొన్ని తరగతులను బాగా ఆకట్టుకుంటున్నారనే వాస్తవం చూడటానికి వైసీపీ సిద్ధంగా లేదు. పవన్ టిడిపి తరపునే పని చేస్తున్నారని వైసీపీ అంటుంటే వైసీపీతో సీట్ల అవగాహనకు వచ్చారని టిడిపి అనుకూల వర్గాల ప్రచారం నడుస్తున్నది. జనసేన వైసీపీ ఓట్లు చీలుస్తుందని టిడిపి అంటే వారి ఓట్లే చీలుస్తుందని వైసీపీ అంటుంది. మొత్తంపైన పవన్ గురించి గందరగోళం సృష్టించడంలో ఇరుపార్టీలూ పోటీ పడుతున్నాయి. లోగడ చాలాసార్లు వామపక్షాలతో పొత్తుకు తహతహలాడిన ఈ పార్టీలు ఇప్పుడు వాటితో జనసేన సర్దుబాట్లకు అసలు విలువేలేనట్టు వ్యవహరిస్తున్నాయి. ఇలా గుర్తించనట్టు నటించడంలోనే తృతీయ శక్తిగా వాటి పాత్ర ప్రస్ఫుటమవుతుంది. కెసిఆర్ సహాయంతో ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పడం ద్వారా జగన్ తామిద్దరినీ కలిపి చూపే అవకాశం టిడిపికి ఇవ్వడం విభజన నేపథ్యంలో వైసీపీకే నష్టదాయకం. తెలంగాణ ముఖ్యమంత్రి రాకనూ రాజకీయ పాత్రనూ ఆహ్వానించవచ్చు గాని ఆయన కేంద్ర బిందువుగా ఎపి రాజకీయాలు నడవడం జరగనిపని. సుదీర్ఘ పాదయాత్ర వేల కిలోమీటర్లు నడిచి వుండొచ్చుగాని వచ్చే మూడు మాసాల గమనం అంతకన్నా కీలకమైంది. వైసీపీ టిడిపి ఒకరినొకరు తిట్టిపోసుకుంటూనే తమ మధ్యనే పోటీ అన్నట్టు ఇస్తున్న చిత్రణ విఫలమై ఎపి ఎన్నికలలో త్రిముఖ పోటీ జరగడం తథ్యం. ఇక బిజెపికి తిరస్కృతి అనివార్యం కాగా కాంగ్రెస్ పెద్దగా కోలుకోకపోవచ్చు. ప్రభుత్వంపై వ్యతిరేకతను తక్కువ అంచనా వేయలేమన్నది మరో నిజం. మిత్రులను కోల్పోయిన లోటు ఫిరాయింపు దారుల వల్ల పూర్తిగా భర్తీ కాబోదు. చంద్రబాబు కేంద్రంపై ఆలస్యంగా చేస్తున్న విమర్శలలో తన వాటా మూల్యం చెల్లించవలసి వుంటుంది. టిడిపికి జగన్ ఒక ప్రధాన సవాలుదారుగా వుంటాడనడంలో సందేహం లేదు గాని ఏకైక పోటీదారు కాబోరు. జనసేన వామపక్షాల కలయిక కూడా బలమైన పోటీ నిస్తుంది. మిగిలిన రెండు శక్తులతో పోలిస్తే ఈ మూడవ శక్తికి పాత పాతకాలు తప్పిదాల కళంకం వుండకపోవడం ఒక సానుకూలాంశం. ఈ త్రిముఖ పోటీలో త్రిశంకు సభ వచ్చినా ఆశ్చర్యం లేదు. 2019 ఎన్నికలు గత సారికి పూర్తి భిన్నంగా వుంటాయి. ■

మనసున్న పండుటాకులు

- తోటి వృద్ధులకు సాయంగా ఆశ్రమం
- కోటి రూపాయలతో 2017లో నిర్మాణం
- అనారోగ్య కారణాలతో సర్కారుకు విరాళం
- దంపతుల దాతృత్వాన్ని కొనియాడిన కేటీఆర్



హైదరాబాద్/చౌటుప్పల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వారిద్దరూ వృద్ధులే. అయినా తమలాంటి పండుటాకులకు ఆసరాగా నిలవాలనుకున్నారు. కుటుంబసభ్యుల ఛీత్కారాలకు గురయ్యే వారిని చేరదీసి అక్కున చేర్చుకోవాలనుకున్నారు. కోటి రూపాయలతో 'వాన ప్రస్థానం' పేరుతో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు రెండేళ్లుగా ఎంతో మంది వృద్ధులకు ఆశ్రమంలో చోటు కల్పించారు. వయసు మీదపడటంతో పాటు అనారోగ్య కారణాల వల్ల వృద్ధ దంపతులకు ఆశ్రమం నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఎంతో ప్రేమతో ఏర్పాటు చేసిన ఆశ్రమం నిరుపయోగంగా ఉండకూడదని భావించి ప్రభుత్వానికి విరాళంగా అప్పగించారు. గొప్ప మనసు చాటుకున్నారు. వారే యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌కు చెందిన వృద్ధ దంపతులు మేరెడ్డి సత్యనారాయణరెడ్డి-జానకమ్మ. చౌటుప్పల్ మండలం పెద్దకొండూరులో 'వానప్రస్థానం' పేరుతో మార్చి 3, 2017న వారు వృద్ధాశ్రమాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ఎంతోమంది వృద్ధులకు ఆశ్రమంలో చోటు కల్పిస్తున్నారు. వృద్ధాప్య సమస్యల వల్ల వృద్ధాశ్రమాన్ని కొనసాగించలేమని, ప్రభుత్వమే ఆశ్రమ బాధ్యతలు తీసుకోవాలని కోరుతూ టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను వృద్ధ దంపతులు గురువారం కలిశారు. ఎకరన్నర భూమిలో 6 వేల చదరపు అడుగుల స్థలంలో నిర్మించిన భవనంతో పాటు పూర్తి ఆశ్రమాన్ని ప్రభుత్వానికి విరాళంగా అందిస్తామని ప్రకటించారు. అందులో సేవలు కొనసాగేలా చూడాలని కేటీఆర్‌ను కోరారు. వృద్ధ దంపతుల సేవా దృక్పథాన్ని, దాతృత్వాన్ని కేటీఆర్ కొనియాడారు. ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు కొనసాగేలా ప్రభుత్వం నుంచి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

మృత్యువును జయించి ఒక్కటైన ప్రేమజంట

- బావ దక్కడేమోనని విషం తాగిన మరదలు
- ఆందోళనతో అదే పని చేసిన ప్రియుడు
- ఆస్పత్రి సాక్షిగా నిఖా.. వికారాబాద్‌లో ఘటన



వికారాబాద్, జనవరి 10: ఇద్దరూ బావా మరదళ్లు. మనసిచ్చిపుచ్చుకున్నారు. ఏ ఒక్కరూ విషయాన్ని పెద్దలకు చెప్పలేదు. అమ్మాయి కుటుంబీకులేమో ఆమెకు పెళ్లి సంబంధాలు చూసే పనిలో పడ్డారు! తనకు బావ దూరమవుతాడేమోననే ఆందోళనతో అమ్మాయి పురుగుల మందు తాగితే.. మరదలు లేని తానేందుకంటూ అతడూ విషం తాగాడు. ఆ ప్రేమికులు.. వికారాబాద్ జిల్లా అత్తెపల్లికి చెందిన రేష్మాబేగం, కుక్కిందకు చెందిన నవాజ్! ఇరు వర్గాల వివరాల ప్రకారం.. రేష్మాబేగం అక్కను నవాజ్ అన్నకు ఇచ్చి పెళ్లి జరిపించారు. కొన్నాళ్లకు రేష్మ.. నవాజ్‌తో ప్రేమలో పడింది. కొద్ది రోజులుగా రేష్మకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. తమ ప్రేమ విషయం పెద్దలకు చెప్పలేక.. బావను వదిలి ఉండడం ఇష్టం లేక ఆమె 8న ఇంట్లో పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను వికారాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రేష్మాబేగం అక్కతో పాటు నవాజ్ వారి కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకున్నారు. రేష్మ తాగిన విషం సీసా ఏదంటూ అడిగి తీసుకున్న నవాజ్.. అందరూ చూస్తుండగానే అందులోని మిగిలిన విషాన్ని తాగేశాడు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వికారాబాద్ మిషన్ ఆస్పత్రికి తరలించారు. రెండు రోజుల పాటు ప్రాణాలతో పోరాడిన నవాజ్, రేష్మ గురువారం కోలుకున్నారు. ప్రాణం పోసిన ఆస్పత్రిలోనే మతపెద్దలను, రెండు గ్రామల పెద్దలను పిలిపించి ఇద్దరికీ కుటుంబసభ్యులు నిఖా జరిపించారు.



పంటకాలనీ ఏర్పాటుపై సమీక్షలో పాల్గొన్న ఎస్కే సింగ్

దేశవ్యాప్తంగా పంటకాలనీలు ఏర్పాటు చేయాలి: ఐసీఏఆర్

హైదరాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అమలు చేస్తున్న పంట కాలనీల సంస్కృతిని దేశవ్యాప్తంగా అనుసరించాల్సిన అవసరం ఉందని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ(ఐసీఏఆర్) అనుబంధ విభాగం 'నేషనల్ బ్యూరో ఆఫ్ సాయిల్ సర్వే అండ్ ల్యాండ్ యూజ్ ప్లానింగ్'(ఎన్‌బీఎస్ఎస్ఎల్‌యూపీ) డైరెక్టర్ డాక్టర్ ఎస్కే సింగ్ అభిప్రాయపడ్డారు. పంట కాలనీల ఏర్పాటుపై జయశంకర్ వర్సిటీలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన పాల్గొన్నారు. పంటకాలనీల మ్యాప్‌ల ఏర్పాటు తర్వాత ఏయే ప్రాంతాల్లో ఏయే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉందో ఒక రోడ్ మ్యాప్‌ను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. దీనిపై ఫిబ్రవరి 5, 6వ తేదీల్లో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు వర్సిటీ వీసీ ప్రవీణ్‌రావు తెలిపారు.

నేడు, రేపు తెలుగు రాష్ట్రాల్లో గోపూజ

తిరుపతి (టీటీడీ), జనవరి 10: రెండు తెలుగు రాష్ట్రాల్లో శుక్ర, శనివారాల్లో గోపూజ నిర్వహణకు టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. హిందూ సనాతన ధర్మంలో గోవులకు విశేష ప్రాధాన్యముంది. గోవు ప్రాశస్త్యాన్ని భక్తులకు తెలియజేసే ప్రక్రియలో భాగంగా ఏపీ, తెలంగాణల్లో ఎంపిక చేసిన 230 ఆలయాల్లో గోపూజ నిర్వహించనున్నారు.

మహిళా బిల్లునూ ఆమోదించాలి:కవిత



హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మహిళా రిజర్వేషన్ల బిల్లునూ పార్లమెంట్‌లో ఆమోదించాలని టీఆర్ఎస్ ఎంపీ కవిత డిమాండ్ చేశారు. అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు ఆమోదం పొందినంత వేగంగా మహిళా రిజర్వేషన్ల బిల్లునూ ఆమోదించాలని గురువారం ట్విట్టర్‌లో కోరారు. అప్పుడే ప్రగతిశీల దేశం తయారవుతుందని అభిప్రాయపడ్డారు.

స్మగ్లింగ్ పేరుతో గిరిజనులను వేధించొద్దు: డీజీపీ



హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కలప స్మగ్లింగ్ పేరుతో అమాయక గిరిజనులను వేధించవద్దని పోలీసు అధికారులకు డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి సూచించారు. అదే సమయంలో.. వ్యవస్థీకృత కలప స్మగ్లింగ్ ముఠాల పనిపట్టాలని ఆయన ఆదేశించారు. డీజీపీ మహేందర్ రెడ్డి గురువారం పోలీసు కమిషనర్లకు, ఎస్పీలకు ఈ మేరకు సర్క్యులర్లు జారీ చేశారు. నేరగాళ్లపై అవసరమైతే పీడీ చట్టాన్ని ప్రయోగించాలని అందులో పేర్కొన్నారు. అటు కలప స్మగ్లింగ్, వన్యప్రాణుల వేటను నివారించేందుకు జిల్లాల ఎస్పీలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని అటవీశాఖ అధికారులను పీసీసీఎఫ్ ప్రశాంత్ ఝా ఆదేశించారు.

తప్పుడు వార్తలతో జాగ్రత్త : వక్తలు

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : తప్పుడు వార్తలపై జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని వక్తలు అన్నారు. గురువారం తెలుగు యూనివర్సిటీలో జర్నలిజం శాఖ ఆధ్వర్యంలో 'ఫేక్ న్యూస్' పై సదస్సు నిర్వహించారు. సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న తప్పుడు వార్తలు హింస, మూకోన్మాదానికి దారితీస్తున్నాయని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా సీనియర్ అసిస్టెంట్ ఎడిటర్ సుధాకర్‌రెడ్డి, జర్నలిజం శాఖాధిపతి సత్తిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రావు @ గోల్డెన్ జూబ్లీ

- '24 గంటల విద్యుత్తు'లో కీలక పాత్ర
- విద్యుత్తు శాఖలో 50 వసంతాలు పూర్తి

పంజాగుట్ట/హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : 70 ఏళ్ల వయసులోనూ ఏ మాత్రం అలసిపోకుండా విద్యుత్తు సరఫరా వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించడం.. కష్టకాలంలో నిద్రాహారాలు మాని పని చేయడం ఆయన ప్రత్యేకత. అందుకే విద్యుత్తు రంగంలో ఆయనకు ట్రబుల్ షూటర్ అని పేరు. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులెవరైనా 35ఏళ్లు పని చేశాక పదవీ విరమణ చేస్తారు. అయితే, విద్యుత్తు శాఖలో 50 ఏళ్ల సర్వీసును పూర్తి చేసుకొని రికార్డు సృష్టించారు దేవులపల్లి ప్రభాకర్‌రావు. ప్రస్తుతం ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా వ్యవహరిస్తున్న ఆయన సరిగ్గా 1969 జనవరి 10వ తేదీన అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్‌గా కెరీర్ ప్రారంభించారు. వరంగల్ జిల్లా పల్లారుగూడకు గ్రామానికి చెందిన ప్రభాకర్‌రావు తొలినాళ్లలో డిప్యూటీ తహసీల్దార్ ఎంపికై... రెవెన్యూ శాఖను వదులుకొని.. విద్యుత్తు శాఖలో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డును ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కోలుగా విభజించే ప్రక్రియలో కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ ఏర్పాటయ్యాక నాలుగున్నరేళ్లలో తొలి 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ విద్యుత్ కేంద్రం నిర్మాణం చేపట్టి, నిర్ణీత వ్యవధిలో పూర్తిచేశారు. గత ఏడాది జనవరి 1 నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు అందించడంలో కీలక పాత్ర ప్రభాకర్‌రావుదే. మూడున్నరేళ్లుగా ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా కొనసాగుతున్నా.. సమన్వయలోపానికి తావు లేకుండా విద్యుత్తు సంస్థలను విజయవంతంగా ముందుకు తీసుకెళుతున్నారు. 2010లో ఎక్స్‌లెన్స్ ఇన్ అకౌంటెన్సీ ఫైనాన్స్ అవార్డు, 2016లో బూర్గుల పురస్కారం, 2017లో బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు, 2018లో స్కోచ్ గోల్డ్ అవార్డులు, 2018లో సీబీఐపీ పురస్కారం, అదే ఏడాది జూలైలో ఎకనామిక్స్ టైమ్ అవార్డును ఆయన అందుకున్నారు. విద్యుత్తు శాఖలో 50 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఆయనను తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం ఘనంగా సన్మానించారు. ఆయనతో 50 కిలోల కేక్‌ను కట్ చేయించారు.



విద్యుత్తు శాఖలో చేరి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 50కిలోల కేక్‌ను కట్ చేస్తున్న పభాకర్‌రావు

మోన్‌శాంటోకు బీటీ పేటెంట్‌తో రైతులకు నష్టం: రైతుసంఘం

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): బీటీ టెక్నాలజీ విత్తన పేటెంట్‌ను మోన్‌శాంటోకు కట్టబెడుతూ సుప్రీం ఇచ్చిన తీర్పుపై తెలంగాణ రైతు సంఘం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎలాంటి పరిశోధనలు జరపకుండానే మోన్‌శాంటో, ఇతర విత్తన కంపెనీలకు కేంద్ర విత్తన ధ్రువీకరణ సంస్థ అనుమతి ఇచ్చిందని సంఘం నేతలు జంగారెడ్డి, సాగర్ విమర్శించారు. మోన్‌శాంటోకు ఇంతవరకు పేటెంట్ లేదని, ఇప్పుడు ఆ హక్కు కల్పించడంతో లాభాల రూపంలో కోట్ల రూపాయలను దేశం నుంచి తరలించే ప్రమాదం ఉందన్నారు. ఇది రైతుల పాలిట అశనిపాతంలా మారనుందని.. తీర్పుపై సుప్రీంకోర్టు పునఃసమీక్షించుకోవాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచూపాలని డిమాండ్ చేశారు.

School of Planning and Architecture, Vijayawada
(An Institute of National Importance under MHRD, GoI)
Sy.No.4/4, ITI Road, Vijayawada – 520 008, Krishna District, Andhra Pradesh
Ph:0866-2469446 email: registrar@spav.ac.in
Tender Notice
Sealed tenders are invited from the experienced/reputed contractors for providing cafeteria services on contract basis at SPA, Vijayawada. For details visit us at https://www.spav.ac.in/tender.html
Sd/- Registrar



పొద్దున లేవన్నారు.. సాయంత్రం బిల్లు పెట్టారు!

- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై కేంద్రం గోప్యత
- మెదక్ ఎంపీ ప్రశ్నకు అలాంటిదేం లేదని జవాబు
- అదేరోజు సాయంత్రం లోక్‌సభలో బిల్లు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి)



ఆర్థిక బలహీన వర్గాలకు రిజర్వేషన్ల నిర్ణయంపై కేంద్ర ప్రభుత్వం చివరి వరకు గోప్యత పాటించింది! గంటల వ్యవధిలోనే మాట మార్చేసింది! అంతేగాక ఒకే మంత్రిత్వ శాఖ పరిధిలోని కేబినెట్ మంత్రి, సహాయ మంత్రికి మధ్య అవగాహన లేకపోవడం విచిత్రం. అగ్రవర్ణాల పేదలకు విద్య, ఉపాధి కల్పనలో రిజర్వేషన్లు కల్పించే అవకాశాలున్నాయా? రిజర్వేషన్ల కోసం మహారాష్ట్రలోని మరాఠీలు, రాజస్థాన్‌లో రాజ్‌పుత్‌లు, ఉత్తరప్రదేశ్‌లోని ఠాకూర్‌ల నుంచి ఏమైనా ప్రతిపాదనలు వచ్చాయా? అని మెదక్ లోక్‌సభ సభ్యుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి కేంద్ర సామాజిక న్యాయం, సాధికారితల శాఖను లిఖితపూర్వకంగా అడిగారు. ఇందుకు ఆ శాఖ సహాయ మంత్రి కృష్ణపాల్ గుర్జార్ ఈ నెల 8న లోక్‌సభలో స్పందిస్తూ.. అగ్రవర్ణాల పేదలకు రిజర్వేషన్లు కల్పించే యోచన ఏదీ లేదని లిఖితపూర్వకంగానే జవాబిచ్చారు. రిజర్వేషన్లు కల్పించాలని ఏ వర్గం నుంచి తమకు ప్రతిపాదనలు అందలేదని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ జవాబు అందిన కొద్ది గంటల్లోనే ఆర్థిక బలహీన వర్గాలకు విద్య, ఉపాధి కల్పన రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అదే శాఖ మంత్రి థావర్‌చంద్ గెహ్లాట్ లోక్‌సభలో బిల్లు పెట్టడం, సభ ఆమోదం తెలపడం చకచకా జరిగిపోయాయి. కేంద్ర మంత్రుల తీరు ఆశ్చర్యం కలిగించిందని ఎంపీ కొత్తప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

జూనియర్ కాలేజీలకు 14, 15న సెలవు

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జూనియర్ కాలేజీలకు ఈనెల 14 నుంచి సంక్రాంతి సెలవులను ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఈనెల 16న కాలేజీలు పున:ప్రారంభమవుతాయని తెలిపింది.





పరంజ్యోతి



విశ్వవిఖ్యాత నరుడు వివేకానందుడు

విశ్వ విఖ్యాత నరుడు, వేదాంతయోగ శాస్త్ర సంపన్నుడు, పవిత్ర హిందూతత్వబోధామృత పారంగతుడు, భారతీయ సనాతన ధర్మ సంస్కృతిని విదేశాల్లో ప్రచారం చేసిన ప్రాభవవంతుడు.. స్వామి వివేకానందుడు. నరేంద్రనాథ్‌దత్తా, భువనేశ్వరీదేవి దంపతులకు జన్మించిన కారణజన్ముడు. బాల్యంనుండి ధ్యాన దీక్షలో నిమగ్నుడయ్యే నరేన్.. లోకోత్తర జాతక జన్ముడు. చిరుప్రాయం నుంచే దైవం అన్వేషణలో ఉన్న ఆయన.. రామకృష్ణ పరమహంస భగవత్సాక్షాత్కారం పొందారనే సమాచారం తెలిసిన మరుక్షణమే దక్షిణేశ్వరం చేరుకున్నారు. ఆ స్వామి దృష్టి నరేంద్రునిపై ప్రసరించింది. "నీకోసం నేను వేయి నేత్రాలతో వేచి ఉన్నానయ్యా! ఎందుకింత జాప్యం చేశావయ్యా! నీవు సామాన్య మానవుడుకాదు నరేంద్రా!" అని కన్నీటిని కార్చాడు గురుదేవుడు. "స్వామీజీ! తమరు దైవాన్ని దర్శించారా!" అని అడిగాడు నరేన్. "ఔను దర్శించాను. కావాలంటే నీకు కూడ దర్శింపజేస్తాన"న్నాడు ఆ గురూత్తముడు. నరేంద్రునికి మొదట అలౌకిక ప్రపంచంపై ఆపేక్ష అలవడలేదు. క్రమేణా గురుబోధతో సర్వాన్నీ సమాన దృష్టితో దర్శించే తాత్విక సంపన్నత్వం అలవడింది. గురువుగారి ఆరోగ్యం క్షీణించినప్పుడు.. ఆయన సేవలో నిమగ్నమైనప్పుడు రామకృష్ణులవారు వివేకానందుడి శరీరాన్ని స్పృశించి "శిష్యా! నా ఆధ్యాత్మిక సర్వశక్తులూ నీకు సమర్పిస్తున్నాను. శిష్యవర్గాన్ని నీవారిగా కంటికిరెప్పగా కాపాడుకో" అని తెల్పి దేహాన్ని చాలించారు. నరేంద్రుడు గురుని పల్కులు నిత్యజీవితంలో నెరవేర్చడానికి కంకణం కట్టి కృతకృత్యుడయ్యాడు. గురుదేవుని సమాధికి సమీపంలో మఠాన్ని ఏర్పాటుచేసి శిష్యవర్గానికి తత్వబోధ ప్రారంభించాడు. షికాగో (అమెరికా) సర్వమత సమ్మేళనానికి వెళ్లినప్పుడు.. 'సోదర, సోదరీమణులారా' అని సంబోధించి సభాసదుల ప్రశంసలందుకున్నాడు. ఆపై.. తన ఉపన్యాసంలో భారతీయ సత్సాంప్రదాయ ధర్మాభిరతిని.. విమల వివేక విశాల భావోన్నతిని అద్భుతంగా విశదీకరించాడు. ఆయన అద్వితీయ అద్భుత వాక్పటిమా విధానంతో విదేశీయులంతా ఆకర్షితులయ్యారు. ఎంతోమంది ఆయన శిష్యవర్గంలో చేరిపోయారు. నరేంద్రుడు నిండు మనస్సుతో చేసే మండిత ఉపన్యాస ప్రతిభా విశేషాలకు ఆకర్షితులైన ఇంగ్లాండువారు ఆయన్ను అమృతమయానందంతో తమ దేశానికి ఆహ్వానించారు. అక్కడ కూడా ఆయనకు గొప్ప ఆదరణ లభించింది. నరేంద్రుడు వివేకానందుడై పరమానందంతో మనదేశానికి తిరిగివచ్చి.. బేలూరులో రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు. ఆ తర్వాత.. ప్యారిస్‌లో సర్వమత సమావేశంలోనూ పాల్గొన్నాడు. ఈ అవిశ్రాంత శ్రమ కారణంగా ఆయన ఆరోగ్యం క్షీణించింది. కానీ! ధ్యాననిమగ్నత ఏమాత్రం తగ్గలేదు. క్రమేణా పూర్తిగా అంతర్ముఖుడైన నరేంద్రుడు.. 1902లో జూలై నాలుగున శిష్యులకు జ్ఞానబోధ చేస్తూ రెండుసార్లు దీర్ఘంగా శ్వాసవిల్చి శాశ్వత సమాధినిష్ఠ వహించాడు. ఆ తత్వవేత్త అతులితకీర్తి దిగంతాల వరకూ వ్యాపించింది.

- వల్లూరు చిన్నయ్య, 9948348918

(రేపు వివేకానంద జయంతి)

85 డిపోల్లో నష్టాలే

(మూడోపేజీ తరువాయి)

ఇన్‌చార్జి ఎండీ సునీల్ శర్మ కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంస్థ లాభనష్టాలపై గురువారం బస్‌భవన్‌లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, రీజినల్ మేనేజర్లు, డివిజనల్ మేనేజర్లు పాల్గొన్నారు. ఏయే డిపోలు లాభాల్లో ఉన్నాయి? ఏవి నష్టాల్లో ఉన్నాయన్న వివరాలపై ఆరా తీశారు. దీనిపై అధికారులు సమాధానమిస్తూ.. మొత్తం 97 డిపోలకు గాను.. 85 నష్టాల్లో ఉన్నాయని చెప్పారు. గత ఏడాది ఇదే అంశంపై మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి సమీక్ష నిర్వహించినప్పుడు 23 డిపోలు లాభాల్లో ఉన్నట్లు తేల్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, తొర్రూరు, ఖమ్మం-1 డిపో, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల, నిజామాబాద్-1 డిపో వంటి 12 డిపోలు లాభాల్లో ఉన్నాయని చెప్పారు. పెరుగుతోన్న డీజిల్ ధరలు భారంగా మారుతున్నాయని తెలిపారు. 'ప్రస్తుతం రోజుకు 36 లక్షల కిలోమీటర్ల మేర బస్సులను నడుపుతుండగా.. కోటి లీటర్ల డీజిల్‌ను వినియోగిస్తున్నారు. డీజిల్ ఖర్చు సంవత్సరానికి రూ.506 కోట్ల వరకు ఉంటుంది. అందుకే డీజిల్‌పై 27% వ్యాట్‌ను మినహాయించాలని ఆర్టీసీ కోరుతున్నా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ లభించలేదు. ఏటా వేతనాల వ్యయం రూ.2300 కోట్ల వరకు ఉంటుంది. ఉన్నతాధికారుల వేతనాలే లక్షల్లో ఉన్నాయి. రూ. 3వేల కోట్ల మేర అప్పులు కూడా ఆర్టీసీకి ప్రధాన సమస్యగా మారాయి. వీటికి నెలకు రూ.250 కోట్ల మేర వడ్డీని చెల్లించాల్సి వస్తోంది. ఏడాదికి రూ.200 కోట్ల మేర మోటారు వాహన పన్నును రవాణాశాఖకు చెల్లించాలి. ఈ కారణాల వల్ల సంస్థ నష్టాల బారిన పడుతోంది. డిపోల నుంచి వస్తోన్న ప్రయాణికుల రాబడి పన్నులు, డీజిల్, వేతనాలకే సరిపోతున్నాయి' అని అధికారులు వివరించారు. ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) కూడా ఆశాజనకంగా లేదన్నారు. పండుగలు, జాతరల సందర్భాల్లోనే బస్సులను ప్రయాణికులు ఆదరిస్తున్నారని చెప్పారు. పెరుగుతున్న డీజిల్ ధరలు, ఖర్చులకు అనుగుణంగా టికెట్ చార్జీలను పెంచాలని కోరుతున్నా.. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించడం లేదన్నారు. హైదరాబాద్‌లో మెట్రోరైల్ మార్గాల్లో ఓఆర్ తగ్గిపోయిందని వివరించారు. దీనికి సునీల్‌శర్మ స్పందిస్తూ.. ప్రయాణికుల ద్వారా వచ్చే ఆదాయంపైనే ఆధారపడకుండా.. వాణిజ్య ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. బస్‌స్టేషన్లలో దుకాణాలు, లీజులు, ఖాళీ స్థలాల వినియోగం వంటి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాబడిని పెంచుకోవాలన్నారు. మొత్తం ఆదాయంలో 2.5% (రూ.100 కోట్లు)గా ఉన్న వాణిజ్య ఆదాయాన్ని 10శాతానికి పెంచాలని ఆదేశించారు. ఇందుకోసం ఓ కమిటీని నియమించి, మార్గాలను అన్వేషించాలని సూచించారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో 1,000 కొత్త బస్సుల కొనుగోలుకు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. పక్షం తర్వాత మరోమారు సమావేశం ఏర్పాటు చేసుకుందామని, అప్పటిలోగా రీజియన్లు, డిపోల వారీగా లాభాల లక్ష్యాలను నిర్దేశించుకుని, నివేదికలను అందజేయాలని ఆదేశించారు.

ఉద్యోగుల బిల్లులూ పెండింగ్

(మూడోపేజీ తరువాయి)

డీపీఏవోల్లో స్తంభించిపోతున్నాయి. ఆర్థిక శాఖ ఉన్నతాధికారుల నుంచి అంతర్గతంగా అందుతున్న ఆదేశాల మేరకు బిల్లులను ఫ్రీజ్ చేసి పెడుతున్నారు. పండుగ అడ్వాన్సులైనా, గృహ, వాహన రుణాలైనా, జీపీఎఫ్, గ్రాట్యుటీ సొమ్మైనా, వైద్య ఫీజులైనా ఫ్రీజ్ కావాల్సిందే. ఇలాంటి బిల్లులు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.400 కోట్ల వరకు పెండింగ్‌లో పడిపోయినట్లు అంచనా. అన్ని శాఖల్లో ఇదే పరిస్థితి. జిల్లా స్థాయి అధికారులు, హెచ్‌వోడీలు బిల్లులు పాస్ చేసి పంపిస్తున్నా డీపీఏవోల నుంచి క్లియర్ కావడం లేదు. అదేమంటే.. ఆయా శాఖల ఖాతాల్లో డబ్బు లేదని, ఎలా పాస్ చేస్తామని పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్లు అంటున్నారు. వేతనాలు, రుణాల కోసమే డబ్బు సర్దడం కష్టమవుతుంటే పండుగ అడ్వాన్సులు ఏమిస్తామంటూ ఉన్నతాధికారులు మొహం మీదే చెప్పేస్తున్నారు.

విశ్రాంతికి బదులు పోరాటం!

జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) పూర్తిగా ఉద్యోగుల సొమ్మే. నెలానెలా వేతనాల నుంచి 7.6 లేదా 8 శాతం మినహాయిస్తూ జీపీఎఫ్‌లో జమ చేస్తారు. దీని నుంచి సర్వీసు మధ్య కాలంలో పిల్లల పెళ్లిళ్లకు, ఇళ్ల నిర్మాణానికి ఉద్యోగులు రుణాలు తీసుకోవచ్చు. ఎలాంటి రుణాలు తీసుకోని వారికి పదవీ విరమణ పొందిన తర్వాత మొత్తం సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. గ్రూపు ఇన్సూరెన్స్ పరిస్థితి కూడా ఇంచుమించు అంతే. సర్వీసు మధ్యలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నా.. పదవీ విరమణ తర్వాత దరఖాస్తు చేసుకున్నా.. బిల్లులు పాస్ కావడం లేదు. ఇక రిటైర్మెంట్ తర్వాత ఒక్కో ఉద్యోగికి రూ.12 లక్షల వరకు గ్రాట్యుటీ వస్తుంది. దీని కోసం దరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి డీపీఏవోల చుట్టూ తిరగాల్సి వస్తోందని రిటైర్డు ఉద్యోగులు వాపోతున్నారు. విశ్రాంతికి బదులు బిల్లులు పోరాటం చేయాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటుగా చేసుకున్న బీమా సొమ్ము నుంచి రుణాలు అందుతున్నాయి తప్ప జీపీఎఫ్, గ్రూపు ఇన్సూరెన్స్ నుంచి మాత్రం అందడం లేదని ఆరోపిస్తున్నారు. అన్ని జిల్లాల డీపీఏవోల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఎక్కడా నెలకు పట్టుమని పది బిల్లులు పాస్ కావడం లేదని ఉద్యోగ సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

మెడికల్ బిల్లులకూ అదే తంటా

ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు ఆరోగ్య సమస్యలు వస్తే కార్పొరేట్, పెద్దాస్పత్రుల్లో వైద్య చికిత్సలు చేయించుకుంటారు. దీనికి రాష్ట్రంలో ప్రస్తుతం రెండు విధానాల్లో చెల్లింపులు చేస్తున్నారు. ఉద్యోగుల హెల్త్ స్కీమ్ ఒకటి కాగా, మెడికల్ బిల్లుల రీ-యింబర్స్‌మెంట్ విధానం మరొకటి. కొందరు ఉద్యోగులు హెల్త్ కార్డుల ద్వారా చికిత్సలు పొందుతున్నారు. మరికొంత మంది ఉద్యోగులు వైద్యం చేయించుకుని ప్రభుత్వం నుంచి బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు. 'సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సీజీహెచ్‌ఎస్)' ప్యాకేజీల ప్రకారం ఈ బిల్లులను చెల్లించాల్సి ఉంటుంది. రూ.50 వేలలోపు మెడికల్ బిల్లులను ఆయా శాఖల జిల్లా అధికారులు, రూ.50 వేలకు పైగా బిల్లులను హెచ్‌వోడీలు, ఆ తర్వాత డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిశీలించి పాస్ చేస్తుంటారు. ఇలా హెచ్‌ఓడీలు, డీఎంఈల నుంచి బిల్లులు పాస్ అయి పే అండ్ అకౌంట్స్ కార్యాలయాలకు వెళితే.. అక్కడే స్తంభించిపోతున్నాయి. ఇలాంటి బిల్లులు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 వేల వరకు పేరుకుపోయినట్లు సమాచారం. మరో 15 వేల బిల్లులు ప్రాసెస్‌లో ఉన్నాయి. వైద్య ఖర్చుల కోసం క్లెయిమ్ చేసిన ఇలాంటి బిల్లులను కూడా ఫ్రీజ్ చేయడం దారుణమని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఎందుకీ సమస్య?

ఇదివరకు డీపీఏవోలకు వచ్చిన ప్రతి బిల్లునూ వెంటనే మంజూరు చేసేవారు. కానీ, ఇప్పుడు బిల్లులకు రకరకాల ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఇదివరకు ఆర్థిక శాఖ నుంచి పెద్దగా ఆంక్షలు ఉండేవి కావు. ఇప్పుడు ఫలానా శాఖ బిల్లులను ఆపండని, ఫలానా శాఖ బిల్లులు క్లియర్ చేయండంటూ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు వెళుతున్నాయి. దానికి అనుగుణంగానే డీపీఏవోలు బిల్లులను పాస్ చేస్తున్నారు. ఇదివరకు ఎంత మొత్తంలో బిల్లయినా.. సబ్ ట్రెజరీ, డిస్ట్రిక్ ట్రెజరీ కార్యాలయాల నుంచే అనుమతి వచ్చేది. ఇప్పుడు ఈ అధికారాల్లో మార్పులు చేసి, శ్లాబ్ విధానాన్ని అమలులోకి తెచ్చారు. రూ.10 లక్షల లోపు బిల్లయితే డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ (డీటీఏ) నుంచి, రూ.10 లక్షల నుంచి రూ.కోటి వరకు ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి నుంచి, రూ.కోటి మించిన బిల్లులకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి అనుమతి తీసుకోవాలంటూ ఆంక్షలు విధించారు. సాధారణంగా ఉద్యోగుల గ్రాట్యుటీ, జీపీఎఫ్ బిల్లులు రూ.10 లక్షలకు పైనే ఉంటాయి. వీటికి డీటీఏ నుంచి అప్రూవల్ రావాలంటే చాలాకాలం పడుతోందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇక ఒక శాఖలోని మెడికల్ రీ-యింబర్స్‌మెంట్ బిల్లులన్నీ కలిపి ఒకేసారి డీపీఏవోలకు పంపిస్తున్నారు. వీటిని కలిపి ఒకే చెక్ కింద రాయాల్సి రావడంతో రూ.కోట్లలో ఉంటుంది. ఫలితంగా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి తీసుకోక తప్పడం లేదు. అంతేకాదు నెలా నెలా ఉద్యోగులకు చెల్లించాల్సిన వేతనాలూ ఆలస్యమవుతున్నాయి.

జాప్యాన్ని నివారించాలి



ఇటీవల ఉద్యోగుల బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటోంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులను కలిసి ఈ విషయాన్ని వివరించాం. అయినా... మార్పు లేదు. చివరకు ఉద్యోగులు పోగు చేసుకున్న జీపీఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్ సొమ్మునూ సకాలంలో చెల్లించడం లేదు. రుణాలు తీసుకుని పిల్లల పెళ్లిళ్లు చేద్దామంటే... నానా ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలూ ఆలస్యమవుతున్నాయి. 'ఈ-కుబేర్' ఆన్‌లైన్ విధానం అమలులోకి వచ్చినా వేతనాలు సకాలంలో అందకపోవడం శోచనీయం.

- కారం రవీందర్ రెడ్డి, టీఎన్‌జీవోల సంఘం అధ్యక్షుడు



సికింద్రాబాద్‌లో రైల్వేస్టేషన్‌లో రద్దీ

సంక్రాంతికి రైల్వే కానుక

▸▸ **హైదరాబాద్-విజయవాడ మధ్య ప్రత్యేక రైళ్లు**

▸▸ **ఉపరాష్ట్రపతి సూచనకు అధికారుల స్పందన**

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రయాణికులకు రైల్వే శాఖ కానుక ఇచ్చింది. హైదరాబాద్-విజయవాడ మార్గంలో రెండు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. జన్ సాధారణ్ పేరుతో సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 07912 నంబరుతో, విజయవాడ నుంచి హైదరాబాద్‌కు 07193 నంబర్ సర్వీస్‌తో ఈ రైళ్లను నడుపుతున్నట్లు తెలిపింది. ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు సూచన మేరకు ఈనెల 11 నుంచి 20 వరకు మొత్తం 18 సర్వీసులు నడుస్తాయని వెల్లడించింది. కాగా వెంకయ్యానాయుడు తన అత్త దశదిన కార్యక్రమం కోసం నెల్లూరులోని వెంకటాచలానికి బుధవారం వెళ్లారు. అక్కడి నుంచి రైలు మార్గంలో రేణిగుంటకు చేరుకున్నారు. ఈ ప్రయాణంలో విజయవాడ డీఆర్ఎం ఆర్.ధనుంజయులు, పలువురు రైల్వే అధికారులతో ఆయన సమావేశమయ్యారు. సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రత్యేక రైలు నడపాలన్న తన సూచనపై స్పందించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. చొరవ తీసుకున్న అధికారులకు అభినందనలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సంక్రాంతికి ఇంటికి వెళ్లేందుకు ఈ సర్వీసులు ప్రయోజనకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కాగా సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ శివారు ముచ్చింతల్‌లో స్వర్ణభారత్ ట్రస్టు రెండో వార్షికోత్సవాన్ని ఈనెల 13న నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

ఇదేమి బీమా!?

(మూడోపేజీ తరువాయి)

కంపెనీలను కోరారు. పంట నష్టం జరిగితే బీమా కంపెనీలు ఆదుకుంటాయనే విశ్వాసాన్ని రైతుల్లో కలిగించాలని, ఎన్‌రోల్‌మెంట్ పెంచాలని కోరారు. 'పంటల బీమా' పథకం అమలు తీరుతెన్నులపై గురువారం ఆయన రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. పంటల బీమాకు కొత్త మార్గదర్శకాలను విడుదల చేశారు. టోల్ ఫ్రీ నంబర్, కాల్ సెంటర్ సిబ్బందిని తెలుగులో మాట్లాడే వారిని పెడితే రైతులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. పంట సీజన్లవారీగా అమల్లో ఉన్న పంటల బీమా టెండర్ల ప్రక్రియను ఏడాదికి ఒక్కసారి మాత్రమే చేసేలా నిబంధనల్లో మార్పు చేసినట్లు ప్రకటించారు. 2019-20 ఖరీఫ్, రబీ సీజన్లకు కలిపి ఏకకాలంలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. టెండర్ల ప్రక్రియను ఆరు నెలలకోసారి కాకుండా, ఏడాదికోసారి నిర్వహిస్తామని తెలిపారు.

బీమా పరిధిలోకి అడవి పందులు, కోతుల నష్టం

అడవి పందులు, కోతులు, జింకలు కొన్ని జిల్లాల్లో పంటలకు నష్టం చేకూరుస్తుంటాయి. మరికొన్ని సందర్భాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగుల ప్రభావంతో కూడా రైతులు పంటలు నష్టపోతుంటారు. ఇకనుంచి ఇవన్నీ బీమా పరిధిలోకి రానున్నాయి. "కొన్ని జిల్లాల్లో వన్య ప్రాణులతో పంటలకు నష్టం కలుగుతోంది. అడవి పందులు, కోతులు, జింకలతో పంటలకు ఎక్కడెక్కడ నష్టం జరుగుతోందో పైలెట్ పద్ధతిలో వివరాలు సేకరించండి. ఒక్కోసారి ఉరుములు, మెరుపులు, పిడుగుల ప్రభావంతో కూడా పంటలకు నష్టం కలుగుతోంది. స్థానికంగా జరిగే అగ్ని ప్రమాదాలతో కూడా రైతులు నష్టపోయిన ఉదంతాలు ఉన్నాయి. ఈ విపత్తులను కూడా పరిగణనలోకి తీసుకోండి" అని బీమా అధికారులను పార్థసారథి ఆదేశించారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకునేవి, మండలాన్ని యూనిట్‌గా తీసుకునే ప్రక్రియలను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని సూచించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన యూనివర్సిటీలో కొత్తగా నియమించిన టీచర్లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీసీ పార్థసారథి తెలిపారు. విద్యార్థులకు కావాల్సిన నెట్ ప్రవేశ పరీక్ష, సివిల్స్ సర్వీసెస్ వంటి పోటీ పరీక్షలకు సంబంధించిన శిక్షణ అంశాలపై తగిన సూచనలు ఇచ్చారు.

కటాఫ్ తేదీలు ఇవే!

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకంలో వివిధ పంటల బీమాకు కటాఫ్ తేదీలను పార్థసారథి ప్రకటించారు.

ఆగస్టు 31	: ఖరీఫ్ వరి
జూలై 31	: జొన్న, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, వేరుశనగ, సోయాబీన్, పసుపు
డిసెంబరు 31	: రబీ వరి, జొన్న, వేరుశనగ, మినుము, పెసర, పొద్దుతిరుగుడు, నువ్వులు, మిర్చి, ఉల్లిగడ్డ పంటలు.
నవంబరు 30	: శనగ
డిసెంబరు 15	: రబీ మొక్కజొన్న
జూలై 15	: పత్తి
జూలై 14	: ఆయిల్‌పామ్
డిసెంబరు 1	: మామిడి పంట

ఆరు క్లస్టర్లు ఇవే

పీఎంఎఫ్‌బీవై పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలోని జిల్లాలను ఆరు క్లస్టర్లుగా విభజించారు.

ఒకటో క్లస్టర్	: ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, సిద్దిపేట
రెండో క్లస్టర్	: నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, భువనగిరి, రంగారెడ్డి
మూడో క్లస్టర్	: పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ
నాలుగో క్లస్టర్	: ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, సంగారెడ్డి, మెదక్
ఐదో క్లస్టర్	: కొత్తగూడెం, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, వనపర్తి, నాగర్ కర్నూల్
ఆరో క్లస్టర్	: మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, గద్వాల, వికారాబాద్, మహబూబాబాద్.

▸▸ **చార్జి..ంగ్ టైమ్!**



హైదరాబాద్‌లోని రహదారులపై విద్యుత్ కార్లు త్వరలో పరుగులు తీయబోతున్నాయి. చిత్రంలో కనిపిస్తున్న విద్యుత్‌తో నడిచే ఈ-2 మోడల్ కారును మహీంద్ర కంపెనీ తయారు చేసింది. ఎలక్ట్రికల్ కారుకు చార్జింగ్ కోసం కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ పక్కనే చార్జింగ్ పాయింట్లు ఏర్పాటుచేశారు. గురువారం ఈ కారుకు చార్జింగ్ పెట్టారు.

నేనే ముఖ్యమంత్రిని

▸▸ **సలహాదారుగా చంద్రబాబు**

▸▸ **జగన్ ముఖ్యమంత్రి కాలేడు: కేఏ పాల్**



గుంటూరు(సంగడిగుంట), విజయవాడ(గవర్నర్‌పేట), జనవరి 10: "నేను సీఎం కాగానే చంద్రబాబును సలహాదారుడిగా పెట్టుకుంటాను. 2019లో నేను అధికారంలోకి రావడం ఖాయం. ఇప్పటికే అనేక సర్వేలు ఈ విషయాన్ని నిర్ధారించాయి. దీనిని గుర్తించిన చంద్రబాబు నన్ను అడ్డుకోడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సీఎం కాలేడు. ఒక వేళ అయినా అనుభవరాహిత్యంతో పాలన చేయలేడు" అని ప్రజాశాంతి వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. గుంటూరు, విజయవాడలలో ఆయన మీడియాతో మాట్లాడారు. "మోదీ చంద్రబాబు కలిసి నా సంస్థకు నిధులు రాకుండా నిలిపేశారు. వారిద్దరూ శాశ్వత మిత్రులు. వారితో జగన్ కూడా కలిశారు. వీళ్ళల్లో ఎవరికి ఓటు వేసినా మోదీకి ఓటు వేసినట్లే. నేనొక్కడినే మోదీకి ప్రత్యామ్నాయం. మోదీ రెండోసారి ప్రధాని కావడం అసంభవం. 18 పార్టీలతో కూడిన థర్డ్ ఫ్రంట్‌కు 300కు పైగా సీట్లు వస్తాయి. తెలంగాణ సీఎం కేసీఆర్‌తో కలిసి పని చేస్తాను. ఎన్నికల్లో పవన్ ప్రభావం ఉండదు. అతను కలిసివస్తే కొన్ని సీట్లిస్తాను. పార్టీలో 1000 మందిని చేర్పించిన వారికి నెలకు రూ.3 వేలు ఉపకార వేతనం ఇస్తాను. నేను సీఎంనైతే వివిధ దేశాల నుంచి రూ.7 లక్షల కోట్లు విరాళంగా తెస్తాను. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నా ప్రసంగాలతోనే గెలిచారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో నన్ను గెలిపించిన ఒక్కో నియోజకవర్గానికి రూ.100 కోట్లు కేటాయిస్తా. నాకు ఓటేయని నియోజకవర్గాలకు ఒక్క రూపాయి ఇవ్వను. 2014లో ఏపీని సింగపూర్ చేస్తానన్న చంద్రబాబు మాటలు నమ్మి నేను మద్దతిచ్చా. దాని వల్లే ఆయన నెగ్గారు. కానీ ఆశలు అడియాశలు చేశారు. జగన్ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి పరుడిగా నిలిచిపోయారు" అని విమర్శించారు.

లోకం తీరు



ఈ రోజు మీకు ఏంపని చెప్పాలోనని సారువారు లోపల ఆలోచిస్తున్నారు కాస్త ఆగండి!!

చలికాలం

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
అదిలాబాద్	6.7	28.3
వరంగల్	10.5	29.0
హైదరాబాద్	10.9	29.0
సంగారెడ్డి	14.0	30.0
ఖమ్మం	17.0	31.0

పది జిల్లాల్లో చలిగాలులు

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉత్తర, ఈశాన్య దిశల నుంచి వీస్తున్న చలిగాలుల ప్రభావంతో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మరింత చలిగాలులు వీచే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.



స్వలింగ సంపర్కాన్ని అనుమతించం

"సుప్రీంకోర్టు తీర్పుకు మేం అతీతం కాదు. కానీ, ఆర్మీకి కొన్ని నియమ నిబంధనలున్నాయి. సైన్యంలో చేరిన వారికి అందరిలా హక్కులు, అవకాశాలూ ఉండవు. స్వలింగ సంపర్కాన్ని అనుమతించే అవకాశం ఉండదు. అసలు సుప్రీం తీర్పు ఎలా అమలవుతుంది? సమాజం ఎలా స్పందిస్తుందన్నది పరిశీలించాలి"

- ఆర్మీ చీఫ్ రావత్ స్పష్టీకరణ



మహాఘట్‌బంధన్‌వల్లే నితీశ్‌కు సీఎం పీఠం

మహాఘట్‌బంధన్ వల్ల ఓట్లు సంపాదించి ముఖ్యమంత్రి సీట్లో కూర్చొన్న వ్యక్తి (నితీశ్ కుమార్) ఈ రోజు బిహార్‌లో విపక్ష కూటమికి భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించడం హాస్యాస్పదం. 11 కోట్ల బిహారీ ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేసిన ఫిరాయింపుదారు నితీశ్.

- లాలూప్రసాద్ యాదవ్

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.73.07	పాత ధర 67.98
కొత్త ధర రూ.73.07	కొత్త ధర 67.98

మార్పులేదు



విష వాయువులను పసిగట్టే సెన్సర్

కాన్పూర్(ఉత్తరప్రదేశ్), జనవరి 10: ప్రపంచ దేశాలను వాయుకాలుష్యం పట్టిపీడిస్తోంది. గాలిలో ఉన్న హానికర వాయువులను సులువుగా గుర్తించేందుకు ఐఐటీ-కాన్పూర్ శాస్త్రవేత్తలు చౌక ధరలో సెన్సర్‌ను రూపొందించారు. వాతావరణంలో ఓజోన్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి హానికర వాయువులు ఎంత పరిమాణంలో ఉన్నాయో ఇది గుర్తిస్తుంది. సాధారణంగా ఇటువంటి సెన్సర్ తయారీకి రూ.కోటి నుంచి రూ.2 కోట్ల వరకూ ఖర్చవుతుందని, కానీ కేవలం రూ.50 వేలలోనే తమ శాస్త్రవేత్తలు సెన్సర్‌ను రూపొందించారని ఐఐటీ-కాన్పూర్ ప్రొఫెసర్ ఎస్.ఎన్.త్రిపాఠి తెలిపారు. దేశంలోని 150 నగరాల్లో త్వరలో ఈ సెన్సర్‌ను తీసుకొస్తామన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.6కోట్లు విడుదల చేసిందన్నారు.

వృద్ధులకు నిద్ర తగ్గితే అల్జీమర్స్!

వాషింగ్టన్, జనవరి 10: గాఢ నిద్ర తగ్గిపోతే అల్జీమర్స్ వచ్చే ప్రమాదం ఉందని తాజా సర్వే హెచ్చరిస్తోంది. ముఖ్యంగా వృద్ధులు తక్కువగా నిద్రపోవడం వల్ల వారిలో ఈ లక్షణాలు కనిపిస్తుంటాయని పేర్కొంది. గాఢ నిద్ర తర్వాత లేచినప్పుడు మనసు ప్రశాంతంగా ఉంటుందని, కొత్త శక్తి ఆవహిస్తుందని వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు తెలిపారు. ఈ వివరాలను సైన్స్ ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించారు. మెదడులో చోటుచేసుకునే పరిణామాలే అల్జీమర్స్‌కు దారితీస్తాయని, అది నిద్రవల్లే జరుగుతుందని పేర్కొన్నారు.



బెనారస్, కంచిపట్టు, ఆరణి, ఉప్పాడ.... వేటికవే సరిసాటి! భారీ జరీ బార్డరు ఉండే లంగాకు, కాంట్రాస్ట్ బ్లౌజ్, ఓణీలతో మ్యాచ్ చేస్తే ముద్దొచ్చే బుట్టబొమ్మలను మరిపించవచ్చు.

పండగొచ్చింది!

పండగ రోజు.. లంగా, ఓణీ వేసుకున్న అమ్మాయిలు నట్టింట్లో తిరుగుతూ ఉంటే ఆ అందం, ఆనందమే వేరు. తెలుగుదనం ఉట్టిపడే కట్టూబొట్టులో వెలిగిపోవాలంటే ఇవిగో ఈ పట్టు పరికిణీలను ఎంచుకోండి!

ఓణీ అందమంతా కట్టే తీరులోనే దాగి ఉంటుంది. కాబట్టి పవిట నడుము కిందకు వేలాడేలా, నడుము చుట్టూ తిప్పి కుచ్చిళ్లు దోపినప్పుడు, ఓణీ కొస వెనక వైపు లంగా మధ్యలో 'వి' ఆకారంలో ఒదిగిపోయేలా కట్టుకోవాలి.

కుచ్చిళ్లు ఎక్కువ ఉంటే, లంగా మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది. సాదా ఓణీకి జరీ బార్డరు జోడిస్తే భారీ లుక్ వస్తుంది. కాబట్టి ఇలాంటి చిన్న చిన్న కిటుకులు అనుసరిస్తే ధరించే లంగా, ఓణీ అందరి కళ్లనూ కట్టిపడేస్తుంది.

మరింతగా మెరిసిపోండి!

నగధగ



పంగడనాడు ధరించే నగలు మరింత ప్రత్యేకం. పట్టు బట్టలకు నప్పే స్వర్ణాభరణాలు, దేవతామూర్తుల రూపాలను ప్రతిబింబించేలా ఉంటే మరింత చూడముచ్చటగా ఉంటాయి. అలాంటి జ్యువెలరీ ఏరికోరి ఎంచుకోవాలి.

పర్ల్ క్లస్టర్స్: ముత్యాలను బంగారంలో పొదగొచ్చు. బంగారం తీగతో గుచ్చి నచ్చిన ఆకారంలో అల్లుకోనూవచ్చు. దేవతామూర్తుల నగకు అంచుల వెంబడి ఇలా ముత్యాలతో అలంకరించుకుంటే నగకు కొత్త అందం వస్తుంది. పైవరుసలో పెద్ద సైజువి, నెక్లెస్ అడుగున క్లస్టర్స్ అల్లుకోవాలి. మూర్తుల చుట్టూ మరింత చిన్నపాటి ముత్యాలు మువ్వల్లా ఒత్తుగా ఏర్పాటు చేసుకోవాలి.

మ్యాచింగ్: క్లస్టర్ నగలకు మ్యాచింగ్‌గా అదే రకం ఉంగరం, గాజులు లేదా బ్రేస్‌లెట్ ధరిస్తే నలుగురిలో ప్రత్యేకంగా కనిపిస్తారు. అయితే మువ్వలు ఒకదాన్నొకటి ఒత్తుకుని సొట్టలు పడడం, ఊడిపోవడం, తెగిపోవడం జరుగుతూ ఉంటుంది. కాబట్టి వాటిని దాచేటప్పుడు, శుభ్రం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలి.



కెంపులు, వజ్రాలు: పండగనాడు ధరించేవన్నీ కంటికి ఇంపైన రంగుల చీరలే! ఆ చీరలకు నప్పేలా నగ ఉండాలంటే పొదిగే రాళ్లు ముదురు రంగుల్లో ఉండాలి. ఇందుకు అనువైనవి కెంపులు, వజ్రాలే! క్లోజ్‌డ్ సెట్టింగ్‌లో పొదిగిన ఈ జాతి రాళ్ల నగలో అందంగా ఇమిడిపోయి కట్టూబొట్టుకు తగ్గట్టు అమరిపోతాయి.



మంజులా రావు
మంజుల జ్యువెల్స్
హైదరాబాద్

బ్యూటీ



రాత్రిళ్లు వాడితేనే..

రాత్రికి రాత్రి అందం సొంతమవ్వాలంటే.. సౌందర్య సమస్యలకు చికిత్సలు రాత్రి వేళే మొదలుపెట్టాలి. ముఖం, శిరోజాల సమస్యలకు తేనెతో కూడిన చిట్కాలు పాటించాలి.

మొటిమలు: మొటిమల మీద తేనె పూసి, బ్యాండేజీ క్లాత్‌తో కప్పేయాలి. మరుసటి రోజు క్లాత్ తొలగించి నీళ్లతో కడిగేయాలి.

చిట్లిన వెంట్రుకలు: వెంట్రుకల కొసలు చిట్లిపోయి ఉంటే, ఆలివ్ ఆయిల్‌లో తేనె కలిపి కొసళ్లకు పట్టించాలి. ఉదయాన్నే కడిగేసుకోవాలి. ఇలా కొన్ని రోజులపాటు క్రమం తప్పకుండా చేస్తే, వెంట్రుకలకు తేమ అంది చిట్లడం ఆగిపోతుంది.

చర్మం మెరుపు: ఒక వంతు తేనెకు రెండు వంతుల అలోవేరా గుజ్జు కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. ఉదయాన్నే చల్లని నీళ్లతో కడిగేసుకోవాలి.

బ్లాక్ హెడ్స్: ముక్కు దగ్గర బ్లాక్‌హెడ్స్ తొలగిపోవాలంటే తేనెలో, నిమ్మరసం కలిపి, మునివేళ్లతో బ్లాక్‌హెడ్స్ మీద అప్లై చేయాలి. తెల్లవారిన తర్వాత నీళ్లతో కడిగేసుకోవాలి.

తిరుప్పావై

లోకమంతా మెచ్చాలి!

ఇరవయ్యేడో పాశురం

కూడారై వెల్లుమ్ శీర్ గోవిన్దా! ఉన్దన్నై
ప్పాడిప్పఱై కొణ్డుయామ్ పెఱుశెమ్మానమ్
నాడుపుగళుమ్ పరిశినాల్ నన్రాగ
చ్చూడగమే తోళ్ వళైయే,తోడే శెప్పూవే,
పాడగమే, యెన్రనైయ పల్ కలనుమ్ యామణివోమ్,
ఆడై యుడుప్పోమ్, అదన్ పిన్నే పాల్ శోఱు
మూడ నెయ్ పెయ్ దు ముళఙ్గైవళివార
కూడి యిరున్దు కుళిర్ న్దేలోరెమ్బావాయ్!

శ్రీవ్రతం ముగింపునకు చేరుతోంది. వ్రతనిరతులైన గొల్లపడుచులకు శ్రీకృష్ణుడి నుంచి సంభావన లభించాలని ఆండాళ్ కోరుతోంది. కృష్ణభగవానుడి శయ్య వద్దకు చేరి, పాదాల వద్ద నిలబడి, ఆయనను స్తుతించి, వ్రతోపకారణాలు యాచించి, తమ అర్హత కారణంగా అవన్నీ పొందిన గోపికలకు... భగవానుడు మెచ్చి ఇచ్చే సంభావన లోకమంతా మెచ్చేట్టు ఉండాలని ఆండాళ్ భావన. ఈ పాశురంలో వ్రతం ముగించిన గోపికలు కోరుకున్న అలంకారాల ప్రసక్తి వివరంగా ఉంది. అవి గోపికలు తమ స్వరూపసిద్ధి కోసం కైంకర్య నిష్ఠతో కోరుకున్న అలంకారాలని ఆచార్యుల వ్యాఖ్య. ఇంతకు ముందు పాశురంలో గోపికలకు శంఖం, ఢక్క, మంగళాశాసనం పలికే గాయకులు, దీపస్తంభాలు, ఛత్రం, ధ్వజాలను భగవానుడు దయచేశాడు.



పరమపదంలో ముక్తజీవులు అనుభవించే భోగాలు ఏమిటో ఉపనిషత్తులు పేర్కొంటాయి. ఈ పాశురంలో అవి ప్రసక్తం కావటం గమనార్హం.

గోవిందనామ సంకీర్తనం ఈ పాశురంలో మొదలై, తదుపరి రెండు పాశురాలలో పరాకాష్ఠకు చేరుకుంటుంది. ఆండాళ్ చిట్టచివరి, అంటే ముప్పయ్యో పాశురంలో ఫలశృతిని గానం చేస్తుంది. ఈ ముప్ఫై పాశురాల వరకూ... గోపికలు తమ చెలులను మేలుకొలపడడం, నందగోప భవనంలో ద్వారపాలకులతో, యశోదానందులతో, నప్పిన్నపిరాట్టితో సంభాషించడం, చిట్టచివరగా భగవానునితో మొరపెట్టుకోవడం...ఇవన్నీ గోపీముఖంగా జరిగాయి.

అత్యున్నత వరం!

గోపికల విన్నపాలను కృష్ణుడు విని వారి అభీష్టాలు నెరవేరుస్తాడు. అప్పుడు గోపికలు "ఓ గోవిందుడా! శతృజిత్‌వైన నీ మహిమ కొనియాడడం మా తరమా? నిన్ను స్తుతించే శక్తి కూడా నీనుంచే మేము పొందాం. నువ్వు దయచేసిన ఢక్కతో వ్రతం ఆచరించిన మేము... తత్ఫలితంగా లోకంలో యశస్సునూ, గొప్ప శోభనూ పొందగలం. మేము కంకణాలు, బాహుబంధాలు, కర్ణాభరణాలు, పుష్పాభరణాలు, ముద్రికలు, మంజీరాలతో అలంకృతలమౌతాం. నూతన వస్త్రాలు ధరింస్తాం. నీతో కలిసి పరమానందంగా క్షీర, ఘృతాలతో ధారలు కారే మృష్టాన్నభోజనాలు ఆరగిస్తాం. నీ సాన్నిహిత్యంలో, సాంగత్యంలో హృదయోల్లాసం పొందుతాం!" అని చెబుతున్నారు.

భగవానుని కైంకర్యంలో తాము కూడా ఆనందపరవశులు కావాలని గోపికలు కోరుకుంటున్నారు. 'సాయుజ్యం' అనే వరాన్ని ప్రసాదించాలని కృష్ణుణ్ణి అర్థిస్తున్నారు. సాలోక్య, సామీప్య, సారూప్యాల కంటే ఉన్నతమైనది 'సాయుజ్యం'. భగవానుడు ముక్తజీవికి ప్రసాదించే అత్యున్నత వరంగా 'సాయుజ్యాన్ని' ఉపనిషత్తులు అభివర్ణించాయి.

ఆండాళ్ తిరువడిగళే శరణం!

● **శ్రీదేవీ మురళీధర్**

చిత్రం: కేశవ్ https://www.facebook.com/keshav61/

ముత్యాలముగ్గు



శెంకేశి రమాదేవి
రంగశాయిపేట, వరంగల్ జిల్లా



21 చుక్కలు
9 వరుసలు సూటి
9 వచ్చేవరకు

11 చుక్కలు
మధ్య చుక్క
6 వచ్చేవరకు



సీహెచ్. స్వాతిశ్రీ
కందుకూరు, రంగారెడ్డి జిల్లా


7 చుక్కలు ఎదురు
1 వచ్చే వరకు



నీలారపు శ్రీదేవి
హన్మకొండ, వరంగల్



యం. లక్ష్మిప్రియ
అనంతపురం



25 చుక్కలు
7 వరుసలు
7 వచ్చే వరకు

స్మరణ

సాయిరాం అనుకోమన్నా!

(గత వారం తరువాయి...)

రెండు రోజులు గడిచాయి. స్వామి మాత్రం మళ్ళీ ఏమీ మాట్లాడలేదు. నేను రోజూ అదే చోట కూర్చుంటున్నాను. స్వామి ఆదేశాల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. చివరకు ఆయన 'సరే! రా! నీతో మాట్లాడతా' అన్నారు. కొంతసేపటి తరువాత శ్రీమతి షవీజ్ వచ్చారు. స్వామి ఇంటర్వ్యూ గదిలోకి తన వెంట రమ్మన్నారు. నేను వెళ్ళి ఆయన పాదాల దగ్గర కూర్చున్నా. 'నా కోడలు తేరుకుంటుందా? ఆమె బతుకుతుందా? స్వామి ఏం చెబుతారు?' అని మనసులో ఎన్నో ఆలోచనలు. "ఆమెకు వాళ్ళు అవసరంగా ఎక్కువ మందులు ఇస్తున్నారు" అన్నారాయన.

నేను సంకోచించనే, "స్వామీ! నేను మా అబ్బాయికి ఫోన్ చేసి, మందులన్నీ ఆపెయ్యాలని చెప్తాను" అని అడిగాను.

"లేదు. అది అవసరం లేదు. నువ్వు వెళ్ళు నేను నీతో పాటు వస్తాను. ఆనందంగా వెళ్లిరా" అన్నారు. విభూతి సృష్టించి, నాకు ఇచ్చారు.

అమెరికా చేరాను. లాస్ ఏంజిల్స్ విమానాశ్రయంలో దిగాను. మనసు మనసులో లేదు.



విమానాశ్రయానికి మా అబ్బాయి వచ్చాడు. వాడితో కలిసి వాడి ఇంటికి చేరుకున్నాను. ఎంతో ఆరోగ్యంగా ఉండే మా కోడలు ఓ చిన్న బొమ్మలా సోఫాలో కూర్చొని ఉంది. అలా ఆ అమ్మాయిని చూడగానే, నాకు ఎంతో బాధ కలిగింది. ఆమెకు ఎంత తీవ్రంగా జబ్బు చేసిందంటే... ఆమెకు చూపు, జ్ఞాపకం, నడక... అన్నీ పోయాయి. అసలు మా అబ్బాయి పెళ్ళి వ్యవహారం ఓ పెద్ద కథ. మా అబ్బాయి, ఒక కచ్ గుజరాతీ అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఆమె పేరు రాగిణి. నాకు ఆ పాత సంగతులన్నీ ఒక్కసారిగా మనసులో మెదలసాగాయి. ఒక్క క్షణమయ్యాక మళ్ళీ ఈ లోకంలోకి వచ్చాను. కుందనపు బొమ్మలా ఉండే అమ్మాయి ఎలా అయిపోయిందని బాధ కలిగింది. చివరకు మనసు చిక్కబట్టుకొని, "రాగిణీ! స్వామి నన్ను నీ దగ్గరకు పంపించారు. ఇదిగో విభూతి. ఆయన ఇచ్చారు. దీన్ని ప్రతిరోజూ తీసుకో. 'సాయిరాం...సాయిరాం... సాయిరాం' అని ప్రార్థన చేస్తూ ఉండు. అంతే!" అని చెప్పాను.



షావుకారు జానకి (ప్రముఖ నటి, సత్యసాయి బాబా భక్తురాలు)

తరువాత నేను నా చిన్న కూతురు ఇంటికి వెళ్ళాను. నిజం చెప్పాలంటే, మా అబ్బాయి ఇల్లు, వాళ్ళ ఇంట్లో వండే గుజరాతీ ఆహారం అంటే ఇష్టమే. అయితే, నేను వాళ్ళింట్లో ఉండలేదు. నా చిన్న కూతురు వాళ్ళ ఇంట్లో ఉన్నాను. ఎంతో ఒత్తిడితో కూడిన హార్ట్ సర్జరీ తరువాత, ఎలా ఉన్నా, ఏమైనా నా భోజనం నేనే వండుకుంటున్నాను. నాకు జీవితంలో అత్యంత ఇష్టమైనది వంట. బహుశా జీవించడం, నటించడం నా వృత్తి కావచ్చు... కానీ వంట చెయ్యడం నాకు చాలా ఇష్టమైన ప్రవృత్తి. మా అమ్మాయి వాళ్ళింట్లో ఉండగా... నేను అమెరికా వచ్చిన మూడో రోజున, ఫోన్ రింగ్ అయింది.

(మరిన్ని అనుభవాలు వచ్చేవారం...)

కూర్పు... రెంటాల జయదేవ

నవ జీవనవేదం

చైతన్య కాంతి!

కాళిదాసు రచించిన 'శ్యామలా దండకం' అర్థాన్ని జీవితానికి ఉపయోగపడే విధంగా చెప్పుకుంటున్నాం. ఇప్పుడు మరొక పంక్తి అర్థం తెలుసుకుందాం.

దివ్యరత్నోర్మికాదీధితిస్తోమ సంధ్యాయమానాంగోళీలపల్లవోద్య న్నఖేందుప్రభామండలే సన్ను తాఖండలే చిత్ప్రభామండలే ప్రోల్లసత్కుండలే!

అమ్మ వారి చేతులు పద్మాల్లా ఉంటే అందులో వేళ్లు, గోళ్లు సంధ్యారాగపు కాంతులతో ప్రకాశిస్తున్నాయి. గోళ్లు చిగురాకుల్లా ఉన్నాయి. 'న్నఖేందుప్రభామండలే'... అంటే ఆ గోళ్ల నుంచి చంద్రకాంతులు వెలువడుతున్నాయి. 'సన్ను తాఖండలే'.. అంటే ఇంద్రాది దేవతలు సైతం ఆమెను సన్నుతి చేస్తారు. దేవతలకు, మనుషులకు, రాక్షసులకు, ప్రార్థించిన వారందరికీ సకల శుభాలు కలిగించేది, భయాన్ని పోగొట్టేది అమ్మవారే! అందుకే అమ్మవారు అభయహస్తం, వరదహస్తంతో ఉంటారు. 'చిత్ప్రభామండలే'... అంటే చిత్ ప్రభ... సృష్టికి మూలమైనటువంటి పదార్థం. అమ్మవారు చైతన్య కాంతిని, చైతన్య ప్రభను భూమండలమంతటా ప్రసరింపచేస్తున్నారు. 'ప్రోల్లసత్కుండలే'... అంటే ఆ కాంతి ఎక్కడి నుంచి వస్తుందంటే అమ్మవారు ధరించిన కుండలాల నుంచి వస్తోంది. అమ్మవారి కుండలాలు సామాన్యమైనవి కావు. ఒకటి తపన మండలం, మరొకటి ఉడుప మండలం. తపన మండలం అంటే సూర్యమండలం. ఉడుప మండలం అంటే చంద్రమండలం. లోకాన్ని ప్రకాశింపచేసేది సూర్యచంద్రులే కదా!



● డా. గరికిపాటి నరసింహారావు

మధుర సంక్రాంతి!



విశేషం

సంక్రాంతి.. తెలుగు వారి పెద్ద పండుగ... పుడమికీ, ప్రకృతికీ, గోసంతతికీ, సమాజంలో మనకు చేదోడుగా ఉన్న వారికీ... కృతజ్ఞతలు చెప్పుకొనే అవకాశాన్ని కలిగించే పర్వం... భోగి మొదలు ముక్కనుమ వరకూ... వాడవాడలా ఆనందోత్సాహాలతో నిర్వహించుకొనే ఈ వేడుక... మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దం!

భూమిని తల్లిగా ఆరాధించే తత్త్వం భారతీయులది. దీన్ని అనాదిగా పాటిస్తున్నారు. ఈ భావన సదా ఉన్నప్పుడు జాతి జాతిగా నిలుస్తుంది, నడుస్తుంది. ఈ భావ జగృతికి ప్రతీకలు పండుగలు. వీటిలో అతి ముఖ్యమైనది మకర సంక్రాంతి. సంక్రాంతి మధురిమలు ఒక మాసం ముందు నుంచే... అంటే ధనుర్మాసం ప్రవేశించగానే ప్రారంభం అవుతాయి.

ఖగోళశాస్త్ర జ్ఞానం కలిగిన మన పూర్వులు ప్రకృతిలో సంభవిస్తున్న మార్పులను గుర్తించి, వాటికి సంకేతంగా ప్రతి సౌరమాసంలో ఒక సంక్రాంతిని గుర్తించారు. సూర్యుడి చుట్టూ భూమి తిరగడం వల్ల ప్రతి రాశిలోనూ సూర్యుడు ఒక మాసం ఉంటాడు. భూమి నుంచి చూస్తున్నప్పుడు ప్రతి రోజూ ఒక నక్షత్ర సమూహం సూర్యోదయంతో సమానంగా ఉదయిస్తుంది. ఏ నక్షత్ర సమూహంతో ఉదయిస్తుందో, ఆ సమూహానికి సంబంధించిన రాశిలో ఆ మాసమంతా సూర్యుడు ఉంటాడు. సూర్య గమనాన్ని బట్టి రాశులను నిర్ణయించారు. అలా మేషాది పన్నెండు రాశులున్నాయి. ఆ మాసాల పేరుతో సంక్రాంతులు నిర్ణయించారు. వీటిలో మేష, కర్కాట, తుల, మకర సంక్రాంతులు ప్రధానమైనవనీ, ఆ నాలుగిటిలో ముఖ్యమైనది కర్కాటక సంక్రాంతి కాగా, అతి ముఖ్యమైనది మకర సంక్రాంతి అనీ పేర్కొన్నారు. కారణం ఏమిటంటే, సంక్రమణం ఉత్తరార్ధగోళంలో ఉన్నవారికి- భారతీయులకూ, వారి సంస్కృతిని పాటిస్తున్న వారందరికీ వెలుగుల పండుగ. కర్కాటక సంక్రమణం కూడా పండుగే. కానీ భారతదేశం దక్షిణార్ధగోళంలో లేనందున పితృకర్మలు, జపధ్యానాదులతో సరిపుచ్చుకుంటారు కానీ, పండుగగా జరుపుకోవడంలో ప్రాముఖ్యత ఇవ్వలేదు. ప్రకృతిలో సంభవించే ఈ విచిత్రాల గురించి మన ఋషులకు ముందే తెలుసు. వాటిని 'సూర్య సిద్ధాంత గ్రంథం'లో నిబద్ధం చేశారు. రెండువేల ఏళ్ళకు పూర్వం వరాహమిహురుడు, పదహారువందల ఏళ్ళ క్రితం భాస్కరాచార్యుడు సంక్రాంతుల (సంక్రమణం) ద్వారా ఇలపై వెలిగే వెలుగు, చీకట్ల గురించి వివరించారు. ఇలా వెలుగులకు ప్రతీక అయిన మకర సంక్రాంతి ఎంతో ప్రత్యేకత కలిగినది. ఇది భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలనూ, ఆచార వ్యవహారాలనూ తెలియజేస్తుంది. మకర సంక్రాంతికి స్పష్టమైన సామాజిక ప్రయోజనాలున్నాయి.

సూర్యుడు ధనూరాశిలోకి సంక్రమణం చేసి, ఒక మాసం ఉండి, ఆ తరువాత మకరరాశిలోకి ప్రవేశించేవరకూ- సౌరమానాన్ని అనుసరించి అది ధనుర్మాసం. ఇది చాంద్రమానం ప్రకారం మార్గశిర, పుష్య మాసాల మధ్య ఉంటుంది. ఈ మాసం మకర సంక్రాంతికి శోభను చేకూర్చే మాసం. ప్రకృతి మాతను మన ఆరాధించడం సంప్రదాయం. పంచభూతాలు మానవుల మనుగడకు ఆధారాలు. పంచభూతాలలో గాలి, నీరు, ఆహారం ప్రాథమిక అవసరాలు, వాటిని ప్రసాదిస్తున్న పుడమితల్లి, ప్రకృతిమాత మనకు అస్థిత్వాన్ని కలిగిస్తున్నాయి. కన్నతల్లిలా పెంచి, పోషిస్తున్నాయి. భూమి అంటే కేవలం రాళ్ళు, మట్టి కాదు. కన్నతల్లిని మాంసం, మజ్జ, రక్తంతో కూడుకున్న అస్థిపంజరంగా భావించలేం కదా! అందువల్ల కన్న తల్లిని ప్రేమించినట్టే, పృథివిని ప్రేమించాలి. అందుకే 'మాతా భూమిః పుత్రోహం పృథివ్యాః' అన్నారు.

దైవీశక్తుల విజయానికి సంకేతం భోగి!

ధనుస్సంక్రాంతితో మొదలయ్యే ధనుర్మాసం పరమ పుణ్యప్రదమైనది. నాడు ద్వాపర యుగంలో కాత్యాయినీ వ్రతాన్ని గోపికలు ఆచరించి, కృష్ణుణ్ణి భర్తగా







పొందినట్టు... ఈ యుగంలో గోదాదేవి మార్గళి వ్రతం ఆచరించి, శ్రీరంగనాథుని సన్నిధికి చేరింది. ఈ మాసంలో మహిళలు... ముఖ్యంగా పెళ్ళికాని పిల్లలు తెల్లవారుజామున లేచి, ఇళ్ళ ముందు ఆవుపేడతో అలికి, రంగవల్లులు దిద్ది, గొబ్బెమ్మలు పెడతారు. వాటిని గుమ్మడి, చేమంతి పూలతో అలంకరించి, పాటలు పాడుతూ, వలయాకారంలో తిరుగుతారు.

ధనుర్మాసం చివరి రోజును భోగి పండుగగా పేర్కొంటారు. ఆ రోజు భోగి మంటలు వేసి, వాటిలో గొబ్బెమ్మలను వేస్తారు. ఇంట్లో పనికిరాని వస్తువులు అలక్ష్మికి ప్రతీకగా అంటారు. వాటిని కూడా మంటలో పడేస్తారు. అసుర శక్తులను మంటల్లో కాల్చేసే... దైవీశక్తుల విజయానికి సంకేతంగా దీన్ని భావిస్తారు. ఆ రోజు తెల్లవారుజామునే అభ్యంగన స్నానం చేసి, నూతన వస్త్రాలు ధరించి, ఇష్టదైవాన్ని పూజిస్తారు. సాయంకాలం పేరంటం చేసి, చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోస్తారు. శ్రీరంగనాథుణ్ణి గోదాదేవి భర్తగా పొందిన రోజు ఇది. అంతటి భోగభాగ్యాలు అబ్బిన రోజు కనుక సామాన్యులకు కూడా లభిస్తాయన్న నమ్మకంతో ఈ రోజు 'భోగి'గా ప్రసిద్ధి చెందింది.

పెద్ద(ల) పండుగ సంక్రాంతి!

సంక్రాంతి మూడు రోజుల ముచ్చటైన పండుగ. మొదటి రోజు భోగి కాగా, రెండవ రోజు మకర సంక్రాంతి. ధనూరాశి నుంచి మకరరాశిలోకి సూర్యుడు ప్రవేశించే పర్వదినం. ఈ రోజు అభ్యంగన స్నానం ఆచరించి, నువ్వులు, బెల్లం, గుమ్మడికాయ తదితరాలు విధిగా దానం చెయ్యాలనీ, పుణ్యస్త్రీలు పసుపు, కుంకుమ, ఫల, పుష్ప, తాంబూలాదులను ముత్తైదువులకు దానం ఇస్తే ఐదవతనం వృద్ధి చెందుతుందనీ పెద్దల మాట. సంక్రాంతి నాడు పితరులకు స్వర్గ ప్రాప్తి కలిగించడానికి తర్పణాలూ, శ్రాద్ధ కర్మలూ నిర్వహించాలని, శివుడికి నేతితో అభిషేకం చెయ్యాలనీ, ఈ విధివిధానాలు పాటిస్తే విశేష ఫలితాలు లభిస్తాయనీ శాస్త్రాలు సూచిస్తున్నాయి. వీటితోటు ఊరూవాడా ఆనందాల సందోహంతో, తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడే మకర సంక్రాంతి- పెద్ద(ల) పండుగగా ప్రసిద్ధి పొందింది.

పశుసంతతికి కృతజ్ఞతాపర్వం కనుమ!

మూడు రోజుల సంక్రాంతి పండుగల్లో చివరిది కనుమ. ఇది పూర్తిగా రైతులకు సంబంధించినది. తమకు సంవత్సరమంతా వ్యవసాయంలో సహాయపడిన పశుసంతతికి కృతజ్ఞతలు తెలపడానికి రైతులు నిర్వహించే పండుగ. ఈ రోజున పశువుల కొట్టాలను శుభ్రం చేసి, అలికి, ముగ్గులు పెట్టి, మామిడి తోరణాలు కడతారు. పశువులను కడిగి, వాటికి పసుపునూ, కుంకాన్నీ అద్ది, కొమ్ములకు రంగులూ, మెడలో గంటలూ, కాళ్ళకు గజ్జెలూ అలంకరించి, కడుపారా దాణా పెడతారు. కొత్త బియ్యంతో పొంగలి వండి, వాటికి నివేదన చేస్తారు. కొత్త బెల్లాన్ని పొంగలిలో కలిపి, వాటికి నివేదన చేస్తారు. పొంగలిని తమ వ్యవసాయ క్షేత్రాల్లో చల్లుతారు. దీన్నే 'పొలి చల్లడం' అంటారు. భూతప్రేతాల వంటి దుష్టశక్తులు పంటలను పాడు చెయ్యకుండా దిష్టి తియ్యడంగా దీన్ని భావిస్తారు. వ్యవసాయం జీవనాధారమైన ఈ దేశంలో గోజాతిని మాతృదేవతగా ఆరాధించడం సంస్కృతిలో భాగం. అలా గోమాతలనూ, వాటి సంతానాన్నీ ఆరాధించి, కృతజ్ఞతలు తెలపడమే కనుమ నాటి విశేషం.


కానుకల వేడుక ముక్కనుమ!

కొన్ని ప్రాంతాల్లో ఆ మరుసటి రోజును ముక్కనుమగా పాటిస్తారు. ఆ రోజున, గ్రామాలను నమ్ముకని జీవిక సాగిస్తున్న జానపద కళాకారులకు సంవత్సర సాయంగా ధనధాన్యాదులనూ, వస్త్రాలనూ శక్త్యానుసారం కానుకలుగా ఇస్తారు. గుడిలోని అర్చకునికీ, పాఠశాలలోని ఉపాధ్యాయులకూ, పాలేర్లకూ, పనివారికీ కూడా వస్త్ర, ధన, ధాన్యాదులను కానుకగా అందిస్తారు. ఇంటికి వచ్చిన చుట్టపక్కాలకు విందు చేసి, కానుకలు ఇచ్చి, వీడ్కోలు పలుకుతారు.

● ఎ. సీతారామారావు

దైవమార్గం

సముద్రమే గురువు!



ప్రపంచంలో దాదాపు ప్రతి మత గ్రంథాల్లో, వైజ్ఞానిక గ్రంథాల్లో సముద్రానికి ఒక ప్రత్యేక స్థానం ఎప్పుడూ ఉంది. వ్యక్తి పరిపూర్ణత్వాన్ని బుద్ధుడు సముద్రంతో పోల్చి చెప్పాడు. ఒకసారి బుద్ధుడు శ్రావస్థిలో, విశాఖ మాత నిర్మించిన పూర్వారామంలో ఉన్నాడు. అప్పుడు మహా మౌద్గల్యాయనుడితో ఆయన మాట్లాడుతూ "భిక్షూ! సముద్రానికి ఎనిమిది అద్భుత గుణాలు ఉన్నాయి. అవి మనమూ అలవరచుకోవాలి" అని చెప్పాడు.

"భగవాన్! సెలవియ్యండి!" అని అడిగాడు మౌద్గల్యాయనుడు.

● "**ఒకటి:** సముద్రం ఒకేసారి లోతుగా ఉండదు. దాని లోతు క్రమేపీ పెరుగుతుంది. నా ధర్మం కూడా ఒకేసారి జ్ఞానాన్ని కలిగించదు. క్రమంగా అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానం లోతులను చూస్తుంది. ప్రతి మనిషీ ఇలాగే జ్ఞానాన్ని పొందాలి. ● **రెండు:** సముద్రం స్థిరమైనది. అది ఎప్పుడూ చెలియలికట్ట దాటదు. మనిషి కూడా అలాంటి స్థిరచిత్తాన్ని పెంపొందించుకోవాలి. నా ధర్మం అలాంటి చిత్తాన్ని నిర్మిస్తుంది. ● **మూడు:** చనిపోయిన వాటినీ, కుళ్ళిపోయిన శవాలనూ సముద్రం తనలో అట్టిపెట్టుకోదు. ఒడ్డుకు నెట్టేస్తుంది. మనం కూడా మనలోని చెడునూ, దురాశల్నీ బయటకు నెట్టెయ్యాలి. నా ధర్మం అలా తీర్చిదిద్దుతుంది. ● **నాలుగు:** నదులన్నీ సముద్రాన్ని చేరాక... తమ ఉనికినీ, ప్రత్యేకతల్నీ కోల్పోతాయి. అలాగే, అన్ని ప్రాంతాల వారూ, జాతుల వారూ, కులాల వారూ ఆ భేద భావాల్ని వదిలించుకోవాలి. నా ధర్మంలోకి వచ్చాక అవన్నీ దానిలో లీనమైపోయాయి. ● **అయిదు:** ఎన్ని నదులు కలిసినా, ఎంత వర్షం కురిసినా సముద్రం పెరగదు. అలాగే నా ధర్మంలో ప్రజ్ఞను పొందాక, ఎందరు నిర్వాణం పొందినా అది నిండిపోదు. నా ధర్మం అలాంటి ప్రజ్ఞను అందిస్తుంది. ● **ఆరు:** సముద్రానిది ఎక్కడైనా, ఎప్పుడైనా ఒకే రుచి. అలాగే మనం కూడా కుశలభావాలు కలిగిన ధర్మ రుచినే కలిగి ఉండాలి. నా ధర్మం అలాంటి రుచిని అందిస్తుంది. ● **ఏడు:** సముద్రం రత్నాలకూ, పగడాలకూ, మణులకూ, శంఖాలకూ నిలయం. అలాగే మనం అంతటి విలువైన గుణాలను నిలుపుకోవాలి. నా ధర్మంలోని నాలుగు ఆర్య సత్యాలు- పంచశీల, అష్టాంగమార్గం, పంచబలాలు- అలాంటి రత్నాలను మనలో నిక్షిప్తం చేస్తాయి. ● **ఎనిమిది:** సముద్రం అనేక అల్పజీవులకూ, మధ్యమ జీవులకూ, తిమింగలాలవంటి మహా ప్రాణులకూ ఆవాసం. అలాగే మనం కూడా ధర్మ మార్గంలో అనేక దశలు దాటి, చివరకు పరిపూర్ణులవుతాం. సముద్రానికి దాపరికం లేదు. దాచిపెట్టే బుద్ధిగలవాడు మళ్ళీ మళ్ళీ తప్పులు చేస్తూనే ఉంటాడు. దాపరికం లేని వాడు తప్పులు తెలుసుకొని, దిద్దుకుంటాడు. తిరిగి తప్పు చేయడు. ఇదే మనం సముద్రం నుంచి నేర్చుకోవాల్సింది!" అని చెప్పాడు. ఆ ప్రబోధం విన్న మౌద్గల్యాయనుడితో పాటు భిక్షు సంఘం, జన సమూహం బుద్ధునికి ప్రణమిల్లారు.

● బొర్రా గోవర్ధన్

డైలీ సుడోకు - 422

7			5	8			4	
8			1					
	6			7	4			
	4					7		
		8	4		1	9		
		2					5	
			9	1			8	
					5			6
	2			3	7			4

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 421 సమాధానం

5	8	1	6	9	7	3	4	2
9	4	3	1	5	2	8	7	6
7	2	6	3	8	4	5	1	9
2	3	9	8	1	5	7	6	4
8	1	4	7	6	3	9	2	5
6	5	7	4	2	9	1	3	8
4	9	5	2	7	1	6	8	3
1	6	2	9	3	8	4	5	7
3	7	8	5	4	6	2	9	1

సందేశం



ఆ ఒక్క గుణం చాలు!

మనిషిలోని మనసుకూ, అతని నోటికీ మధ్య సమన్వయం, పొంతన ఉన్నప్పుడే మనిషి చెప్పే మాటా, అతను చేసే ప్రతి పనీ సజావుగా ఉంటాయి. దీనినే 'సత్యం' లేదా 'సచ్ఛీలత' అంటారు. సత్యం చెప్పని వాడి హృదయం సకల రుగ్మతలకూ పుట్టినిల్లుగా మారుతుంది. సత్యం పలికే వ్యక్తికి ప్రతి మంచి పనీ సులభసాధ్యం అవుతుంది. అతను ప్రతి కఠినమైన దశనూ అలవోకగా అధిగమిస్తాడు.

దైవ ప్రవక్త వద్దకు ఒక వ్యక్తి వచ్చి "దైవ ప్రవక్తా! నాలో నాలుగు దుర్గుణాలున్నాయి. నేను వ్యభిచారం చేస్తాను, దొంగతనం చేస్తాను. సారాయి తాగుతాను. అబద్ధం చెబుతాను. నన్ను మీరు ఆజ్ఞాపిస్తే, వీటిలో ఏ ఒక్కదాన్నయినా పరిత్యజించగలను!" అని విన్నవించుకున్నాడు.

అప్పుడు ప్రవక్త "అబద్ధం చెప్పడం మానుకో!' అని బోధించారు. దానికి అతను అంగీకరిస్తూ, 'ఈ క్షణం నుంచి అబద్ధం చెప్ప'నని ప్రమాణం చేశాడు.

ఆ రోజు సాయంత్రం కాగానే అతని మనసు సారాయి వైపు లాగింది. ముందు సారాయి తాగి, ఆ తరువాత వ్యభిచారం చేయాలనుకున్నాడు. కానీ 'తెల్లవారాక దైవ ప్రవక్త అడిగితే ఏం చెప్పను? నిజం చెబితే సారాయి తాగినందుకూ, వ్యభిచారం చేనందుకూ శిక్ష పడుతుంది. అబద్ధం చెబితే ప్రమాణాన్ని భంగం చేసినట్టు అవుతుంది!' అని ఆలోచించుకుంటూ గడిపాడు.

రాత్రి బాగా చీకటి పడి తరువాత దొంగతనం చేయడానికి బయలుదేరబోయాడు. కానీ, 'రేపు ప్రవక్త అడిగితే ఏమని చెప్పను?' అనే ఆలోచన వచ్చింది. 'రాత్రి దొంగతనం చేశానని అంటే తన చేతిని నరికేస్తారు. లేదని చెబితే వాగ్దానభంగానికి పాల్పడివాడిని అవుతాను' అనుకున్నాడు. దాంతో అతను ఆ మూడిటికీ దూరంగా తనను తాను కట్టి పడేసుకున్నాడు. తెల్లవారాక అతను పరిగెత్తుకుంటూ ప్రవక్త సన్నిధికి వచ్చాడు.

"దైవ ప్రవక్తా! అబద్ధం చెప్పకూడదన్న దృఢ సంకల్పం మూలంగా నాలోని నాలుగు దుర్గుణాలూ దూరం అయ్యాయి" అని చెప్పాడు. ఇది విని దైవ ప్రవక్త చాలా సంతోషపడ్డారు.

సత్యం చెప్పే గుణం మనిషిని ఎన్నో చెడుల నుంచి దూరంగా ఉంచుతుంది. సత్యవంతుడైనవాడు ప్రతి చెడు నుంచీ దూరంగా, పవిత్రంగా ఉండడానికి తప్పకుండా ప్రయత్నిస్తాడు, అంతేకాదు, అతను రుజువర్తనుడై ఉంటాడు. ముక్కుసూటిగా వ్యవహరిస్తాడు. చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటాడు. ఒడంబడికలకు కట్టుబడి ఉంటాడు. ధైర్యంగా ఉంటాడు. అతని మనసు నిర్మలంగా ఉంటుంది. అతనిలో ప్రదర్శనాబుద్ధి ఉండదు. అతని ఆంతర్యంలో కపటత్వం ఉండదు. ముందు ఒక విధంగా, వెనుక ఒక ఒక విధంగా ఉండడం, ఉన్నట్టు నటించడం అతనికి చేతకాదు. అందరూ నమ్మదగిన నేస్తంగా ఉంటాడు. అతని మాటల మీదా, చేతల మీదా జనులకు నమ్మకం ఉంటుంది. ఎందుకంటే, అతని మాటలకూ, చేతలకూ మధ్య వైరుధ్యం ఉండదు. చెప్పిన దానినే చేసి చూపిస్తాడు. సత్యం, సచ్ఛీలత ఎన్నో సుగుణాలకు అసలు సిసలైన ప్రాతిపదికగా ఖరారవుతుంది.

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చారు:

"అల్లాహ్ కన్నా సత్యవంతుడు ఎవడుంటాడు?" (అన్‌నిసా: 87)

"ఎవరైతే సత్యాన్ని తీసుకువచ్చారో, మరెవరైతే సత్యాన్ని నిజమని ధ్రువీకరించారో - అలాంటి వారే భయభక్తులు కలవారు." (అజ్ జుమర్ : 33)

"విశ్వాసులారా! దైవానికి భయపడండి. సత్యవంతులకు తోడుగా ఉండండి." (అత్ తౌబా : 118)


● మహమ్మద్ వహీదుద్దీన్

ధర్మపథం

దేవుడు మురిసిపోవాలి!


యేసు ప్రభువుది లోకంతో పూర్తిగా పెనవేసుకుపోయిన జీవితమే. కానీ లోకంతో రాజీపడిన జీవితం మాత్రం కాదు! పేదరికాన్నీ, సామాన్యుడి ఈతి బాధల్నీ ఆయన సంపూర్ణంగా అర్థం చేసుకున్నాడు, వాటిలో భాగమై వారిలో ఒకడుగా జీవించాడు. నీళ్లలోనే ఉన్నా, తడవని తామరపూవులా... లోకంతో మమేకమైనా, లోకంలోని పాపం మాత్రం ఆయనకు అంటలేదు. ఆయన తన చిరునామాను లోకంలోని అభాగ్యుల్లోనే వెతుక్కున్నా, లోకం పోకడలతో నిండిన పాపపు జీవితం తనకు అంటనంత దూరంగా జీవించాడు. అదే ఆయన విజయం. విశ్వాసులు కూడా క్రీస్తు సాంగత్యంలో రాను రానూ దేవుని సారూప్యంలోకి ఎదగాలన్నది ఆయన అభీష్టం. దిన దినమూ విశ్వాసి మాట, నడక, స్వభావం... అంతా తనను పోలినదిగా మారడం కోసం- దేవుడు వారిని తన సంకల్పంలో ముందే ఏర్పరచుకొని, వారిని లోకం నుండి వేరుపరచి పిలుచుకున్నాడని అపొస్తలుడైన పౌలు నిర్వచించాడు (రోమా 8:29). 'అంతా నా పోలికే!' అంటూ మన పిల్లల్ని చూసుకొని మనం మురిసిపోయినట్టే, దేవుడు కూడా మనల్ని చూసి 'ఫలానా విశ్వాసి నా పోలిక!' అని మురిసిపోయేలా మన జీవితాలుండాలు ఉండాలి. ఇదే విశ్వాసి జీవిత అంతిమ లక్ష్యంగా ఉండాలి. ప్రతి విశ్వాసికీ దేవుడు ఒక జీవిత లక్ష్యాన్ని నిర్దేశించాడు. ఆ లక్ష్యం కోసం జీవించే క్రమంలోనే క్రీస్తు సారూప్యం విశ్వాసిలో ఏర్పడుతుంది. లోకంలోనే ఉన్నా, లోకం పోకడలకు భిన్నంగా జీవించడం ద్వారా యేసుక్రీస్తు తన తండ్రి పట్ల సంపూర్ణ విధేయత చూపించాడు. అది ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి మాత్రమే కాదు, దేవుడు తనకు అప్పగించిన పనిని నెరవేర్చడంలో భాగంగానే ఆయన అలా జీవించాడు. విశ్వాసిలో కూడా అలాంటి దైవ సారూప్యత, దైవిక స్వభావ సంపూర్ణత ఏర్పడాలి.

● సుశీల్ సందేశ్





SMT. D.PARVATHI PRESENTS
DVV ENTERTAINMENT
MEGA POWERSTAR
A BOYAPATI SREENU FILM
సంక్రాంతి శుభాకాంక్షలతో
ప్రపంచవ్యాప్తంగా
నేడే విడుదల
వినయ విధేయ రామ
DANAYYA DVV BOYAPATI SREENU
DEVI SRI PRASAD
M. RATHNAM RISHI PUNJABI - ARTHUR A. WILSON KOTAGIRI VENKATESWARA RAO
A.S. PRAKASH KANAL KANNAN V.Y. PRAVEEN KUMAR
#VVR /ALWAYSRAMCHARAN /DVVMOVIES


DIL RAJU PRESENTS
SRI VENKATESWARA CREATIONS
'DIL' RAJU PRODUCTION
సంక్రాంతి కానుకగా
రేపే
విడుదల
F2
FUN & FRUSTRATION
సంక్రాంతి అల్లుళ్ళు
SHIRISH - LAXMAN
ANIL RAVIPUDI
DEVI SRI PRASAD
HARSHITH REDDY
SAMEER REDDY
AS PRAKASH
TAMMIRAJU
VENKAT
BANDI RATNA KUMAR
S KRISHNA
U/A


"విక్టరీని తన ఇంటిపేరుగా మార్చుకొన్న
వీరమాచనేని శ్రీ మధుసూదన రావు గారి 7వ వర్ధంతి
సామాజిక అవగాహన,సాంఘిక బాధ్యత ఎరిగి,
నిబద్ధతతో తెలుగు చిత్ర సీమ గౌరవ- ప్రతిష్టలను
ఇనుమడింప చేసిన దర్శక మేధావి.
ఎన్ని మెట్లెక్కినా క్రిందిమెట్టే
ఆధారమని ఎరిగినవారు.
" కళ కళ కోసం కాదు, ప్రజల కోసం...
సినిమాకు కావాల్సింది రంగులు- హంగులు కాదు,
సామాజిక దృక్పథం, వాస్తవికత, కళాత్మక దృష్టి " అని
ఆయన సినిమాలు రుజువు చేశాయి...
దక్షిణ భారత దేశంలోనే మధుసూదనరావు గారి ఆశయాలతో,
స్ఫూర్తితో 36 సం: రాల క్రితం నెలకొన్న ఏకైక సంస్థ
మధు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్. ఇక్కడ శిక్షణ పొందిన వారు
ఆరితేరిన కళాయోధులు... ఆత్మవిశ్వాసమే వారి ఆయుధం
14.06.1923 - 11.01.2012
విక్టరీ మధుసూదన రావు
MADHU FILM & TV INSTITUTE
mfti
Cont: 8885030807
కుటుంబ సభ్యులు
www.madhufilmandtvinstitute.com


నా పోరాటానికి స్ఫూర్తిగా ఇంతటి ఘన విజయాన్నందించిన యువ మహిళా ప్రేక్షకులకి నా పాదాభివందనాలు
... అశోక్ వల్లభనేని
SUN PICTURES
కళానిధి మారన్ సమర్పించు
సూపర్ హిట్
సూపర్ స్టార్ రజినీకాంత్
పేట
అశోక్ వల్లభనేని - కార్తిక్ సుబ్బరాజ్ చిత్రం - అనిరుధ్ సంగీతం


NBK FILMS LLP
వారాహి చలన చిత్రం
VIBRI
అఖండ విజయం
అందరి విజయం
NTR
కథానాయకుడు
క్రిష్ జాగర్లమూడి నందమూరి బాలకృష్ణ


MYTHRI MOVIE MAKERS
HAPPY BIRTHDAY
TO OUR DIRECTOR
SUKUMAR
#MAHESH26

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం-7
(చట్టం-30/2013 లోని సెక్షన్ 19(1) లోని సబ్ రూల్ - 1 రూల్ 25 ప్రకారం)
మరియు
(చట్టం నెం. 21 ఆఫ్ 2017 తెలంగాణ ప్రభుత్వం గెజిట్ పబ్లికేషన్ నెం.22 తే.17-05-2017 ప్రకారం)
కలెక్టర్, సంయుక్త కలెక్టర్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
రూఢీ ప్రకటన
బి1/8105/2017 తే. 27-12-2018
ఫైల్ నెం.ఎఫ్/320/2017 ఆర్ & ఆర్ తే: 18-12-2018
[illegible]
మండలం: [illegible] గ్రామం: [illegible]

		యజమాని పేరు	తండ్రి / భర్త పేరు	సర్వే నెం.	భూమి విస్తీర్ణం వివరములు ఎ.సెం.లలో	ఇతర కట్టడములు/ చెట్లు వివరములు	
1	[illegible]	[illegible]	[illegible]	[illegible]	35.70 / 13.32 / గుడిసె 28.12	[illegible]	
2	2	[illegible]	[illegible]	[illegible]	17.15	[illegible]	
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

[illegible]
DIPR No.850/LA/PP/2018-19

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
రెవెన్యూ విభాగము
జిల్లా కలెక్టర్, మంచిర్యాల
ఫారం-VI, (ప్రాథమిక నోటిఫికేషన్)
నెం. బి2/1565/2017 తేది 22.12.2018
[illegible]

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

[illegible]
DIPR RO No. 862/LA/PP/2018-19

పది వేల కోట్ల పంచాయతీ!

ఈసారి ఎన్నికల్లో భారీగా ఖర్చు.. ప్రతిష్ఠగా తీసుకుంటున్న అభ్యర్థులు.. అయితే ఏకగ్రీవం..లేదంటే పోటీకి సై

- 5 నుంచి 50 లక్షలపైనే వ్యయం
- ఉప సర్పంచ్ పదవికీ పోటాపోటీ

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికలను ఆశావహులు సవాల్‌గా తీసుకుంటున్నారు. రిజర్వుడు స్థానాల్లోనూ కొన్నిచోట్ల పోటీ తీవ్రంగానే ఉంది. పంచాయతీ స్థాయిని బట్టి 5 లక్షల నుంచి కోటి వరకూ ఖర్చు చేసే పరిస్థితి నెలకొంది. దీంతో, మూడు విడతల పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు చేసే వ్యయం రూ.10 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా. రాష్ట్రంలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తికాగా.. రెండో విడత ప్రారంభమైంది. ఇప్పటికే కొన్నిచోట్ల వేలం జరగ్గా, మరికొన్నిచోట్ల చర్చలు సాగుతున్నాయి. ఇవి సఫలం కాకపోతే, పోటీలో నిలిచి ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధపడుతున్నారు. తొలుత ఏకగ్రీవంగా సర్పంచ్ పదవి కట్టబెట్టేందుకు రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకూ ఇవ్వడానికి సిద్ధపడుతున్నారు. ఏకగ్రీవం కాకపోతే..అంతకు మించి ఖర్చు చేయడానికి కూడా వెనకాడడం లేదు. అతి చిన్న పంచాయతీ అయినా రూ.5 లక్షలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఇక, 5వేల జనా భా దాటిన పంచాయతీలైతే రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు, భారీగా ఆదాయమున్న పంచాయతీల్లో అంతకు మించి ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల సంఘం విధించిన వ్యయ పరిమితికి కనీసం ఐదు నుంచి పది రెట్లకుపైగా ఖర్చు చేయక తప్పని పరిస్థితి నెలకొందని ఆశావహులు చెబుతున్నారు.



ఉప సర్పంచ్ కోసం..

పంచాయతీలో ఉప సర్పంచ్ పదవి అత్యంత కీలకం. సర్పంచ్‌తోపాటు ఉప సర్పంచ్‌కు కూడా చెక్ పవర్ ఉంటుంది. సర్పంచ్ పదవిని ప్రత్యక్ష పద్ధతిలో, ఉప సర్పంచ్ పదవిని పరోక్ష పద్ధతిలో ఎన్నుకుంటారు. దాంతో, సర్పంచ్ పదవికి రిజర్వేషన్ అనుకూలించాలి. కానీ, ఉప సర్పంచ్ పదవికి ఇది లేదు. దాంతో, సర్పంచ్ పదవికి రిజర్వేషన్ అనుకూలించని వారు ఉప సర్పంచ్ రేసులో ఉంటూ వార్డులకు పోటీ చేస్తున్నారు. తమకు మద్దతు ఇచ్చే వారికి అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తున్నారు. ముఖ్యంగా, రిజర్వుడు పంచాయతీల్లో జనరల్ అభ్యర్థులు ఉప సర్పంచ్ పదవికి తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఒకవేళ, సర్పంచ్‌ను సస్పెండ్ చేసినా, తొలగించినా అనివార్యంగా ఉప సర్పంచ్‌కే బాధ్యతలు ఇస్తారు. దీంతో, లక్ష నుంచి 10 లక్షల వరకు ఖర్చు చేసేందుకు సిద్ధపడుతున్నారు.

పార్టీల మద్దతుతో.. వర్గాలుగా!

పంచాయతీ ఎన్నికలు పార్టీరహితంగా జరుగుతున్నా.. పరోక్షంగా పార్టీలు తమ వారితో ప్యానల్‌ను ఏర్పాటు చేసి అభ్యర్థులను పోటీలో నిలుపుతున్నాయి. కొన్నిచోట్ల ఒకే పార్టీ నుంచి ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో సంబంధిత పార్టీకి చెందిన అగ్రనాయకత్వం ఎవరికీ బాహాటంగా మద్దతు ప్రకటించలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇలాంటి చోట్ల ఒకే పార్టీకి చెందిన వేర్వేరు వర్గాలు, గ్రూపులుగా తమ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో, వీరు ప్రత్యర్థి పార్టీల ప్యానల్‌తోపాటు సొంత పార్టీలోని మరో వర్గం ప్యానల్‌ను ఢీకొట్టాల్సిన పరిస్థితి.


వీరేశం

ఏసీబీ వలలో పరిశ్రమల అధికారి

మహబూబాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వేముల వీరేశం రూ.10 వేలు లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. జిల్లాలోని పెద్దవంగర మండలం టీక్యాతండాకు చెందిన రైతు దారవత్ భగ్నాకు వరి కోత మిషన్(హార్వేస్టర్) సబ్సిడీ మంజూరు చేయటానికి లంచం డిమాండ్ చేశారు. ఈ మేరకు డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నట్టు ఏసీబీ డీఎస్పీ కె.భద్రయ్య తెలిపారు.

THE TELANGANA STATE DAIRY DEVELOPMENT COOPERATIVE FEDERATION LTD., LALAPET:: HYDERABAD - 500017
Website: tsdairy.telangana.gov.in
Tender Notice No.09,10/EEO/TSDDCFL/2019 Date:10-01-2019
The tenders are invited for the following works. 1.Laying of WBM road from main gate to main road, feed godown and miscellaneous works at MCC Jukal, Narayankhed in Sangareddy District(2nd Call) for tender value Rs.2948165.00 schedule closed on 18-01-2019 by 05.00PM 2.Renovation of Deputy Director office at Mahaboobnagar District for tender value Rs.457422.00 schedule closed on 24-01-2019 by 05.00PM Further detail visit https://tender.telangana.gov.in and further enquiry contact EEO in RO Ph:9391841211 during the office hours.
EXECUTIVE ENGINEER (CIVIL)

భారీగా సర్పంచులకు నామినేషన్లు

- వార్డులకు పరిమితంగానే దాఖలు
- సర్పంచ్‌లకు 27,940, వార్డులకు 97,690

హైదరాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలకు తొలి విడత ఎన్నికలు జరిగే చోట సర్పంచ్ పదవులకు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. వార్డు పదవులకు పరిమితంగానే నామినేషన్లు వచ్చాయి. తొలి విడతలో 4,479 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. 4,479 సర్పంచ్ పదవులకుగాను 27,940 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక 39,822 వార్డు పదవులకుగాను 97,690 నామినేషన్లు వచ్చాయి. సర్పంచ్ పదవులకు సగటున 6.23, వార్డు సభ్యులకు సగటున 2.45 నామినేషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్, వార్డు సభ్యుల పదవులన్నింటికీ కలిపి 1,25,630 నామినేషన్లు వచ్చాయి. మొత్తంగా సగటున ఒక పదవికి ముగ్గురు వంతున నామినేషన్లు వేశారు. వార్డు పదవులతో పోలిస్తే.. సర్పంచ్ పదవులకు పోటీ తీవ్రంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఇందులో నామినేషన్ల పరిశీలనలో తిరస్కరణకు గురయ్యేవి ఉండనున్నాయి. ఈ నెల 13న (ఆదివారం) మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువుంది. ఉపసంహరణల అనంతరం నామినేషన్ల సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉంది. ఈనెల 21న తొలివిడత పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. మరోవైపు.. ఎన్నికల్లో పోలింగ్ బాధ్యతలు చేపట్టిన సిబ్బందితోనే కౌంటింగ్ నిర్వహించాలని జిల్లాల అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రిటర్నింగ్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లోని 25 ఓట్లను ఒక బండిల్‌గా మార్చిన తరువాతనే అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్లను లెక్కించాలని సూచించింది.

రెండో విడతకు నేటినుంచే నామినేషన్లు

రెండో విడత పంచాయతీ ఎన్నికలకు శుక్రవారం నోటిఫికేషన్ జారీ కానుంది. ఆ వెంటనే నామినేషన్‌ల స్వీకరణ చేపడతారు. రాష్ట్రంలోని 172 మండలాల పరిధిలోని 4,137 పంచాయతీల్లో రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి. 4,137సర్పంచ్ పదవులతో పాటు 36620 వార్డు సభ్యుల పదవులకుగాను ఈ నెల 13 సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు.



రెండో విడత షెడ్యూల్

- జనవరి 11 (శుక్రవారం) - నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ ప్రారంభం.. ఉ. 10.30 నుంచి సా.5 గంటల వరకు
- జనవరి 13 (ఆది)-నామినేషన్లకు చివరి రోజు
- జనవరి 14 (సోమ)- నామినేషన్ల పరిశీలన
- జనవరి 15 (మంగళ)-తిరస్కరణపై అప్పీలు
- జనవరి 16 (బుధ)- అప్పీళ్లకు పరిష్కారం
- జనవరి 17 (గురు) - ఉపసంహరణకు తుది గడువు
- జనవరి 25 (శుక్ర) - ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1-00 గంట వరకు పోలింగ్, కౌంటింగ్

ఫారం- సి
నోటిఫికేషన్
(10 ఆ మినహాయింపు ఇచ్చిన చట్టాన్ని సెక్షన్ 11 (క్రింద)
(గెజిట్ రూల్ 6/12)
తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ(భూసేకరణ) శాఖ.
జిల్లా కలెక్టర్ నెం. ఈ/1782/2018 తే. 25-12-2018
[illegible] నెం.5/1114/2018 తే. 19-12-2018
జిల్లా గెజిట్ నం. 105 తే. 25-12-2018
[illegible]

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

[illegible]
DIPR RO No: 858/LA/PP/2018-19

ఎన్నికల ఖర్చు చూపని సర్పంచ్‌లకు ఊరట

- ఎన్నికల సంఘం 'అనర్హత' ఉత్తర్వులపై హైకోర్టు స్టే

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ఖర్చు చూపలేదనే కారణంతో అనర్హత వేటు పడిన సర్పంచ్ అభ్యర్థులకు ఊరట లభించింది. 2013 ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నికల ఖర్చు చూపని అభ్యర్థులపై రాష్ట్ర ఎన్నికల సంఘం అనర్హత వేటు వేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు నిలుపుదల చేసింది. వందకుపైగా దాఖలైన పిటిషన్లను విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. కేశవరావు.. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనల ప్రకారం 45 రోజుల్లో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఇంతకాలం నిద్రావస్థలో ఉండి ఇప్పుడు మేల్కొని ఎలా చర్యలు చేపడతారని ప్రశ్నించారు. "2013 జూలై 23 నుంచి 27 వరకు విడతల వారీగా ఎన్నికలు జరిగాయి. నిబంధనల ప్రకారం 45 రోజుల్లో ఎన్నికల ఖర్చు చూపకపోతే అప్పుడే... అధికారులు చర్యలు తీసుకోవాల్సింది. ఇప్పుడు చర్యలు చేపడతామంటే కుదరదు"అని స్పష్టం చేశారు.

వరంగల్‌లో 'స్వైన్' విహారం !

- 20 రోజుల్లో ఇద్దరు మృతి... మరో ఇద్దరు హైదరాబాద్‌కు తరలింపు

హన్మకొండ అర్బన్, జనవరి 10: వరంగల్ జిల్లాలో స్వైన్‌ఫ్లూ ప్రబలుతోంది. ఈ మహమ్మారికి ఇద్దరు బలయ్యారు. మరో ఇద్దరిని నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. తాజాగా భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండలం మాదన్నపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ బక్కెర రాజీర్ (55) గురువారం ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందగా, వరంగల్ అర్బన్ జిల్లా, కమలాపూర్ మండలానికి చెందిన కురణశ్రీ డిసెంబరు 25న మృతి చెందింది. జయశంకర్ జిల్లా ములుగు మండలం జంగాలపల్లికు చెందిన బండి సదానందం, హన్మకొండ రాయపురకు చెందిన లాయాకత్ అలీలను హైదరాబాద్‌కు తరలించారు.

పోలీసుల అదుపులో మాజీ మావోయిస్టు ప్రకాశ్

- కోర్టులో హాజరుపర్చండి : మానవహక్కుల వేదిక

మహబూబాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాజీ మావోయిస్టు నాయకుడు బత్తుల ప్రకాశ్ అలియాస్ ప్రదీప్‌ను మహబూబాబాద్ జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రకాశ్ ప్రస్తుతం సాధారణ జీవితం గడుపుతూ దళిత, బహుజన ఉద్యమంలో పనిచేస్తున్నాడు. బుధవారం హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని నాగోలు మెట్రోస్టేషన్ వద్ద ఉన్న అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రకాశ్‌కు ఎలాంటి హాని తలపెట్టకుండ కోర్టులో హాజరుపర్చాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బాదావత్ రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు టి.కృష్ణ ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.

శునకానికి దశదిన కర్మ

సత్తుపల్లి రూరల్, జనవరి 10: విశ్వాసంతో తమకు సేవ చేసిన పెంపుడు కుక్కను ఆ కుటుంబసభ్యులు మర్చిపోలేకపోయారు. దాని జ్ఞాపకార్థం దశదిన కర్మ నిర్వహించి, బంధువులకు, గ్రామస్తులకు భోజనాలు పెట్టారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన యం.కోటేశ్వరరావు కుటుంబం 14 ఏళ్లుగా మిన్నీ అనే కుక్కను పెంచుకుంటున్నారు. అది డిసెంబరు 31న కన్ను మూసింది. మిన్నీ మీద అభిమానంతో.. మనుషులకు నిర్వహించినట్లుగానే సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు, దశదిన కర్మ నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన వారందరికీ స్టీలు గ్లాసులను అందజేసి.. మిన్నీపై తమ ప్రేమను చాటుకున్నారు.


శునకానికి నివాళులర్పిస్తున్న దంపతులు

15 లక్షల ప్రోత్సాహం

ప్రకటన కోడ్ ఉల్లంఘనే

- వేలంతో ఏకగ్రీవంపైనా చర్యలు తీసుకోండి
- ఎస్ఈసీని కోరిన ఎన్నికల నిఘా వేదిక
- 'వేలం' వేసిన వారిపై క్రిమినల్ కేసులు.. పట్టుబడుతున్న నగదు

హైదరాబాద్/ఆసిఫాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఏకగ్రీవంగా ఎన్నుకునే పంచాయతీలకు రూ.15 లక్షల ప్రోత్సాహకాన్ని అందిస్తామని ఒక ఎమ్మెల్యే ప్రకటించారని, ఇది ఎన్నికల నియమావళి(కోడ్) ఉల్లంఘన కిందకే వస్తుందని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎం.పద్మనాభరెడ్డి, చెలికానిరావు తదితరులు.. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) దృష్టికి తెచ్చారు. గురువారం ఎస్ఈసీ కార్యదర్శి అశోక్‌కుమార్‌ను వారు కలిశారు. చాలా సర్పంచు పదవులను వేలం వేసి, ఏకగ్రీవం చేస్తున్నారని, ఇలాంటి చోట ఫలితాల వెల్లడిని నిలిపేయాలని కోరారు. పదవుల వేలానికి సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కాగా, ఏకగ్రీవం కోసం వేలం పాట నిర్వహించిన పంచాయతీలకు సంబంధించి కేసు నమోదు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈసీ ఆదేశాల మేరకు తగు ఆధారాలు సేకరించి బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు.. ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకునే పంచాయతీలకు రూ. 35 లక్షలను అభివృద్ధి నిధుల నుంచి మంజూరు చేయిస్తానని కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బంపర్ ఆఫర్ ప్రకటించారు. కాగా, పంచాయతీ ఎన్నికల్లో నగదు పెద్ద ఎత్తున చేతులు మారుతోంది. పోలీసుల తనిఖీల్లో పెద్దమొత్తంలో నగదు పట్టుబడుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో పట్టుబడ్డ నగదు, ఇతర వస్తువుల విలువ సుమారు కోటిన్నర దాటింది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని డీజీపీ మహేందర్‌రెడ్డి ఎన్నికల సంఘానికి గురువారం అందజేశారు.


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, నేతలు

అంబేద్కర్ విగ్రహానికి రెడ్డి జాగృతి నివాళి

కవాడిగూడ/హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టడం పట్ల రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని పార్టీల నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లుకు ఆమోదం కల్పించడాన్ని పురస్కరించుకుని రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో గురువారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో పెద్దఎత్తున కృతజ్ఞత సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

100% ఎస్టీ రిజర్వేషన్లపై వ్యాజ్యాలు


- జోక్యానికి నిరాకరించిన హైకోర్టు

హైదరాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ఏరియాల్లో ఎస్టీలు ఎక్కువగా లేని గ్రామాలను సైతం ఎస్టీలకే రిజర్వు చేయడాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన పలు వ్యాజ్యాల్లో జోక్యం చేసుకోవడానికి హైకోర్టు నిరాకరించింది. ఖమ్మం, వరంగల్, జనగామ మహబూబ్‌నగర్ తదితర జిల్లాలకు చెందిన పలువురు హైకోర్టును ఆశ్రయించారు. జనగామ జిల్లా శివునిపల్లిలో ఎస్టీ మహిళల హాస్టల్ ఉందని, అందులోని మహిళలను సైతం గ్రామ జనాభాకింద లెక్కించి ఆ గ్రామాన్ని ఎస్టీలకు రిజర్వు చేశారన్నారు. 2013లో ఎస్టీ మహిళకు కేటాయించారని, ప్రస్తుతం ఎస్టీ (జనరల్)కు రిజర్వు చేశారని తెలిపారు. ఈ దశలో మధ్యంతర ఆదేశాలివ్వడానికి హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను 30కి వాయిదా వేసింది.

వడగళ్లతో రైతుకు కడగండ్లు

- పంటల దిగుబడులు తగ్గుముఖం
- మహారాష్ట్ర, తెలంగాణపై తీవ్ర ప్రభావం
- ఐసీఏఆర్ సీనియర్ శాస్త్రవేత్త సుబ్బారావు

విశాఖపట్నం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): వాతావరణ అనిశ్చితితో వేసవిలో వడగళ్ల తీవ్రత పెరిగి పంట దిగుబడులు తగ్గుతున్నాయని హైదరాబాద్‌లోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్(ఐసీఏఆర్) కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఏవీఎం సుబ్బారావు పేర్కొన్నారు. 'పంటలు- వాతావరణ మార్పులు' అంశంపై పరిశోధనకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్న ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. వడగళ్లతో ఏపీ, మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడు, మధ్యప్రదేశ్, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని వివరించారు. మహారాష్ట్ర, తెలంగాణల్లో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటోందన్నారు. భూ ఉపరితలం నుంచి 3 కి.మీ. ఎత్తులోనే వడగళ్లు ఏర్పడుతుండటంతో కింద పడేటప్పుడు వాటి తీవ్రత అధికంగా ఉంటోందన్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో అసాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. వానలు, ఎండలు, ఈదురుగాలులు, ఉరుములు, వడగళ్ల తీవ్రత ఎక్కువగానే ఉంటోందన్నారు.



ఐటీ ఇన్‌ఫ్రా సర్వీసుల కోసం కమాండ్ సెంటర్

న్యూఢిల్లీ : ఐటీ ఇన్‌ఫ్రా, సర్వీసుల నిర్వహణ, పర్యవేక్షణ కోసం కమాండ్, కంట్రోల్ సెంటర్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్‌ఐసీ)తో కలిసి ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. గురువారం నాడు ఢిల్లీలో కేంద్ర ఐటీ, న్యాయ శాఖ మంత్రి రవి శంకర్ ప్రసాద్ ఈ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఐటీ సిస్టమ్ సేవలు, లోపాలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ఈ సెంటర్ దోహదపడనుంది. ప్రజలకు అందిస్తున్న డిజిటల్ సేవల సమాచారాన్ని కూడా పరిశీలించేందుకు ఇది తోడ్పాటునందించనుంది. కాగా ప్రభుత్వ శాఖల్లో సాంకేతిక సేవలను మరింతగా మెరుగుపరిచేందుకు ఎన్‌ఐసీ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ)లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను రవి శంకర్ ప్రసాద్ ప్రారంభించారు.

ఫిబ్రవరి 25 నుంచి

బయోఏషియా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): వచ్చే నెల 25 నుంచి 27 వరకూ హైదరాబాద్‌లో 16వ బయోఏషియా సదస్సు జరగనుంది. లైఫ్ సైన్సెస్, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో స్టార్టప్‌లను, ప్రోత్సహించడం, కొత్త ఆవిష్కరణలు మొదలైన వాటిపై ఈ సదస్సులో దృష్టి సారించనున్నారు. ఔషధ, బయోటెక్, లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్, మెడికల్ టెక్నాలజీ తదితర రంగాల్లో వినూత్న ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శించనున్నారు. నోబెల్ ప్రైజ్ గ్రహీతలు ఎస్ కుర్ట్ వాత్‌రిచ్, అదా యోనత్, నోవార్టిస్ సీఈఓ వాస్ నరసింహన్ వంటి ప్రముఖులు ఈ సదస్సుకు రానున్నారు.



హోండా సిటీలో కొత్త వేరియంట్

ధర రూ.12.75 లక్షలు

న్యూఢిల్లీ: హోండా కార్స్ ఇండియా తన మిడ్‌సైజ్ సెడాన్ సిటీ మోడల్‌లో కొత్త వేరియంట్ 'జడ్‌ఎక్స్ ఎంటీ'ని విడుదల చేసింది. దీని ధర రూ.12.75 లక్షలు (ఎక్స్‌షోరూమ్-ఢిల్లీ). 1.5 లీటర్ పెట్రోల్ పవర్‌ట్రెయిన్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో కూడిన ఈ వేరియంట్‌లో కొత్త రంగులు, రియర్ పార్కింగ్ సెన్సార్లు వంటి ఫీచర్లను కంపెనీ జత చేసింది. ఈ మోడల్‌లో అటోమెటిక్ వెర్షన్‌ను కూడా కంపెనీ ప్రస్తుతం విక్రయిస్తోంది. కొత్త ఫీచర్ల ద్వారా సిటీ అమ్మకాలు మరింత పెరిగేందుకు అవకాశం ఉంటుందని హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌సీఐఎల్) సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్ (సేల్స్, మార్కెటింగ్) రాజేష్ గోయల్ తెలిపారు. 1998 జనవరిలో సిటీని హోండా విడుదల చేసింది. ఇప్పటి వరకు 7.5 లక్షలకు పైగా కార్లను విక్రయించింది.

హైదరాబాద్- ఢిల్లీ మధ్య ఎయిర్‌ఏషియా విమాన సేవలు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా హైదరాబాద్, ఢిల్లీ మధ్య ఎయిర్ ఏషియా ఇండియా విమాన సేవలను ప్రారంభించింది. విమానం ఢిల్లీలో ఉదయం 6.05 గంటలకు బయలదేరి 8.15 గంటలకు హైదరాబాద్ చేరుతుంది. హైదరాబాద్‌లో 8.45 గంటలకు బయలుదేరి ఢిల్లీకి 11 గంటలకు చేరుతుందని ఎయిర్‌ఏషియా తెలిపింది. అలానే మరో ఫ్లైట్ సాయంత్రం ఢిల్లీలో 17.50 గంటలకు బయలుదేరి హైదరాబాద్‌కు 20.00 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌లో 20.25 గంటలకు బయలుదేరి ఢిల్లీకి 22.25 గంటలకు చేరుతుంది. ఢిల్లీ, హైదరాబాద్‌ల మధ్య సేవలను ప్రారంభించడంతోపాటు ఢిల్లీ నుంచి శ్రీనగర్, పుణేలకు అదనపు ఫ్లైట్లను ప్రారంభిస్తున్నట్లు ఎయిర్‌ఏషియా ఇండియా ఎండీ, సీఈఓ సునీల్ భాస్కరన్ తెలిపారు. కొత్త సేవలకు సంబంధించి ఫిబ్రవరి 1 నుంచి ఫ్లైట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఇటీవలే చెన్నై, హైదరాబాద్ మధ్య ఎయిర్‌ఏషియా ఫ్లైట్లను ప్రారంభించింది.



చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట

జీఎస్‌టీ మినహాయింపు పరిమితి రూ.40 లక్షలకు పెంపు

ఆ లోపు టర్నోవర్‌కు రిజిస్ట్రేషన్ అవసరం లేదు.. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి

న్యూఢిల్లీ: చిన్న వ్యాపారులకు ఊరటనిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చిన్న వ్యాపారుల పన్ను మినహాయింపు పరిమితిని రెండింతలు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలో గురువారం సమావేశమైన జీఎస్‌టీ కౌన్సిల్ ప్రకటించింది. ఏటా రూ.40 లక్షల లోపు టర్నోవర్ కలిగిన చిరు వ్యాపారులకు జీఎస్‌టీ నుంచి మినహాయింపు లభించనుందని అరుణ్ జైట్లీ వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ పరిమితి రూ.20 లక్షలుగా ఉండగా తాజాగా దీన్ని రూ.40 లక్షలకు పెంచినట్లు ఆయన చెప్పారు. పన్ను మినహాయింపు పరిమితితో రూ.40 లక్షల లోపు టర్నోవర్ కలిగిన సంస్థలు జీఎస్‌టీ కింద నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. కాగా రూ.20 లక్షల టర్నోవర్ కలిగి ఉండి ఇప్పటికే జీఎస్‌టీ కింద నమోదైన వారు.. పన్ను పరిధిలో ఉండాలా లేదా అనే విషయాన్ని వారికే వదిలిపెట్టినట్లు జైట్లీ చెప్పారు. కాగా రూ.1.5 కోట్ల టర్నోవర్ పైబడిన వ్యాపారులు 1 శాతం పన్ను చెల్లించటం ద్వారా కాంపోజిషన్ స్కీమ్‌ను వినియోగించుకోవచ్చని కౌన్సిల్ తెలిపింది. సవరించిన పన్ను మినహాయింపులు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని జీఎస్‌టీ కౌన్సిల్ వెల్లడించింది. కాగా ఈశాన్య రాష్ట్రాల్లోని చిన్న వ్యాపారులకు మాత్రం పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచినట్లు కౌన్సిల్ తెలిపింది. మరోవైపు వరదల కారణంగా అంతరాష్ట్ర వస్తు సేవల విక్రయాలపై 1 శాతం ప్రకృతి విపత్తు సెస్‌ను విధించేందుకు కేరళ ప్రభుత్వానికి జీఎస్‌టీ కౌన్సిల్ అనుమతినిచ్చింది. రెండేళ్ల పాటు ఈ పన్నును కేరళ విధించుకోవచ్చని పేర్కొంది. పునరావాస కార్యక్రమాలకు అవసరమైన రెవెన్యూలను సమీకరించేందుకు 1 శాతం పన్ను దోహదపడుతుందని కౌన్సిల్ తెలిపింది. ఇప్పటి వరకు 32సార్లు జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశమైంది.

మంత్రుల బృందానికి 'రియల్టీ' జీఎస్‌టీ

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) రంగానికి సంబంధించి జీఎస్‌టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలు పెద్ద ఊరటనిస్తాయని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. కాగా జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశంలో రియల్ ఎస్టేట్ రంగంపై విధిస్తున్న జీఎస్‌టీపై విస్తృతమైన చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. అయితే దీనిపై భేదాభిప్రాయాలు తలెత్తటంతో ఈ అంశంపై విస్తృత స్థాయిలో చర్చలు సాగించేందుకు ఏడుగురు మంత్రులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయాలని కౌన్సిల్ నిర్ణయం తీసుకుందని జైట్లీ వివరించారు. అలాగే లాటరీకి సంబంధించిన అంశాలపై కూడా భేదాభిప్రాయాలు రావటంతో దీన్ని కూడా మినిస్టీరియల్ ప్యానల్‌కు అప్పగించినట్లు ఆయన చెప్పారు. కాంపోజిషన్ స్కీమ్‌కు సంబంధించి పన్ను రిటర్నులు ఏటా ఒక్కసారి దాఖలు చేసే అవకాశాన్ని కల్పిస్తున్నామని, అయితే పన్ను చెల్లింపులు మాత్రం ప్రతి త్రైమాసికంలో చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు.

దన్నుగా నిలిచేందుకే..

జీఎస్‌టీ పరిధిలోకి చిన్న స్థాయి నుంచి భారీ సంస్థల వరకు వచ్చాయని, అయితే ఎంఎస్‌ఈ రంగానికి తోడ్పాటునందించే ఉద్దేశంతోనే పన్ను మినహాయింపు పరిమితులను పెంచినట్లు అరుణ్ జైట్లీ తెలిపారు. అంతేకాకుండా ఈ రంగం కోసం వివిధ ఆప్షన్లను తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. సేవల (సర్వీస్) రంగంలోని వారి కోసం 6 శాతం కాంపౌండింగ్ పన్ను రేటు, మాన్యుఫ్యాక్చరింగ్, ట్రేడింగ్ విభాగంలోని వారికి రూ.1.5 కోట్ల టర్నోవర్ వరకు 1 శాతం కాంపౌండింగ్ రేటును తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.

రూ.5,200 కోట్లు తగ్గనున్న రాబడి

చిన్న వ్యాపారుల టర్నోవర్‌పై జీఎస్‌టీ పన్ను మినహాయింపు పరిమితిని రూ.40 లక్షలకు పెంచటం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి ఏటా రూ.5,200 కోట్లు కోల్పోనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మరోవైపు రూ.1.5 కోట్ల టర్నోవర్ కలిగిన చిన్న ట్రేడర్లు, వ్యాపారస్తులు 1 శాతం పన్ను చెల్లించటం ద్వారా కాంపోజిషన్ స్కీమ్‌ను అందుకోవచ్చని ఆ వర్గాలు తెలిపాయి. గతంలో ఈ టర్నోవర్ పరిమితి రూ.కోటిగా ఉంది. కాగా గూడ్స్ అండ్ సర్వీసుల రంగంలో రూ.50 లక్షల వరకు టర్నోవర్ కలిగిన సర్వీస్ ప్రొవైడర్లు, సరఫరాదారులు కూడా 6 శాతం పన్నును చెల్లించటం ద్వారా జీఎస్‌టీ కాంపోజిషన్ పథకాన్ని ఎంపిక చేసుకోవచ్చని జీఎస్‌టీ కౌన్సిల్ తెలిపింది.

సులభమైన, పీపుల్ ఫ్రెండ్లీ జీఎస్‌టీని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎంఎస్‌ఎంఈ, ట్రేడర్లు, సేవల రంగంలోని చిన్న వ్యాపారులకు తోడ్పాటునందించేందుకు జీఎస్‌టీ కౌన్సిల్ పన్ను మినహాయింపు పరిమితిని పెంచింది. జీఎస్‌టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం ఎంఎస్‌ఎంఈ రంగానికి ఎంతగానో మేలు చేకూరుస్తుంది.
- ప్రధాని నరేంద్ర మోదీ

జీఎస్‌టీ మినహాయింపు పరిమితిని పెంచటంతో ఎంఎస్‌ఎంఈ రంగంలో ఉత్పాదక వ్యయం తగ్గటంతో పాటు పోటీతత్వాన్ని పెంచనుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రమోట్ చేయటం సహా కాంపోజిషన్ స్కీమ్ కింద పన్ను చెల్లింపులను నెల నుంచి మూడు నెలలకు పెంచటం, రిటర్నులను ఒకేసారి కల్పించటం ఎస్‌ఎంఎఈ రంగ పురోభివృద్ధికి దోహదపడతాయి.
- సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ

జీఎస్‌టీ పరిమితిని రూ.40 లక్షలకు పెంచటంతో నమోదిత పన్ను చెల్లింపుదారుల సంఖ్య 50 నుంచి 60 శాతానికి తగ్గనుంది. కంప్లయెన్స్ భారం కూడా తొలగిపోనుంది.
- సచిన్ మీనన్, హెడ్, కేపీఎంజీ ఇండియా

చిన్న, మధ్య స్థాయి వ్యాపారులపై భారాన్ని తగ్గించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం సంతోషకరమైన విషయం. ప్రభుత్వ నిర్ణయం ఈ రంగానికి పూర్తిగా మేలు చేకూర్చనుంది.
- అసోచామ్



రాజేష్ గోపీనాథ్

బోణీ బాగుంది

టీసీఎస్ లాభం జూమ్

24 శాతం వృద్ధితో రూ.8,105 కోట్లకు

మూడో త్రైమాసిక ఆదాయం రూ.37,338 కోట్లు

వాటాదారులకు 400% డివిడెండ్

ముంబై: టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఆశావహ ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి (అక్టోబరు-డిసెంబరు)కంపెనీ లాభం రూ.8,105 కోట్లకు పెరిగింది. 2017-18లో ఇదే కాలానికి నమోదైన రూ.6,531 కోట్ల లాభంతో పోలిస్తే 24.1 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం(జూలై-సెప్టెంబరు)లో నమోదైన రూ.7,901 కోట్ల లాభంతో పోలిస్తే 2.6 శాతం వృద్ధి చెందింది. బీఎఫ్‌ఎస్‌ఐ, డిజిటల్ సేవల విభాగాలతోపాటు యూకే, యూరప్ మార్కెట్ల పనితీరు లాభాల వృద్ధికి దోహదపడింది. ఆదాయం 20.8 శాతం వృద్ధితో రూ.37,338 కోట్లకు చేరింది. అంతక్రితం సంవత్సరంలో ఇదే సమయానికి ఆదాయం రూ.30,904 కోట్లుగా నమోదైంది. త్రైమాసిక ప్రాతిపదికన 1.3 శాతం పెరిగింది. మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం డాలర్లలో 525 కోట్లుగా నమోదైంది. రెండో త్రైమాసికంతో పోలిస్తే 0.67 శాతం పెరిగింది.

14 త్రైమాసికాల్లో ఇదే గరిష్ఠ ఆదాయం

"గడిచిన 14 త్రైమాసికాల్లో ఇదే గరిష్ఠ ఆదాయమని, అక్టోబరు-డిసెంబరు కాలానికి సంస్థ అన్ని విభాగాలు, అన్ని మార్కెట్ల ఆదాయంలో మెరుగైన వృద్ధి కనబర్చింద"ని టీసీఎస్ సీఈఓ, ఎండీ రాజేష్ గోపీనాథ్ తెలిపారు. కంపెనీ విభిన్న సామర్థ్యాలను కస్టమర్లు గుర్తించారని అనడానికి భారీ సంఖ్యలో క్లయింట్లు, పటిష్ఠమైన ఆర్డర్ బుక్, డీల్స్‌తో పాటు డిజిటల్ సేవల విషయంలో ఐటీ ఇండస్ట్రీలోనే అధిక వృద్ధి నమోదు చేసుకోవడమే నిదర్శనమన్నారు.

డిజిటల్ విభాగ ఆదాయమే అధికం

మూడో త్రైమాసికానికి టీసీఎస్ మొత్తం ఆదాయంలో డిజిటల్ సేవల విభాగానిదే 30.1 శాతం వాటా. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఈ విభాగ రెవెన్యూ 52.7 శాతం పెరిగింది. గ్లోబల్ కరెన్సీలతో పోలిస్తే రూపాయి తీవ్ర ఒడిదుడుకులకు లోనవడంతో పాటు పలు కీలక మార్కెట్లలో వ్యాపార వ్యయం పెరిగినప్పటికీ కంపెనీ నిర్వహణ మార్జిన్లు ఆశాజనకంగానే నమోదయ్యాయని టీసీఎస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌ఓ) వీ రామకృష్ణన్ అన్నారు. గడిచిన త్రైమాసికంలో కంపెనీ ఆపరేటింగ్ మార్జిన్ 25.6 శాతంగా నమోదైంది.

వరుసగా మూడోసారి డివిడెండ్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ మూడోసారి మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. షేర్‌హోల్డర్లకు రూపాయి ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.4 (400 శాతం) డివిడెండ్ చెల్లించాలని కంపెనీ బోర్డు నిర్ణయించింది.

500 కోట్ల డాలర్ల డీల్స్

గత త్రైమాసికంలో టీసీఎస్ 500 కోట్ల డాలర్ల విలువైన డీల్స్ కుదుర్చుకుంది. 10 కోట్ల డాలర్లకు పైగా విలువ చేసే కాంట్రాక్టుల సంఖ్య 45కు పెరిగింది. ఇక ఐదుగురు క్లయింట్లతో 5 కోట్ల డాలర్లకు పైగా విలువ చేసే కాంట్రాక్టులను, 8 మంది క్లయింట్లతో 2 కోట్ల డాలర్లకు పైగా విలువ చేసే కాంట్రాక్టులకు కుదుర్చుకోగలిగింది.

ప్రాంతాల వారీగా వ్యాపార వృద్ధి

- యూకే 25.1%
- యూరప్ 17.6%
- ఆసియా పసిఫిక్ 12.6%
- ఇండియా 9.7%
- ఉత్తర అమెరికా 8.2%
- లాటిన్ అమెరికా 7.6%

4,354 పేటెంట్ల కోసం దరఖాస్తు

గత ఏడాది డిసెంబరు 31 నాటికి టీసీఎస్ మొత్తం 4,354 పేటెంట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. గడిచిన మూడు నెలల్లో 169 దరఖాస్తులు సమర్పించింది. కాగా, కంపెనీకి 855 పేటెంట్లు జారీ అయ్యాయి.


ఉద్యోగుల వలసల రేటు 11.2 శాతం

గడిచిన మూడు నెలల్లో టీసీఎస్ నికరంగా 6,827 మందిని సంస్థలోకి చేర్చుకుంది. తద్వారా కంపెనీ మొత్తం ఉద్యోగుల సంఖ్య 4,17,929కి చేరుకుంది. గడిచిన 12 నెలల ఆధారంగా ఉద్యోగుల వలసల రేటు 11.2 శాతంగా నమోదైందని ఆర్థిక ఫలితాల నివేదికలో సంస్థ వెల్లడించింది. మొత్తం సిబ్బందిలో మహిళల వాటా 35.8 శాతానికి పెరిగింది. ఈ కంపెనీలో 151 దేశాలకు చెందిన వారు పనిచేస్తున్నారు. ఇప్పటివరకు 2.92 లక్షలకు పైగా ఉద్యోగులకు డిజిటల్ టెక్నాలజీల్లో, 3.18 లక్షలకు పైగా సిబ్బందికి అజైల్ మెథడ్స్‌లో శిక్షణ ఇచ్చినట్లు ఆర్థిక ఫలితాల నివేదికలో సంస్థ వెల్లడించింది.

ఈయూలో విస్తరణకు

ఈ-రెసిడెన్సీ

వ్యాపార వృద్ధికి అవకాశం కల్పిస్తున్న ఎస్తోనియా



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): విభిన్న రంగాల్లో కార్యకలాపాలుసాగిస్తున్న స్టార్టప్‌ల సంఖ్య పెరుగుతోంది. అనేకమంది ఆంత్రప్రెన్యూర్లు చిన్నచిన్న నగరాల నుంచి కూడా డిజిటల్ సర్వీసులను అందిస్తున్నారు. ఇలాంటి సర్వీసులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఏర్పడుతోంది. అయితే తమ సేవలను ఏవిధంగా విస్తరించాలో తెలియని పరిస్థితి. ఇలాంటి స్టార్టప్స్ ఎక్కడి నుంచైనా తమ కంపెనీని నడిపిస్తూ యూరప్ తదితర మార్కెట్లకు విస్తరించే అవకాశాన్ని ఎస్తోనియా ప్రభుత్వం అందిస్తోంది. ఇందు కోసం ఈ-రెసిడెన్సీ పథకం కింద ఎస్తోనియాలో కంపెనీని ఏర్పాటు చేసుకునేందుకు డిజిటల్ ఐడీని ఇస్తోంది. దీని ద్వారా ఆన్‌లైన్‌లోనే కంపెనీని ఏర్పాటు చేయవచ్చు. అంతేకాకుండా యూరోపియన్ యూనియన్ తదితర దేశాలకు సేవలు అందించవచ్చని భారత్‌లో ఎస్తోనియా రాయబారి రిహో క్రువ్ శుక్రవారంనాడిక్కడ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ-రెసిడెన్సీ ప్రోగ్రామ్ కింద 2,174 మంది భారతీయులు ఈ-రెసిడెంట్స్‌గా మారారని, వీరు 275 కంపెనీలను తమ దేశంలో ఏర్పాటు చేశారని చెప్పారు. భారత్, ఇస్తోనియా, యూరోపియన్ యూనియన్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింతగా బలపడితే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీస్ (ఐసీటీ), సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ వంటి రంగాల్లో సహకారం కోసం తెలంగాణ ప్రభుత్వం, ఎస్తోనియా మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని ఆయన చెప్పారు. ఉన్నత విద్యలోనూ పరస్పర సహకారం కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకోవాలనుకుంటున్నామని తెలిపారు.

రవి శంకర్ ప్రసాద్, ముకేష్ అంబానీకి ఈ-రెసిడెన్సీ

కేంద్ర ఐటీ శాఖ మంత్రి రవి శంకర్ ప్రసాద్‌తోపాటు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు ఎస్తోనియా ప్రభుత్వం ఈ-రెసిడెన్సీని అందించినట్టు క్రువ్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖులకు గౌరవార్థం ఈ-రెసిడెన్సీని ఇచ్చామని చెప్పారు. ఈ-రెసిడెన్సీని పొందిన తర్వాత అంబానీకి చెందిన రిలయన్స్ జియో ఎస్తోనియాలో ఒక అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. ఇది భారత మార్కెట్‌కు డిజిటల్ సొల్యూషన్లను ఆఫర్ చేస్తోంది.

పసిడి డిమాండ్‌ను నిర్ణయించేవి ఇవే..




ముంబై: మార్కెట్లు అస్థిరంగా ఉన్న తరుణంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల భద్రత కోసం బంగారాన్ని నమ్ముకుంటారని, ఇలాంటి తరుణంలో సాధారణంగానే బంగారానికి డిమాండ్ పెరిగే అవకాశం ఉంటుందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) తెలిపింది. అయితే ఈ ఏడాదిలో బంగారం డిమాండ్‌ను మూడు కీలక పరిణామాలు నిర్ణయిస్తాయని, అవి ఫైనాన్షియల్ మార్కెట్లు, ద్రవ్య పరపతి విధానంలో నిర్ణయించే వడ్డీ రేట్లు, డాలర్ కదలికలని డబ్ల్యూజీసీ తన నివేదికలో పేర్కొంది. అత్యధికంగా బంగారాన్ని వినియోగించుకుంటున్న వర్ధమాన మార్కెట్లలో భారత్, చైనా ఉన్న విషయం తెలిసిందే. బంగారానికి సంబంధించిన వినియోగ డిమాండ్‌లో ఈ రెండు దేశాల వాటాయే 70 శాతం వరకు ఉంటుంది. గత రెండేళ్లకాలంలో ప్రపంచవ్యాప్తంగా పలు రకాల పరిణామాలు చోటు చేసుకున్నాయని, వీటి ప్రభావం 2019 సంవత్సరంలోనూ కనిపించే అవకాశం ఉందని నివేదిక తెలిపింది. కొన్ని రకాల ట్రెండ్స్ అభివృద్ధి అవుతున్నాయని, ఇవి బంగారం డిమాండ్‌ను నిర్ణయించడంలో కీలకంగా మారుతున్నాయని పేర్కొంది. ఇవి స్వల్ప, దీర్ఘకాలంలో ధరలను ప్రభావితం చేస్తాయని పేర్కొంది. కాగా ఈ ఏడాదిలో బంగారం డిమాండ్ ఎంత వరకు వృద్ధి రేటు నమోదయ్యే అవకాశం ఉందో మాత్రం నివేదికలో డబ్ల్యూజీసీ వెల్లడించలేదు. మార్కెట్లలో అనిశ్చితి పెరిగిపోవడం, రక్షణాత్మక ఆర్థిక విధానాలను అనుసరిస్తుండటం వల్ల బంగారాన్ని హెడ్జింగ్‌కు వాడుతున్న పరిస్థితులున్నాయని తెలిపింది. అయితే అధిక వడ్డీ రేట్లతోపాటు డాలర్ బలపడితే పరిస్థితిలో కొంత మార్పు కనిపించవచ్చని పేర్కొంది. కాగా ఈ ఏడాదిలో బంగారు ఆభరణాలకు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని నివేదిక అంచనా వేస్తోంది. అనిశ్చితి కొనసాగినా, సెంటిమెంట్ సానుకూలంగా మారినా ఇందుకు ఆస్కారమున్నట్టు పేర్కొంది. పశ్చిమాది ఆర్థిక వ్యవస్థల్లో స్వల్పంగా పెరిగినా సానుకూల వినియోగదారు సెంటిమెంట్‌కు దారితీస్తుందని తెలిపింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లలో ఔన్స్ బంగారం ధర 1,296 డాలర్ల స్థాయిలో ఉంది.

ఎన్‌పీఏల రికవరీపై ప్రత్యేక దృష్టి

సిండికేట్ బ్యాంక్ ఈడీ కృష్ణన్ వెల్లడి

కోచి : మొండి బకాయిల (ఎన్‌పీఏ) రికవరీపై దృష్టి కేంద్రీకరించినట్లు సిండికేట్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ కృష్ణన్ తెలిపారు. ఎన్‌పీఏలను తగ్గించుకునేందుకు దేశవ్యాప్తంగా 1,200 మంది అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నికర ఎన్‌పీఏలను 6 శాతం దిగువకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో బ్యాంక్ నికర ఎన్‌పీఏలు 6.98 శాతంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కాగా స్థూల ఎన్‌పీఏలను కూడా 12.98 శాతం నుంచి 12 శాతానికి తగ్గించుకోవాలని చూస్తున్నట్లు ఆయన తెలిపారు. సిండికేట్ బ్యాంక్‌కు సంబంధించి మొండి బకాయిలు ఎక్కువగా కార్పొరేట్, వ్యవసాయ రంగాల్లో ఉన్నాయని ఆయన చెప్పారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న రుణ మాఫీల వల్ల వ్యవసాయ రుణాల్లో మొండి పద్దులు పెరిగిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు.

రుణ మాఫీ ప్రకటనలతో వ్యవసాయ రంగంలోని మొండి పద్దులను రికవరీ చేసుకోవటం కొద్దిగా కష్టంగా మారిందన్నారు. కాగా ఈపీఎస్ పథకం ద్వారా ఉద్యోగులకు షేర్లు జారీ చేయటం ద్వారా రూ.500 కోట్ల వరకు నిధులు సమీకరించాలని బ్యాంక్ ప్రతిపాదిస్తోందని కృష్ణన్ తెలిపారు.



7 శాతం.. సాధారణ వృద్ధే!

అంతకంటే తగ్గితే సంకటమే: దేశాయ్

కోల్‌కతా: ప్రస్తుతం భారత్ 7-7.5 శాతం వృద్ధితో మెరుగైన స్థితిలోనే ఉందని ప్రముఖ ఆర్థికవేత్త లార్డ్ మేఘనాధ్ దేశాయ్ అన్నారు. అయితే, ఇది సాధారణ స్థాయి వృద్ధేనని, ఇంతకంటే తగ్గితే ఆర్థిక వ్యవస్థకు చేటేనని ఆయన అభిప్రాయపడ్డారు. కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ (ఐఎస్‌ఐ)లో గురువారం జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఆ వివరాలు..

- ఇంకా దేశం ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉంది. ఇప్పటికే 40 ఏళ్ల సమయం వృథా అయింది.
- దేశంలో ఉద్యోగాల కల్పన విషయంలో భిన్న అంచనాలున్నాయి. విశ్వసనీయమైన రెండు అంచనాలు ఒకదానికొకటి విరుద్ధంగా ఉన్నాయి. దేశంలో ఉద్యోగాల కల్పన జరుగుతోందనే నాకన్పిస్తోంది. కాకపోతే, అసంఘటిత రంగంలో అధికంగా సంఘటిత రంగంలో తక్కువగా జరుగుతోంది. ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) చందాదారుల వృద్ధి తిరోగమనమే ఇందుకు నిదర్శనం.
- రైతులు కూడా ప్రైవేటు వ్యాపారస్తుల్లాంటి వారే. పంట రుణాలు ఎందుకు మాఫీ చేయాలి..?. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకే సూత్రాన్ని అనుసరిస్తున్నాయి.

ఏపీ ప్రభుత్వం నుంచి రామ్‌ఇన్ఫోకు ఆర్డర్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ నుంచి ఆర్డర్‌ను అందుకున్నట్లు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న రామ్‌ఇన్ఫో వెల్లడించింది. ఇద్దరు భాగస్వాముల కన్సార్టియంతో కలిసి ఈ ఆర్డర్‌ను గెలుచుకున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లోని సబ్ సెంటర్లలో టెలిమెడిసిన్ సేవలను అందించాల్సి ఉంటుందని పేర్కొంది. తొలి ఐదేళ్లలో ఈ ప్రాజెక్ట్ టర్నోవర్ రూ.400 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపింది.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
36106.50	10821.60	32,215	39,205	70.41	61.15
106.41 ↓	33.55 ↓	240 ↑	210 ↑	↑	↓

బంగారం: ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

లాభాలకు బ్రేక్



సెన్సెక్స్ 100 పాయింట్లు, నిఫ్టీ 33 పాయింట్లు పతనం

కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు, బ్యాంక్ షేర్ల పతనమే కారణం

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లో నాలుగు రోజుల లాభాలకు గండిపడింది. కార్పొరేట్ ఫలితాల వెల్లడి, బ్యాంక్ షేర్ల పతనంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించటంతో గురువారం బీఎస్ఈ సెన్సెక్స్ 100 పాయింట్ల మేర నష్టపోయింది. దీంతోపాటు అంతర్జాతీయంగా సంకేతాలు అనుకూలంగా లేకపోవటం, రూపాయి బలహీనత స్టాక్ మార్కెట్లు నష్టాల్లో సాగటానికి కారణాలుగా ఉన్నాయని ట్రేడర్లు తెలిపారు. బీఎస్ఈ సెన్సెక్స్ 106.41 పాయింట్ల (0.29 శాతం) నష్టంతో 36150.50 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 33.55 పాయింట్ల (0.31 శాతం) నష్టంతో 10821.60 పాయింట్ల వద్ద క్లోజైంది.

బ్యాంకు షేర్ల ఢమాల్

ఇండస్ఇండ్ బ్యాంక్, కోటక్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ షేర్లు గురువారం నాడు 2.36 శాతం నష్టపోయాయి. కాగా ఓఎన్‌జీసీ, మారుతి సుజుకీ, సన్ ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ, హీరో మోటోకార్ప్, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు కూడా 1.31 శాతం నష్టపోయాయి. మరోవైపు మూడో త్రైమాసిక ఫలితాలు వెల్లడి కారణంగా టీసీఎస్ షేరు ఫ్లాట్‌గా ముగిసింది. కాగా టాటా మోటార్స్, ఎన్‌టీపీసీ, ఇన్ఫోసిస్, యెస్ బ్యాంక్, ఎ అండ్ ఎం, భారతి ఎయిర్‌టెల్, హెచ్‌యూఎల్ షేర్లు లాభాల్లో ముగిసాయి.

నాలుగేళ్ల జోరుకు అడ్డుకట్ట !

కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు మార్కెట్లో కొంత సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని సాంక్టమ్ వెల్త్ మేనేజ్‌మెంట్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ సునీల్ శర్మ తెలిపారు. నాలుగేళ్లుగా తర్వాత కార్పొరేట్ రంగంలో ఆర్థిక ఫలితాలు ఆశించిన స్థాయిలో ఉండకపోవచ్చన్న అంచనాలతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు డాలర్ మారకంలో రూపాయి పతనం కావటంతోపాటు అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవటం, చమురు ధరలు 60 డాలర్ల పైకి చేరుకోవటం వంటి దేశీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించాయని శర్మ తెలిపారు.

ఎఫ్‌పీఐ,డీఐఐల కొనుగోళ్లు..

విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) బుధవారం రూ.276.14 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేయగా దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐ) రూ.439.67 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసినట్లు బీఎస్ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

నియామకాలు 8% పెరిగాయ్: నౌకరీ

ముంబై: అంతక్రితం ఏడాది ఇదే నెలతో పోలిస్తే 2018 డిసెంబరులో నియామకాలు 8 శాతం పెరిగాయి. ప్రధానంగా వాహన విడిభాగాలు, మానవ వనరుల (హెచ్ఆర్) విభాగాల్లో నియామకాల కారణంగా ఈ పెరుగుదల నమోదైనట్లు డిసెంబరు నెలకు విడుదల చేసిన జాబ్ స్పీక్ సూచీలో నౌకరీ వెల్లడించింది. వాహన విడి భాగాల రంగంలో నిమాయాలు 24 శాతం, హెచ్ఆర్ రంగంలో 17 శాతం, ఐటీ రంగంలో 14 శాతం మేరకు ఉద్యోగాలు పెరిగాయి. నౌకరీ వెబ్‌సైట్‌లో లిస్టయిన ఉద్యోగాల ఆధారంగా నౌకరీ ఈ అంచనా వేసింది. మెట్రోపాలిటన్ నగరాల్లో నియామకాల సెంటిమెంట్ సానుకూల దృక్పథంలో ఉందని వివరించింది.

క్రాన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయంతో శ్రిక్స్ ఒప్పందం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): బ్రిటన్‌లోని క్రాన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయంతో హైదరాబాద్‌కు చెందిన టెక్ బిజినెస్ ఇంక్యుబేటర్ ఎస్ఆర్ ఇన్నోవేషన్ ఎక్స్ఛేంజ్ (శ్రిక్స్) సహకార ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం భారత స్టార్టప్ ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలకు విద్యాపరమైన అనుభవం, కొత్త వ్యాపారం అభివృద్ధిపై శిక్షణను అందిస్తారు. కార్పొరేట్ క్లయింట్లకు ఇన్నోవేషన్ ప్రోగ్రామ్‌లను రూపొందించడానికి కూడా ఈ ఒప్పందం దోహదం చేస్తుందని ఎస్ఆర్ ఇన్నోవేషన్ ఎక్స్ఛేంజీ సీఈఓ శ్రీదేవీ దేవిరెడ్డి తెలిపారు.

జాగ్వార్ లాండ్ రోవర్ అమ్మకాల్లో 4.6% క్షీణత



న్యూఢిల్లీ: టాటా మోటార్స్‌కు చెందిన జాగ్వార్ లాండ్ రోవర్ (జేఎల్ఆర్) 2018 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా 5,92,708 వాహనాలను విక్రయించింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే అమ్మకాలు 4.6 శాతం తగ్గాయి. 2018లో జాగ్వార్ బ్రాండ్ వాహన అమ్మకాలు 2017 సంవత్సరంతో పోల్చితే 1.2 శాతం పెరిగి 1,80,833 యూనిట్లకు చేరాయి. అయితే గత సంవత్సరం లాండ్ రోవర్ వాహనాల అమ్మకాలు మాత్రం 6.9 శాతం తగ్గి 4,11,875 యూనిట్లకు చేరుకున్నాయి. "చైనాలో ఆర్థిక మందగమనతోపాటు వాణిజ్యానికి సం బంధించిన ఆందోళనల మూలంగా వినియోగదారు విశ్వాసం ప్రభావితమైంది. ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశ్రమలపై ప్రభావం పడింది" అని జెఎల్ఆర్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ ఫెలిక్స్ బ్రౌటిగమ్ తెలిపారు. ఈ నేపథ్యంలో అమ్మకాలను పెంచుకునేందుకు రిటైలర్లతో కలిసి పని చేస్తున్నామని చెప్పారు. గత డిసెంబరులో జెఎల్ఆర్ మొత్తం అమ్మకాలు 52,160 యూనిట్లుగా ఉన్నాయి. అంతకు ముందు ఏడాది ఇదే నెలతో పోల్చితే అమ్మకాలు 6.4 శాతం తగ్గాయి.

4,500 ఉద్యోగాల కోత!

చైనాలో అమ్మకాలు తగ్గడం, బ్రెగ్జిట్ భయాలు తదితర ప్రతికూల అంశాల కారణంగా 4,500 వరకూ ఉద్యోగాలను తొలగించడానికి జాగ్వార్ లాండ్ రోవర్ సిద్ధమవుతోంది. ఈ కంపెనీలో 40,000 మందికి పైగా పని చేస్తున్నారు. 320 కోట్ల డాలర్లు ఆదా చేసే కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులను కంపెనీ తొలగిస్తున్నట్లు తెలుస్తోంది.

బంధన్ బ్యాంక్ లాభంలో 10% వృద్ధి

'ఐఎల్ అండ్ ఎఫ్ఎస్' కేటాయింపులతో లాభాలకు దెబ్బ

న్యూఢిల్లీ: ప్రైవేటు రంగంలోని బంధన్ బ్యాంక్ డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి రూ.331.25 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆర్జించిన నికర లాభం (రూ.300 కోట్లు)తో పోల్చితే వృద్ధి 10.3 శాతంగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.1,336.42 కోట్ల నుంచి రూ.1,883.65 కోట్లకు పెరిగింది. సంక్షోభంలో కూరుకుపోయిన ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌కు బంధన్ బ్యాంక్ రుణాలిచ్చింది. మైక్రోఫైనాన్స్ సంస్థగా ఉండి బ్యాంక్‌గా మారినందు వల్ల ఆర్‌బీఐ నిబంధనల మేరకు ఇచ్చిన రుణాలకు సంబంధించి రూ.385 కోట్ల కేటాయింపులు జరపాల్సి వచ్చింది. ఇది కంపెనీ లాభాలను దెబ్బతీసింది. అయితే ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ గ్రూపునకు ఎంత రుణాన్ని ఇచ్చింది బంధన్ బ్యాంక్ వెల్లడించలేదు. అన్నీ చూసుకునే రుణాలు ఇచ్చినప్పటికీ అవి మొండి పద్దులుగా మారాయని, ఫలితంగా కేటాయింపులు చేయాల్సి వచ్చిందని బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ సీఎస్ ఘోష్ తెలిపారు. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌కు రుణాన్ని ఇవ్వడం వల్ల ఇండస్ఇండ్ బ్యాంక్ ఆర్థిక ఫలితాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. ఇక డిసెంబరు త్రైమాసికంలో బంధన్ బ్యాంక్ ఇచ్చిన మొత్తం రుణాల్లో స్థూల మొండి పద్దులు (ఎన్‌పీఏ) 1.67 శాతం నుంచి 2.41 శాతానికి పెరిగాయి. నికర ఎన్‌పీఏలు 0.70 శాతం నుంచి 0.80 శాతానికి చేరాయి. డిసెంబరు త్రైమాసికంలోనే నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 53.5 శాతం పెరిగి రూ.732 కోట్ల నుంచి రూ.1,124 కోట్లకు చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్‌కు చెందిన గృహ్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను కొనుగోలు చేయనున్నట్టు బంధన్ బ్యాంక్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆర్థిక ఫలితాలు బాగున్న నేపథ్యంలో గురువారం బీఎస్ఈలో బంధన్ బ్యాంక్ షేరు 3.82 శాతం లాభంతో రూ.471.70 వద్ద, ఎన్ఎస్ఈలో రూ.3.84 శాతం పెరిగి రూ.475 వద్ద ముగిశాయి.

మారుతీ కార్ల ధరలు పెంపు



న్యూఢిల్లీ: కొన్ని మోడళ్ల ధరలను రూ.10,000 వరకు పెంచినట్టు మారుతీ సుజుకీ తెలిపింది. కమోడిటీ ధరల్లో పెరుగుదల, విదేశీ మారక రేట్లలో మార్పుల కారణంగా ధరలను పెంచాల్సి వచ్చినట్టు పేర్కొంది. పెంచిన ధరలు తక్షణమే అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. మోడల్‌ను బట్టి ధరల పెరుగుదల ఉన్నట్టు కంపెనీ వెల్లడించింది. ఇటీవల విడుదల చేసిన కొత్త ఎర్టిగా మినహా మిగతా మోడళ్ల ధరలు పెరగడానికి అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మారుతీ సుజుకీ ఎంట్రీ లెవల్‌లో ఆల్టో 800 నుంచి ప్రీమియం క్రాసోవర్ ఎస్-క్రాస్ వరకు వివిధ మోడళ్లను విక్రయిస్తోంది. ధరలను పెంచడానికి ముందు వీటి ధరల శ్రేణి రూ.2.53 లక్షల నుంచి రూ.11.45 లక్షల వరకు (ఎక్స్‌షోరూమ్, ఢిల్లీ) ఉంది. జనవరిలో కార్ల ధరలను పెంచనున్నట్టు డిసెంబరులోనే మారుతీ ప్రకటించింది. అయితే ఎంత మొత్తం పెంచే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.

ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ వాటా కొనుగోలుపై ఆసక్తి



న్యూఢిల్లీ: అనుబంధ సంస్థ ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ ట్రాన్స్‌పోర్టేషన్ నెట్‌వర్క్స్‌కు చెందిన రోడ్స్ వెర్టికల్‌లో తనకున్న వాటాను కొనుగోలు చేసేందుకు 30 ఆసక్తి వ్యక్తీకరణలు (ఈఓఐ) వచ్చినట్టు ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ తెలిపింది. స్ట్రాటజిక్, ఫైనాన్షియల్ సంస్థల నుంచి ఈ ఈఓఐలు వచ్చాయని, వీటిని ప్రస్తుతం పరిశీలిస్తున్నట్టు పేర్కొంది. అర్హత సాధించిన బిడ్డర్లకు మరింత సమాచారం తెలియజేస్తామని, దీన్ని బట్టి వారు కమర్షియల్ బిడ్స్ దాఖలు చేసే అవకాశం ఉంటుందని తెలిపింది. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ గ్రూప్‌పై రూ.94,000 కోట్ల అప్పుల భారం ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కంపెనీ నగదు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. వడ్డీ చెల్లింపుల విషయంలోనూ కంపెనీ డీఫాల్ట్ అయింది. ఈ నేపథ్యంలోనే నిధులను సమీకరించేందుకు ఆస్తులను విక్రయిస్తోంది.

గ్లెన్‌మార్క్ ఫార్మా...

దక్షిణ కొరియాకు చెందిన యుహాన్ కార్పొరేషన్‌తో అనుబంధ కంపెనీ గ్లెన్‌మార్క్ స్పెషాలిటీ ఎస్ఏ ఎక్స్‌క్లూజివ్ లైసెన్సింగ్ ఒప్పందం కుదుర్చుకుందని గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ వెల్లడించింది. ఈ ఒప్పందం ప్రకారం దక్షిణ కొరియా కంపెనీకి చెందిన నాజల్ స్ప్రే రియాట్రిస్‌ను వాణిజ్య పరంగా గ్లెన్‌మార్క్ అనుబంధ కంపెనీ విడుదల చేస్తుంది. 12 ఏళ్ల పైన వయసు మించిన వారిలో సీజనల్‌గా వచ్చే అలర్జిక్ రైనిటిస్ (ఎస్ఏఆర్)ను తగ్గించడానికి ఈ ఔషధాన్ని వినియోగిస్తారు.

10800 దిగువన బలహీనం

టెక్ వ్యూ

నిఫ్టీ ప్రారంభంలోనే మైనర్ కరెక్షన్‌లో ప్రారంభమై అనంతరం 10800 స్థాయిలకు చేరుకుంది. చివరకు డే కనిష్ట స్థాయిలో 35 పాయింట్ల నష్టంతో క్లోజైంది. నాలుగు రోజుల అప్‌ట్రెండ్ తర్వాత మార్కెట్ స్వల్ప కరెక్షన్‌లోకి జారుకుంది. 10900 వద్ద అప్రమత్త ట్రెండ్‌ను సూచిస్తోంది. టెక్నికల్‌గా మాత్రం ప్రధాన ట్రెండ్ మాత్రం సానుకూలంగా ఉంది. బ్రేకౌట్ కోసం ప్రధాన ట్రిగ్గర్ కోసం మార్కెట్ ఎదురు చూస్తోంది. ప్రస్తుతం మద్దతు స్థాయి 10800 వద్ద ఉన్నాయి. పాజిటివ్ ట్రెండ్ కోసం ఇక్కడ రికవరీ కావాల్సి ఉంటుంది.

శుక్రవారం స్థాయిలివే...

నిరోధం : 10860 **మద్దతు : 10800**

- మరింత అప్‌ట్రెండ్‌లో పురోగమించాలంటే ఇంట్రాడే నిరోధం 10860 కన్నా పైన నిలదొక్కుకోవాలి. తదుపరి నిరోధ స్థాయి 10930
- ఇక్కడ నిలదొక్కుకుంటే అప్‌ట్రెండ్‌ను సూచిస్తుంది. టార్గెట్ స్థాయి 11000
- ఏదేని కరెక్షన్‌లోనైతే మద్దతు స్థాయి 10800 దిగువన ఉంటుంది

■ వి.సుందర్ రాజా

ఆటుపోట్ల గమనం!

ఆస్ట్రో వ్యూ

తిథి : పుష్య శుద్ధ పంచమి
నక్షత్రం : పూర్వాభాద్ర
అశ్విని, మఖ, మూల నక్షత్ర జాతకులు, మీన, కర్కాటక రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10821.60 (-33.55)

ట్రెండ్ మార్పు వేళలు : మధ్యాహ్నం 12.36

ధోరణి : నిఫ్టీ ఫ్యూచర్స్ మెరుగ్గా ప్రారంభమై 9.40 నుంచి 11.15 గంటల వరకు నిలకడగాను, 11.15 నుంచి 12.50 మధ్యలో మెరుగ్గా ట్రేడ్ కావచ్చు. తిరిగి 1 గంట నుంచి 2.50 గంటల వరకు నిస్తేజంగా ట్రేడవుతూ చివరికి మెరుగ్గా క్లోజయ్యే అవకాశం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం : నిఫ్టీ ఫ్యూచర్స్ 11.15 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఏటీపీ) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 12.45 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 1 గంట తర్వాత ఏటీపీ కన్నా దిగువన ట్రేడవుతుంటే షార్ట్ పొజిషన్లు తీసుకుని 2.45 గంటలకల్లా క్లోజ్ చేసుకోవాలి. 3 గంటల తర్వాత ఏటీపీ కన్నా ఎగువన వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని సరైన స్టాప్‌లాస్‌తో డే చివరలో క్లోజ్ చేసుకోవాలి.


నిరోధం : 10860, 10895

మద్దతు స్థాయిలు : 10780, 10745

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంత కన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in

బులియన్




బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	33,340	32,800	33,190	32,750	32,230
క్రితం ముగింపు	32,940	32,630	32,960	32,500	31,970
22 క్యారెట్లు	30,870	30,300	30,530	30,033	30,760
క్రితం ముగింపు	30,500	30,250	30,320	30,140	31,970
వెండి (కిలో)	40,600	40,800	40,300	40,500	42,800
క్రితం ముగింపు	40,100	40,300	40,200	40,100	42,500

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 5.15 **నెక్ (100 గుడ్లు)**



హైదరాబాద్	453	చిత్తూరు	453
వరంగల్	455	చెన్నై	460
విజయవాడ	453	నమక్కల్	445
గోదావరి	453	బెంగళూరు	455
విశాఖపట్నం	458	ముంబై	508

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. **వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**



హైదరాబాద్	79	విజయవాడ	82
కరీంనగర్	79	గుంటూరు	83
వరంగల్	79	ఒంగోలు	84
మహబూబ్‌నగర్	79	చిత్తూరు	91
కర్నూలు	79	నెల్లూరు	91
విశాఖపట్నం	80	అనంతపురం	85
గోదావరి	79		

బీఎస్ఈలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ACI INFOCOM .65(.65)1046
ADITYA SPIN. 6.72(6.72)374
AGRO TECH FO 610.3(608.45)3003
AISHWARYA TE 2.86(2.85)40
ALPHAGEO (I) 456.8(453.25)722
ALU FLUORIDE 119.4(121.1)4951
AMAR RAJA BA 757.7(738.65)84136
ANDHRA BANK 29.55(30.1)28937
ANDHRA CEMEN 5.9(5.85)3490
ANDHRA PETRO 68.75(68.65)54179
ANJANI PORTL 124.1(126.55)2
ASTRA MICRO 80.8(80.15)5659
AUROB.PHARMA 775.7(756.25)164559
AVANTEL LTD 232.3(232.55)1334
AVANTI FEEDS 378.45(379.35)14083
B.N.RATHI SE 25.65(27)470
BALAJI AMINE 447.3(449.5)597
BAMBINO AGRO 190(194)2388
BARTRONICSIN 7.37(7.25)15961
BCG 3.28(2.74)166630
BHAGIRA.CHEM 435(423.5)612
BHAGYA INL 33.8(34.35)230
BHARATFIN 990.8(1011.35)34840
BNR UDYOG 15.6(15.35)5
CAMBRIDGE 44.85(46.25)1298
CAT TECHN. .72(.72)5
CCHHL 7.56(7.51)1425
CCL PRODUCTS 268.65(267.85)719
CELESTIAL 8.52(8.32)1000
COROM INTER 460.85(456.5)6050
CUBEX TUBING 14.8(15.14)1900
CYBERMATE 2.14(2.23)48203
CYIENT 605.35(604.35)2317
DANLAW TECH. 100.45(98.7)1230
DECAN CEMENT 385.5(397)2
DHAN ROTO SP 29(28)1294
DIAMONPOWER 1.51(1.44)5974
DIVI'S LAB. 1516.25(1474.25)102651
DIVYA.GRANIT 82.05(86)400
DQ ENT 8.05(8.39)802
DR.REDDY'S 2599.55(2603.9)12871
EMPEE SUGARS 1.37(1.37)400
EVEREST ORG. 115.5(115.25)2703
FACOR ALLOYS 1.97(1.99)26776
GATI LTD. 82.6(82.95)45884
GAYATRI PROJ 173.3(175.25)1207
GENNEX LAB 3.65(3.69)28397
GMR INFRASTR 16.75(16.85)1333961
GODAVARI DRU 23(22.95)100
GOLDSTONE EN 15.95(15.9)1700
GRANULES (I) 90.15(90.45)30352
GVK POWERINF 7.74(7.8)252420
HBL P SYS 28.8(28.4)19633
HERITGFOOD 521.95(525.95)625
HIND.FLUROCA 16.35(16.4)4319
INCAP LTD. 39(39)712
IPAPPM 457(462.4)2689
IVRCL LTD 1.02(1.02)57621
KAKATIYA CEM 198.85(196.25)10509
KALLAM 18.7(18.45)7945
KAVERI SEED 556.4(548.4)27895
KCP LTD 91.05(90)2600
KERNEX MICRO 23.25(23.35)4965
KNR CONST 216.15(214.95)1540
KREBS BIOCHM 108.05(112)1
LOKESH MACH 45.65(45.85)730
LOTUS CHOC 24.1(24.95)208
MADHUCON PRJ 6.92(7)6602
MOLD-TEK TEC 45(45.05)2522
MOSCHIP SEMI 23.4(23.45)10373
MSR INDIA 11.21(11.78)4273
N C L IND. 132.75(136)529
NACLIND 27.9(27.9)1100
NATCO PHARM 685.55(685.8)6070
NCC 92.75(90.55)1281405
NEHA INTER. 4.15(4.15)551
NETTLINX LTD 51.8(51.95)11409
NEULAND LAB. 503.75(503.55)5171
NIHAR INFO 14.2(13.54)885
NILE LTD. 372.65(381.4)2326
NTL 1.15(1.15)603
OIL COUNTRY 15.65(15.6)7657
OLECTRA 227.35(235.75)8932
PADMALAYA TE 2.39(2.28)965
PALRED 42.1(42.95)1708
PANYAM CEMEN 13.58(13.75)4918
PENNAR STEEL 40.9(42.3)111877
PHYTOCHEM I. 44.7(47.75)690
PITTIENG 66.65(65)14798
POKARNA LTD 155.4(156.5)1918
PRAJAY ENGS. 8.7(8.71)10907
PREMIER EXPL 234.5(238.4)1504
PRSMJOHNSN 88(86.1)13232
RAIN 117(115.85)102482
RAJ PACKAGIN 26.65(26.5)1134
REG.CERAMIC 4.09(3.9)150
RESTILE CER. 3.75(3.9)90
SAGAR CEM. 663.25(673.2)433
SAMKRG PIST. 189.25(190.85)766
SANGHI IND. 60.5(60.3)3927
SATVAH.ISPAT 9.36(9.63)10102
SAVEN TECHNO 28.95(27.6)23369
SIBAR AUTO 34.2(33.2)194
SMPL .4(.39)2801
SMS PHARMACE 70.55(71.85)550
SREE RAYALA 163.5(162.45)601
STEEL EXCH 14.65(14.2)274
SUJANA INDUS .33(.34)7771
SURANATP 4.75(4.75)1388
SURYACHAKRA .35(.35)28934
SURYLAK.COTT 42(42.05)3174
SUVEN LIFE S 227.1(226.15)17053
TAJ GVK HOTL 180.75(181.25)3713
TANLA 30.3(30.4)11310
TRANSCORP IN 22.8(22.8)16
TRANSGENE BI 4.07(3.88)23926
TRANSPORT CO 290.9(286.3)4208
USHER AGRO 2.1(2.2)14784
VICEROY HOTE 4.81(4.69)9416
VIJAY TEXTIL 43(42.9)190
VIMTA LABS 274(285.35)7604
VIRAT CRANE 35.95(34.2)1911
VIRINCHI 83.1(81.05)14347
VISAKA IND. 434.75(428.45)806
VISTA PHARMA 27.2(27.4)3560
VIVIMED LABS 34.55(34.45)24210
VST INDUS. 3170.85(3206.25)4
WATERBASE 161.6(156.95)71180
ZEN TECH 74.05(74)3952
ZENOTECH 35.5(36)5876

ఎన్ఎస్ఈ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా (NSE)

AARTIDRUGS 590.8(585.15)8653
AARTIIND 1546.05(1494.65)176105
ABAN 74.25(74.05)362814
ABB 1300.6(1299.6)22787
ABFRL 212(211.75)1225545
ABGSHIP 1.9(1.95)87203
ACC 1447.8(1454.15)277837
ADANIENT 151.1(149.35)3534546
ADANIPORTS 380.25(377.3)1286641
ADANIPOWER 50.5(50.9)3496789
ADANITRANS 215.85(207.45)236148
AEGISCHEM 210.25(209.85)38925
AHLUCONT 321.65(330.3)11048
AIAENG 1671.1(1653.95)9786
AJANTPHARM 1162.85(1158.45)187754
AKZOINDIA 1747(1753.9)2624
ALBK 45.85(46.1)2154212
ALLCARGO 110.2(109.15)89901
ALOKTEXT 3.8(3.9)1227225
AMARAJABAT 755.1(740.75)1216790
AMBUJACEM 213.15(212.85)2033769
ANANTRAJ 35.05(35.25)589809
ANDHRABANK 29.6(29.9)610248
APARINDS 625.6(626.75)5282
APLLTD 591.3(592.4)11518
APOLLOHOSP 1285.4(1267.4)428709
APOLLOTYRE 227.25(223.4)1371920
ARVIND 98.3(96.45)1673935
ASHIANA 119.55(120.65)19205
ASHOKA 133.4(134.25)345412
ASHOKLEY 95(94.45)32312717
ASIANPAINT 1396.35(1402)1004783
ASTRAL 1184.95(1173.35)93118
ASTRAZEN 1573.25(1476)294936
ATUL 3474.9(3461.35)4571
AUROPHARMA 776.95(757.25)4276190
AXISBANK 663.25(670.1)12751327
BAJAJ-AUTO 2725.3(2696.9)277585
BAJAJCORP 383.9(371.75)384696
BAJAJELEC 488.25(489.35)80695
BAJAJFINSV 6371.95(6399.1)164715
BAJAJHIND 9.2(9.1)1805043
BAJAJHLDNG 2969.95(2951.15)14544
BALKRISIND 889.1(885.7)404057
BALLARPUR 5.4(5.4)370963
BALMLAWRIE 197.25(196.6)16434
BALRAMCHIN 109.9(108.8)1524091
BANKBARODA 123.45(122.95)8763655
BANKINDIA 106.1(105.45)6715175
BASF 1518.55(1517.35)2562
BATAINDIA 1165.5(1148.2)1108076
BBTC 1293.35(1300.65)43482
BEML 906.7(908.7)1188139
BERGEPAINT 323.9(325.45)664254
BFUTILITIE 226.6(230.7)309272
BGRENERGY 61(60.65)44073
BHARATFIN 990.5(1011.55)636011
BHARATFORG 482.35(477)1618253
BHARTIARTL 337.3(334.5)5180570
BHEL 68.85(70.25)7810193
BIOCON 630.45(631.85)1476768
BIRLACORPN 564.1(568.85)18146
BLISSGVS 167.8(170.85)1880466
BLUEDART 3286.85(3291.2)1073
BLUESTARCO 614.65(611.95)37946
BOMDYEING 115.6(110.1)1963400
BOSCHLTD 19704(19476.35)8856
BPCL 335.6(340.05)4886802
BRFL 9.35(9.05)172514
BRIGADE 206.05(209.95)34617
CADILAHC 350(347.7)497887
CANBK 281.05(280.5)3359442
CARERATING 1013.9(984.75)38932
CASTEXTECH 1.2(1.25)360060
CASTROLIND 151(151.2)479720
CCL 269.3(269.25)14250
CEATLTD 1265.7(1259.45)295323
CENTRALBK 36.1(36.8)2824741
CENTURYPLY 184.55(175.1)503189
CENTURYTEX 890.5(896.65)303127
CERA 2609.85(2625.55)1793
CESC 658.4(653.95)306740
CHAMBLFERT 163.7(158.3)938858
CHENNPETRO 267.55(269.9)439041
CHOLAFIN 1194.4(1198.95)232177
CIPLA 513.25(510.1)1252439
CLNINDIA 404.35(406.05)6290
COALINDIA 233(232.65)2292058
COLPAL 1325.9(1303.55)515428
COROMANDEL 461.55(455.6)148242
CORPBANK 28.9(29.05)159735
COX&KINGS 172.05(170.4)155807
CRISIL 1649.1(1637.65)28809
CUB 192.15(191.95)630182
CUMMINSIND 854.75(860.5)431175
CYIENT 606.4(603.9)37333
DABUR 421.15(421.5)1089796
DBCORP 177.2(182.3)212160
DBREALTY 29.1(30.1)373701
DCBBANK 177.5(177.5)810633
DCMSHRIRAM 353.25(362.3)65586
DEEPAKFERT 145.3(143.65)339071
DELTACORP 258.15(262)3825056
DEN 70.2(70)120874
DENABANK 13.75(13.9)1813914
DHANUKA 423.85(416.45)10500
DHFL 224.1(227.15)4514692
DISHTV 39.65(39.95)3217779
DIVISLAB 1520.45(1473.25)1072651
DLF 183.55(182.1)9198151
DREDGECORP 444.5(451.65)330213
DRREDDY 2600.4(2603.1)390414
DYNAMATECH 1500.25(1477.4)366
ECLERX 1082.2(1049.45)3148
EDELWEISS 179.4(178.65)596481
EICHERMOT 20556.1(20291.05)102143
EIDPARRY 224.95(223.65)88510
EIHOTEL 187.1(190.05)50032
ELECTCAST 21(20.95)93246
ELGIEQUIP 252.5(251.2)13075
EMAMILTD 423.55(421.4)68315
ENGINERSIN 125.45(124.9)771811
EROSMEDIA 84.2(84.3)199761
ESCORTS 744.65(739.6)1296883
ESSDEE 19.55(20.5)13810
ESSELPACK 107.55(108.05)25554
EVEREADY 181.7(181.25)44697
EXIDEIND 261.25(259.85)501292
FCONSUMER 42.9(43.25)1270425
FDC 174.1(173)33265
FEDERALBNK 95.65(96.9)9038333
FINCABLES 449.45(448.05)25922
FINPIPE 535.9(532.95)14539
FLFL 390.2(390.05)32997
FORTIS 139.95(139.2)1189523
FSL 47.05(47.35)1272063
GAIL 343.9(341.35)2754189
GATI 82.7(83.05)192654
GDL 116.25(118.4)85981
GEPIL 813.5(813.6)7274
GESHIP 324.95(317.45)333913
GET&D 312.2(295.25)80138
GILLETTE 6495.6(6499.55)3026
GLAXO 1483(1464.55)12102
GLENMARK 667.85(656.7)571292
GLOBOFFS 13.55(13.6)888
GMDCLTD 87.75(88)31378
GMRINFRA 16.75(16.85)22063352
GODFRYPHLP 891.25(906.65)75058
GODREJCP 779.5(773.9)793139
GODREJIND 543.25(537.8)192236
GODREJPROP 735.35(742.1)181594
GPPL 93.4(95.15)72074
GRANULES 90.55(90.8)505800
GREAVESCOT 122(121.8)274153
GREENPLY 143.5(140.95)88375
GRINDWELL 551.7(555.15)3875
GRUH 240.55(233.95)17924386
GSFC 112.65(112.3)1428626
GSKCONS 7524.4(7500.3)8988
GSPL 170.05(170.15)740826
GUJFLUORO 953.25(952.95)127844
GUJGASLTD 669.7(661.55)36669
GULFOILLUB 842.35(829.9)4347
GVKPIL 7.7(7.85)1106151
HATHWAY 31.1(31)502674
HAVELLS 688.05(681.75)985376
HCC 13.4(12.55)17751826
HCL-INSYS 24.85(24.8)600193
HCLTECH 935.85(938.4)916048
HDFC 1980.1(1994.95)2138302
HDFCBANK 2108.5(2116.8)1922885
HDIL 28.05(28.3)7670703
HEIDELBERG 149.8(150)41559
HEROMOTOCO 2919.5(2937.45)452293
HEXAWARE 320.35(329.35)1314604
HFCL 23.15(23)3792881
HIMATSEIDE 211.1(208.6)35237
HINDALCO 204(205.7)9291967
HINDCOPPER 49.2(49.6)375422
HINDPETRO 232.9(239)7617369
HINDUNILVR 1786.2(1785)1313981
HINDZINC 275.95(275.45)449963
HMT 19.45(19.9)700
HMVL 129.35(129.65)48214
HONAUT 21938.2(22010.85)1052
HOTELEELA 15.15(15.2)137048
HSIL 246.8(239.1)250102
HTMEDIA 46.9(46.9)3398208
IBREALEST 88.7(87.95)2343464
IBULHSGFIN 814.25(821.75)2883533
ICICIBANK 379.5(382.25)14497154
ICRA 3196.45(3181.1)386
IDBI 62.7(64.65)3624448
IDEA 37.1(36.95)10158441
IDFC 42.95(43.2)3688826
IFBIND 832.8(834.5)1837
IFCI 14.65(14.8)1633628
IGARASHI 548.35(549.6)1280
IIFL 475.85(482.4)40352
IL&FSTRANS 11.55(11.6)789128
INDHOTEL 141.3(141.75)1309629
INDIACEM 88.1(88.4)3852097
INDIANB 251.65(253.45)914568
INDOCO 219.8(218.4)8431
INDUSINDBK 1565.9(1601.75)4377060
INEOSSTYRO 688.35(682.5)147
INFRATEL 285.05(290.35)3672383
INFY 679.7(676.1)9572493
INGERRAND 577.8(584.6)7131
INOXLEISUR 250.1(251.3)100140
INOXWIND 75(75.65)25614
INTELLECT 220.4(221.75)88410
IOB 14.7(14.65)230413
IOC 129.9(132)10687270
IPAPPM 457.1(463.2)15842
IPCALAB 782.1(777.05)89333
IRB 157.35(156.7)820346
ITC 289.6(290.4)10288580
J&KBANK 36.7(36.9)343440
JAGRAN 115.85(117.55)173806
JAICORPLTD 111.25(111.7)889459
JBCHEPHARM 300.65(302.9)18720
JBFIND 21.85(21.7)38642
JCHAC 1752.7(1782.25)766
JETAIRWAYS 242.8(244.2)4422435
JINDALPOLY 240.05(240.15)10072
JINDALSTEL 149.7(151.8)9809472
JISLJALEQS 67.65(66.75)4126063
JKCEMENT 704.65(698.9)15253
JKIL 129.05(127.75)645303
JKLAKSHMI 295.8(303.75)41380
JKTYRE 101.7(101.9)249254
JMFINANCIL 88.1(88.1)276164
JPASSOCIAT 7.4(7.45)4485474
JPINFRATEC 3.8(3.85)504010
JPPOWER 2.05(2.05)1624608
JSWENERGY 69.9(69.85)261997
JSWHL 2776.15(2655.45)10499
JUBILANT 716.95(717.15)261771
JUBLFOOD 1233.8(1234.15)853461
JUSTDIAL 490.65(486.85)971984
JYOTHYLAB 201.95(203.5)23845
KALPATPOWR 380.4(382.8)14856
KANSAINER 449.45(451.65)84528
KEC 288.85(284.9)154154
KESORAMIND 82.15(82.5)125217
KIRLOSENG 200.05(199.05)14013
KITEX 110.4(109.1)38379
KOLTEPATIL 262.45(266.1)84770
KOTAKBANK 1219.55(1238.25)1651443
KPIT 205.25(207.35)670036
KRBL 292.5(293.05)40993
KSCL 556.9(548.4)328836
KSK 1.55(1.55)808555
KTKBANK 115.3(113.9)2057320
KWALITY 7.9(7.85)915344
L&TFH 144.3(144.65)2483786
LAKSHVILAS 79.25(77.1)930513
LAOPALA 216.25(218.35)14072
LAXMIMACH 5742.65(5719.05)566
LICHSGFIN 483.45(476.15)961932
LT 1392.6(1386.05)1063647
LUPIN 838(838.15)737445
M&M 733.2(726.3)2550750
M&MFIN 459.5(459.5)986643
MAGMA 107.45(107.8)78827
MAHINDCIE 242(241.9)43146
MAHLIFE 389.05(390.65)51812
MANAPPURAM 98.75(95.65)3651127
MANPASAND 85.5(84.9)97319
MARICO 387.1(383.75)1236628
MARKSANS 28.1(27.65)1427568
MARUTI 7391.6(7492.9)452699
MAYURUNIQ 393.95(393.55)13103
MCLEODRUSS 112.95(113.9)120819
MERCK 3347.9(3246.85)37522
MHRIL 214.25(206.05)117570
MINDACORP 151.05(149.95)47922
MINDTREE 812.25(823.45)1017956
MMTC 29(28.9)503542
MOIL 167.3(167.5)54244
MONSANTO 2602.8(2615.65)2094
MOTHERSUMI 161.95(161.95)3423750
MOTILALOFS 686.4(686.2)40351
MPHASIS 903.55(904.95)375233
MRF 66700.7(66070.35)4018
MRPL 71(71.3)1114366
MTNL 15.3(15.25)1332884
MUTHOOTFIN 524.55(516.75)1543255
NATCOPHARM 685.7(686.85)75318
NATIONALUM 62.75(62.9)3118288
NAUKRI 1586(1628.7)397172
NAVKARCORP 50.2(50.6)120433
NCC 92.7(90.65)12740442
NETWORK18 39.9(39.8)163248
NHPC 25.55(25.95)2782061
NIITTECH 1151.95(1162.25)447760
NITINFIRE 1.75(1.75)100398
NLCINDIA 67.35(68)711587
NMDC 91.1(91.25)6126238
NTPC 148.1(146.55)12784001
OBEROIRLTY 460.05(457.65)309824
OFSS 3635.6(3599.1)22784
OIL 173.75(175.8)510036
OMAXE 212.9(212.8)275285
ONGC 143.25(145.3)7131028
ORIENTBANK 99(99.25)2781703
ORIENTCEM 78.55(79.7)42154
ORISSAMINE 905.6(922.5)4847
PAGEIND 23176.35(23262.8)34167
PARSVNATH 8(8.1)817812
PCJEWELLER 80.8(81.2)7305947
PEL 2305.05(2341.9)266252
PERSISTENT 562.3(565.05)105368
PETRONET 214.05(214.4)3435172
PFC 108.05(108.25)8814468
PFIZER 2748.65(2736.85)18948
PFS 17.75(17.8)597320
PGHH 9995.65(9982.45)3926
PHOENIXLTD 568.3(575.15)1282875
PIDILITIND 1115.15(1098.1)847082
PIIND 858.25(855.9)36902
PNB 81.25(80.7)15125630
POWERGRID 195.65(197.6)2019221
PRAJIND 137.9(144.9)7558122
PRESTIGE 220.5(226.1)282439
PRSMJOHNSN 88.15(86.35)102412
PTC 91.75(90.6)480546
PUNJLLOYD 4.05(4.05)453920
PURVA 82.2(84.3)167715
PVR 1636.25(1612.7)553487
RADICO 410.1(409.3)266744
RAIN 117.15(115.7)896128
RAJESHEXPO 569.4(570.9)186261
RALLIS 167.95(168.9)329640
RAMCOCEM 630.05(625.7)207259
RAMCOSYS 271.75(272)18099
RATNAMANI 908.85(907.45)664
RAYMOND 809.2(804.8)495685
RCF 66.85(62.7)8239349
RCOM 13.85(13.8)51883452
RECLTD 122.85(120.85)9190816
REDINGTON 83.05(85.75)141634
RELAXO 753.5(740.9)14885
RELCAPITAL 217.75(217.1)4292256
RELIANCE 1107.5(1110.75)4080283
RELINFRA 305.95(300.6)4522648
RENUKA 11.3(11.2)505619
REPCOHOME 419.4(424.1)454848
RIIL 336.75(338)168891
RKFORGE 516(516.55)10719
RNAVAL 13.7(13.75)706709
ROLTA 7.85(7.9)1685365
RPOWER 29.7(29.7)4945517
RTNPOWER 3.6(3.6)1200396
RUCHISOYA 8.15(8.25)713791
SADBHAV 226.65(222.35)134155
SADBHIN 94.5(96.25)7887
SAIL 52.45(52.25)7453857
SANOFI 6231.4(6224.75)2292
SBIN 305.55(305.3)16295468
SCHAEFFLER 5681.1(5646.7)965
SCHNEIDER 98.75(99.1)27711
SCI 45.25(45.65)235131
SHARDACROP 299.9(300)7456
SHILPAMED 384.5(385.05)4682
SHK 175.1(171.95)391654
SHOPERSTOP 526.25(504.95)56913
SHREECEM 16496.15(16345.4)9641
SHRIRAMCIT 1596.85(1580.95)2421
SIEMENS 1071.05(1053.55)355342
SIMPLEXINF 191.15(189.95)21909
SINTEX 11.6(11.7)1008453
SITINET 10.4(10.6)75999
SJVN 24.8(25.1)1985789
SKFINDIA 1935.3(1936.2)237461
SMLISUZU 635.25(641.95)5559
SNOWMAN 34.55(34.8)60349
SOBHA 475.5(481.3)303377
SOMANYCERA 363.5(366.75)53266
SONATSOFTW 298.15(305.1)77409
SOUTHBANK 15.85(15.4)42508365
SPARC 188.1(186.5)315801
SREINFRA 35.75(36.15)3285621
SRF 2050(2036.75)380385
SRTRANSFIN 1186.35(1209.95)876768
STAR 480.05(476.3)1478612
STCINDIA 132(133.1)95798
SUNDARMFIN 1496.4(1487.8)18566
SUNDRMFAST 517.05(522.35)38582
SUNPHARMA 444.6(448.75)3672333
SUNTV 590.05(588.9)727989
SUPREMEIND 1077.95(1047.25)72113
SUVEN 226.5(225.25)136917
SUZLON 5.45(5.35)16730278
SWANENERGY 99.6(98.3)227875
SYMPHONY 1133.55(1128.65)8939
SYNDIBANK 40.45(40.7)2655663
SYNGENE 548.1(564.9)463046
TAKE 148.75(148.45)45429
TATACHEM 699.25(697.15)204863
TATACOFFEE 99.15(97.55)280757
TATACOMM 518.05(520.8)281157
TATAELXSI 969.5(970.05)473621
TATAGLOBAL 214.15(212.6)715378
TATAMOTORS 185.75(183.05)16961888
TATAMTRDVR 98.05(96.9)3309742
TATAPOWER 74.9(74.35)1704653
TATASPONGE 833.7(830)131476
TATASTEEL 480.4(479.2)7081000
TATASTLBSL 37.2(35.45)397714
TBZ 64.35(65.4)41460
TCS 1888.55(1886.95)3053461
TECHM 694.55(693.7)1454656
TEXRAIL 57.9(57.3)120923
THERMAX 1144.8(1138)9038
THOMASCOOK 233.95(234.7)68972
TIDEWATER 5370.7(5371.85)301
TIMKEN 590.5(590.6)48677
TITAN 966.7(952.95)2450895
TNPL 236.45(239.5)27784
TORNTPHARM 1856.5(1830.2)595646
TORNTPOWER 260.25(261.65)838857
TREEHOUSE 4.6(4.65)9921
TRIDENT 70.95(67.7)3217527
TRITURBINE 113(110)168468
TTKPRESTIG 7532.9(7463.2)3802
TTML 3.95(3.95)613674
TV18BRDCST 38.15(37.8)1843168
TVSMOTOR 540.15(539.65)653168
TVSSRICHAK 2459.25(2452.75)417
TVTODAY 368.75(371.4)3916
UBL 1378.45(1385.3)620011
UCOBANK 20.8(21.15)609814
UFLEX 269.25(267.55)32509
ULTRACEMCO 3818.2(3817.25)138524
UNICHEMLAB 195.85(194.05)23142
UNIONBANK 92.8(92)5790987
UNITECH 2.05(2)3066224
UPL 773.1(764.8)2401210
VAIBHAVGBL 719(727.8)7253
VAKRANGEE 37.85(36.05)1801343
VEDL 195.45(194.75)8256271
VIDEOIND 3.1(3.1)72242
VIJAYABANK 49.45(49.7)358826
VINATIORGA 1602.35(1615.55)9246
VIPIND 499.1(501.6)144759
VOLTAS 539.35(535.15)1070036
VRLLOG 283.55(278.65)29420
VSTIND 3189.55(3172.1)886
VTL 1088.4(1079.55)3721
WABAG 320.35(279.5)2329782
WABCOINDIA 6482.55(6379.35)3406
WELCORP 134.05(134.25)71416
WELSPUNIND 61.55(61.25)255807
WHIRLPOOL 1468.55(1460.85)68181
WIPRO 325.75(329)3099392
WOCKPHARMA 517.1(510.35)868139
WONDERLA 265.75(262.15)22254
ZEEL 451.35(451.25)3412584
ZEELEARN 34.8(34.5)36790
ZYDUSWELL 1332.9(1325.95)2845

ఆధార్‌తో బడిపిల్లల అనుసంధానం



- 58 లక్షల మంది విద్యార్థులకు వర్తింపు
- హాజరు, ప్రవేశాల వివరాలకు ఉపయోగం

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఆధార్‌తో అనుసంధానం చేయాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు బడుల విద్యార్థులకు దీన్ని వర్తింపజేయాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50వేల వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలున్నాయి. వీటిలో 58 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. ఆధార్‌ను అనుసంధానంలో భాగంగా విద్యార్థుల వేలి ముద్రలతో పాటు ఐరిస్ వివరాలు సేకరించనుంది. ఈ మేరకు ఆయా పాఠశాలల్లోనే ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయనుంది. ఆధార్ ఎన్‌రోల్ చేసుకోని విద్యార్థులెవరైనా ఉంటే.. తక్షణమే నమోదు చేయనుంది. ఇందుకోసం 1200 బయోమెట్రిక్ మిషన్లు, ఉద్యోగులను నియమించనుంది. విద్యార్థుల ఆధార్ వివరాలు అనుసంధానం చేయడం ద్వారా భవిష్యత్తులో అనేక అంశాల్లో పారదర్శకత పాటించేందుకు వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు. అన్ని పాఠశాలల్లోనూ విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆధార్ అనుసంధానం ప్రముఖ పాత్ర పోషించనుంది. అదే విధంగా విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ లెక్కల్లోనూ ఆధార్ ఎంతో ఉపయోగపడనుంది. విద్యార్థి ఏ స్కూల్లో ఉన్నాడు..? ఒక వేళ చదువు మానేశాడా..? వంటి వివరాలు కూడా తెలుసుకునే వీలుంటుంది. ఈ ప్రక్రియను ఆధార్ సంస్థతో కలిసి చేసేందుకు పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయని ఓ అధికారి తెలిపారు.



తెలంగాణ వెరీ 'గుడ్డు'

- కోడిగుడ్ల వినియోగంలో దేశంలోనే టాప్!
- ఏడాది తలసరి వినియోగం 180
- పట్టణాల్లోనే అధికం
- ఏపీలో 119 మాత్రమే.. 12తో అత్యల్పంగా రాజస్థాన్
- నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ నివేదిక

హైదరాబాద్ సిటీ, జనవరి10 (ఆంధ్రజ్యోతి): భోజనంలో అంచుకు బాయిల్డ్ ఎగ్ ఉంటే బహు బాగు. అదే ఆమ్లెట్టయితేనా మరీ సూపరు! ఇంకా బిర్యానీ.. కర్రీ.. బజ్జీ.. ఫ్రైడ్ రైస్.. ఇలా ఏ రూపంలోనైనా 'గుడ్డు' ఉంటే బొజ్జలోకి ఓ ముద్ద ఎక్కువే దిగుతుంది. మన రాష్ట్ర ప్రజల్లో చాలామంది దీన్నే 'బలంగా' నమ్ముతున్నారట! 'సండే హో యా మండే రోజ్ ఖావో అండే' అనే నినాదాన్ని మనవాళ్లు 'వంట'బట్టించుకున్నారట! ఇది నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (నెక్) అంటున్న మాట. దేశవ్యాప్తంగా కోడిగుడ్ల వినియోగంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని 'నెక్' నివేదిక పేర్కొంది. రాష్ట్రంలో కోడిగుడ్ల తలసరి వినియోగం ఏడాదికి 180 అని తేల్చింది. ఇది జాతీయ పౌష్టికాహార సంస్థ(ఎన్ఐఎన్) చెప్పిన తలసరి వినియోగానికి సమానం అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా రోజుకు 22 కోట్ల కోడిగుడ్లు ఉత్పత్తి అవుతుండగా.. అందులో తెలంగాణ వాటా 3.2 కోట్లు అని నెక్ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో రోజుకు 1.7కోట్ల కోడిగుడ్లను వినియోగిస్తుండగా.. అందులో హైదరాబాద్‌లోనే 55 లక్షల కోడిగుడ్లను తింటున్నారట. రాష్ట్రంలో కోడిగుడ్ల వినియోగం ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లోనే ఉందని.. మొత్తం వినియోగంలో 70% వాటా వారిదేనని నెక్ బిజినెస్ మేనేజర్ సంజీవ్ చింతావర్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కోడిగుడ్ల తలసరి వినియోగం 119 మాత్రమేనని 'నెక్' వెల్లడించింది. రెండోస్థానంలో ఉన్న తమిళనాడు (123) తర్వాత ఏపీనే ఉంది. కర్ణాటకలో తలసరి వినియోగం 84 కాగా కేరళలో 81, మహారాష్ట్రలో 80, పశ్చిమబెంగాల్ 66, ఒడిసా 59, ఛత్తీస్‌గఢ్ 58గా ఉంది. మధ్యప్రదేశ్(29), గుజరాత్(20), రాజస్థాన్ (12)లో గుడ్ల వినియోగం మరీ తక్కువ ఉంది.

విస్తృతంగా వినియోగించాలి

దేశ వ్యాప్తంగా కోడిగుడ్ల వినియోగం పెరగాల్సి ఉంది. తెలంగాణ ప్రజల్లో చాలామంది మాంసాహార ప్రియులు. ఆరోగ్యం పట్ల మంచి అవగాహనతో ఉంటారు. అందుకే కోడిగుడ్లను బలవర్ధకమైన ఆహారంగా వారు గుర్తించారు. దేశంలో టాప్‌లో ఉన్నారు. ప్రభుత్వం కూడా వివిధ సంక్షేమ పథకాల్లో భాగంగా విద్యార్థులకు, మహిళలకు ఉచితంగా కోడిగుడ్లను సరఫరా చేస్తోంది. మున్ముందు 'నెక్' ఆధ్వర్యంలో మరింత విస్తృత ప్రచారం నిర్వహించానికి కృషి చేస్తున్నాం.

-సంజీవ్ చింతావర్,
'నెక్' బిజినెస్ మేనేజర్

'నెక్' ప్రకారం గుడ్డు ఇలా..

బ్రేక్‌ఫాస్ట్‌గా కోడిగుడ్లను ఉడికించి గానీ.. అమ్లెట్‌గా, బ్రెడ్ ఆమ్లెట్‌గా గానీ తీసుకోవచ్చు బరువు తగ్గాలనుకున్నవారు రోజుకు రెండు కోడిగుడ్లను తీసుకోవడం మంచిది షుగర్‌తో బాధపడుతున్న వారు రోజుకు రెండు కోడ్లను తీసుకోవచ్చు. ఉడికించిన గుడ్లను ఇష్టపడని వారు ఆమ్లెట్‌ల రూపంలో తీసుకోవచ్చు.

నీటి కొరత తప్పదా!?

ఈసారి డెడ్ స్టోరేజీని తోడాల్సిందేనా!!.. శ్రీశైలంలో మిగిలింది మరో 5 టీఎంసీలే

- సాగర్‌లోనూ అడుగంటుతున్న నిల్వలు
- మరో ఆరు మాసాల అవసరాలు ఎలా?
- నీటి నిర్వహణ తీరుపై బోర్డు ఆందోళన
- రెండు రాష్ట్రాల అధికారులపైనా అసంతృప్తి
- పోతిరెడ్డిపాడు నీటి వివరాలపై ఆదేశం?



హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది కృష్ణా బేసిన్‌లోని ఆలమట్టి నుంచి నాగార్జున సాగర్ వరకూ ప్రాజెక్టులన్నీ నిండాయి. అయినా.. సీజన్ ముగియడానికి ఆరు మాసాల ముందే నీటి కొరత తలెత్తింది. ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టు ఖాళీ అయింది. సాగర్‌లో కూడా నీటి మట్టాలు గణనీయంగా పడిపోతున్నాయి. ప్రస్తుతం రబీ పంటలు సాగులో ఉన్నాయి. వేసవి అవసరాలు కూడా తీరాల్సి ఉంది. ఉన్న నీరు అప్పటి వరకూ సరిపోతుందా? అనే ఆందోళన నెలకొంది. రిజర్వాయర్లలోని ప్రస్తుత పరిస్థితిని అంచనా వేస్తే.. ఈ ఏడాది డెడ్ స్టోరేజీ నీటిని తోడాల్సిన అవసరం ఉంటుందని అర్థమవుతోంది. శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి ఎత్తు 885 అడుగులు కాగా, ప్రస్తుతం 838 అడుగుల వరకు నీటి మట్టం ఉంది. ప్రాజెక్టు కనీస నీటి నిల్వ మట్టం (ఎండీడీఎల్) 834 అడుగులు. అంటే, కేవలం 5.309 టీఎంసీలు మాత్రమే ఉంది. ఇక, సాగర్‌లో ప్రస్తుతం 542 అడుగుల నీటి నిల్వ ఉంది. దీని ఎండీడీఎల్ 510 అడుగులు. అంటే.. ఇంకా 32 అడుగుల నీటి నిల్వలు ఉన్నాయి. ఇవి 62 టీఎంసీలకు సమానమని అధికారులు అంచనా వేశారు. రెండు రిజర్వాయర్లలోనూ కలిపి 67 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఈ నీటితోనే సాగర్ ఎడమ, కుడి కాల్వల పరిధిలోని పంటలతోపాటు ఏఎమ్మార్పీ, కల్వకుర్తి, హంద్రీ-నీవా, గాలేరు-నగరి తదితర ప్రాజెక్టుల పరిధిలో రబీ పంటలు సాగు చేయాలి. పంటలు చేతికి రావడానికి నాలుగు మాసాల సమయం పడుతుంది. ఆ తర్వాత, వచ్చే వేసవిలో తాగునీటి అవసరాలను కూడా తీర్చాల్సి ఉంది. ఇందుకు కనీసం 100 టీఎంసీలు అవసరమని ఇరు రాష్ట్రాల ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు. ఆ మేర నీరు రిజర్వాయర్లలో అందుబాటులో లేదు. సాధారణంగా, కరువు పరిస్థితుల్లో ముఖ్యంగా తాగునీటి ఎద్దడి ఎదురైనప్పుడే ఎండీడీఎల్ దిగువలోని నీటిని తోడుతారు. ఈసారి రిజర్వాయర్లన్నీ నిండినా.. సీజన్ చివరి దశకు రాక ముందే వాటిలోని నీటిని ఖాళీ చేసేశారు. కాగా, నీటి కేటాయింపులు, వినియోగం తీరును తప్పుబడుతూ ఇరు రాష్ట్రాలపై కృష్ణా బోర్డు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. కేటాయించిన నీటి కంటే ఎక్కువ ఉపయోగిస్తూ, సంబంధిత సమాచారాన్ని తమకు అందించడం లేదన్న అభిప్రాయాన్ని బోర్డు అధికారులు వ్యక్తం చేసినట్టు తెలిసింది. ముఖ్యంగా, పోతిరెడ్డిపాడు నుంచి తీసుకెళుతున్న నీటికి సంబంధించిన సమాచారం రావడం లేదని, ఇప్పటికైనా దానిని సమర్పించాలని కోరినట్టు తెలిసింది.

చెన్నైకి 2 టీఎంసీలు ఇవ్వడం కష్టమేనా?

సాధారణంగా ప్రాజెక్టుల పరిధిలో మొదటి ప్రాధాన్యాన్ని తాగునీటికి ఇస్తారు. తర్వాత సాగునీటికి కేటాయింపులు ఉంటాయి. ప్రస్తుతం చెన్నై తాగునీటి అవసరాలకు కేవలం 2 టీఎంసీలు ఇవ్వడానికి కూడా ఆయా రాష్ట్రాలు ముందుకు రావడం లేదు. అధికారికంగా చెన్నైకి నీటిని సరఫరా చేయాల్సి ఉన్నా.. ఈ కోటా నీటిని కూడా ఇవ్వలేని పరిస్థితి ఎందుకు ఉందనే అంశంపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ఏటా చెన్నై తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం నుంచి తెలుగుగంగ ద్వారా 15 టీఎంసీలను అందించాల్సి ఉంది. ఇందులో, మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లు ఐదేసి టీఎంసీల చొప్పున చెన్నైకి ఇవ్వాలి. కానీ, ఈ ఏడాది ఇప్పటి వరకు చెన్నైకి కోటాలో నాలుగోవంతు నీరు కూడా వెళ్లలేదు. దాంతో, తమ అవసరాలను తీర్చడానికి నీటిని కేటాయించాలని తమిళనాడు అధికారులు కృష్ణా బోర్డుపై ఒత్తిడి తీసుకురావడం మొదలుపెట్టారు. ఈ విషయంపై అన్ని రాష్ట్రాల అధికారులతో బోర్డు సమావేశాన్ని నిర్వహించినా.. ఆశించిన ఫలితం కన్పించలేదు. మార్చి నాటికి కనీసం రెండు టీఎంసీల నీటినైనా చెన్నైకి తరలించాలని ఆంధ్రప్రదేశ్‌కు బోర్డు సూచించింది. అయినా.. ఆ నీటిని ఇవ్వడానికి ఏపీ ప్రభుత్వం పూర్తి సంసిద్ధతను వ్యక్తం చేయలేదు.

సీఐల సీనియారిటీపై లొల్లి

- ఒప్పందానికి విరుద్ధంగా ఏపీ క్యాడర్ సీనియారిటీ
- కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు
- అమలుచేస్తే తెలంగాణలో ఎక్కువగా ఏపీ పోలీసులు

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):తెలుగు రాష్ట్రాల మధ్య స్టేట్ క్యాడర్ పోలీస్ ఉద్యోగుల విభజనపై వివాదం తలెత్తింది. విభజనకోసం ఆంధ్రప్రదేశ్ రూపొందించిన సీఐల సీనియారిటీ జాబితా సరిగా లేదని, దాన్ని పరిగణనలోకి తీసుకోరాదని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు విభజన వ్యవహారాల కార్యదర్శి రామకృష్ణారావు డీఓపీటీకి లేఖ రాశారు. స్టేట్ క్యాడర్ పోస్టుల విభజనపై రెండు రాష్ట్రాల సబ్ కమిటీ సమావేశమై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సర్వీస్ నిబంధనల ప్రకారం సీనియారిటీ జాబితాను రూపొందించాలని నిర్ణయించింది. బాధ్యత ఆంధ్రప్రదేశ్‌కు అప్పగిస్తూ... 2017 అక్టోబర్‌లో మంగళగిరిలోని ఏపీ డీజీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అయితే ఒప్పందానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్యాడర్ పోలీస్‌ల సీనియారిటీ జాబితా ఉందని, సీఐల సీనియారిటీ రూపొందించడంలో డీఐజీ రేంజ్‌ని యూనిట్‌గా తీసుకోలేదని తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రూపొందించిన జాబితాను పరిగణనలోకి తీసుకుంటే న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని, విభజన ప్రక్రియ ఆలస్యమవుతుందని డీఓపీటీకి రాసిన లేఖలో తెలంగాణ వివరించింది. ఆ జాబితా ప్రకారం విభజన చేస్తే ఎక్కువ మంది ఏపీకి చెందిన వారు తెలంగాణకు వచ్చే అవకాశం ఉందని, సీనియారిటీలు తారుమారయ్యే అవకాశం ఉందని, ఇది తెలంగాణ పోలీస్ ఉద్యోగులకు నష్టమని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కొత్తగా ఎక్కువ సంఖ్యలో పోస్టులు ఉన్నందునే జాబితాను ఈ రకంగా రూపొందించారని తెలంగాణ పోలీస్‌శాఖ అభిప్రాయపడుతోంది. సీనియారిటీ జాబితాపై తెలుగు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదిరే వరకు స్టేట్ క్యాడర్‌లో ఉన్న పోలీసు ఉద్యోగుల విభజన తేలే అవకాశం కనిపించడం లేదు.

ఆ స్థానాలు ఎవరికో?

- ఖమ్మం, భువనగిరి, మహబూబాబాద్‌లపై దృష్టి
- నల్లగొండ స్థానంపై సీనియర్ల నజర్!
- లోక్‌సభ సీట్లపై కాంగ్రెస్‌లో చర్చ
- ఫిబ్రవరిలోనే అభ్యర్థుల ప్రకటన?

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రకటనలో జాప్యం కారణంగా భారీ మూల్యం చెల్లించిన కాంగ్రెస్ పార్టీ.. లోక్‌సభ ఎన్నికల్లో ఆ తప్పును సరిదిద్దుకునే ప్రయత్నాలు చేస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపై ఏఐసీసీ కసరత్తు ప్రారంభించడంతో గెలుపు అవకాశాలున్న స్థానాల్లో అభ్యర్థులెవరన్న చర్చ కాంగ్రెస్‌లో జోరుగా నడుస్తోంది. శాసనసభ ఎన్నికల ఫలితాలే ప్రాతిపదికగా తీసుకుంటే.. ఖమ్మం, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల్లో ప్రజాఫ్రంట్‌కు ఆధిక్యత ఉంది. భువనగిరి లోక్‌సభ పరిధిలో 3శాతం, నల్లగొండ లోక్‌సభ పరిధిలో ఏడు శాతం మేరకు ఓట్లు టీఆర్ఎస్ కంటే తక్కువగా వచ్చాయి. మిగిలిన లోక్‌సభ స్థానాల పరిధిలో ప్రజాఫ్రంట్ పది శాతం పైగానే ఓట్ల తేడాతో వెనుకబడి ఉంది. ఈ నేపథ్యంలో గెలుపు అవకాశాలున్న ఖమ్మం, మహబూబాబాద్, భువనగిరి, నల్లగొండ స్థానాల్లో అభ్యర్థులు ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. ఖమ్మం లోక్‌సభ టికెట్ కోసం కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి తన వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఈ నియోజకవర్గం నుంచి ఆమె 1999 నుంచి 2009 వరకు ఎంపీగా ఉన్నారు. 2009లో టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వర్‌రావు చేతిలో ఓటమిపాలయ్యారు. ఎన్నికల పొత్తులో భాగంగా 2014లో ఈ సీటును కాంగ్రెస్ పార్టీ సీపీఐకి వదులుకుంది. కాగా.. రేణుకకు ఎంపీ టికెట్ ఇవ్వొద్దంటూ కొత్తగూడెం, పాలేరు ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, కందాళ ఉపేందర్‌రెడ్డిలు సూచించడంతో ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయం రసకందాయంలో పడింది. స్థానిక వ్యాపారవేత్త వి.రాజాను రంగంలోకి దించే ఆలోచన కూడా చేస్తున్నట్లు టీపీసీసీ ముఖ్యనేతలు చెబుతున్నారు. ఎన్నికల పొత్తులో భాగంగా ఖమ్మం సీటును టీడీపీ కూడా కోరే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గమైన మహబూబాబాద్ సీటును కేంద్ర మాజీ మంత్రి రవీంద్రనాయక్, ఎమ్మెల్సీ రాములునాయక్, బాలూ నాయక్ తదితరులు ఆశిస్తున్నట్లు సమాచారం. ఇక భువనగిరి సీటు కోసం కూడా నేతలు పోటీ పడుతున్నారు. కొంత కాలంగా టీపీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి ఈ నియోజకవర్గంలో పని చేసుకుంటున్నారు. ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కీ గౌడ్ కూడా ఈ సీటును ఆశిస్తున్నట్లు చెబుతున్నారు. పొన్నాల లక్ష్మయ్య, మరో బీసీ నేత కూడా సీటు కోసం పోటీ పడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇక నల్లగొండ లోక్‌సభ స్థానానికీ గట్టి పోటీనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. తాను పోటీ చేయనున్నటుగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. జానారెడ్డి కూడా పోటీ పడుతున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. తాను కాకుంటే.. కుమారుడు రఘువీర్ పేరును ప్రతిపాదిస్తున్నట్లు చెబుతున్నారు. మరోవైపు శాసనసభ ఎన్నికల సమయంలోనే నల్లగొండ లోక్‌సభ టికెట్టు ఇస్తామని పార్టీ నేత పటేల్ రమేష్‌రెడ్డికి టీపీసీసీ నాయకత్వం హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. అదేసమయంలో నల్లగొండ నుంచే సీఎం కేసీఆర్ కూడా లోక్‌సభకు పోటీ చేసే అవకాశం ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ నుంచి కనీసం ఆరు లోక్‌సభ స్థానాలు గెలుచుకోవాలన్న పట్టుదలతో ఉన్నట్లు నేతలు చెబుతున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకూ ఐదుగురు చొప్పున ఆశావహులు సిద్ధంగా ఉన్నారని, ఈ నెలాఖరుకల్లా కసరత్తు పూర్తి కానుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఫిబ్రవరిలోనే అభ్యర్థుల ప్రకటన ఉండే అవకాశం ఉందంటున్నాయి.

● వెబ్‌సైట్‌లో ఎస్‌జీటీల రివైజ్డ్ జాబితా

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్టులో భాగంగా సెకండరీ గ్రేడ్ టీచర్ ఇంగ్లిష్ మీడియం పోస్టుల తుది ఎంపిక జాబితాను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఎంపికైన అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చామని సెక్రటరీ ఎ.వాణిప్రసాద్ వెల్లడించారు. ఇదిలా ఉండగా మండల్ ప్లానింగ్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీలో భాగంగా ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 14న కమిషన్ వెబ్‌సైట్ ద్వారా లాగిన్ అయ్యి జోనల్ ఎంపికకు ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని పేర్కొన్నారు.

సాయుధ పోరాట 'బాల కొరియర్' ఇకలేరు

- కవి, రచయిత, గాయకుడు వయ్యా సామేలు మృతి



వయ్యా సామేలు

హైదరాబాద్ సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి, రచయిత, గాయకుడు.. తెలంగాణ సాయుధ పోరాటంలో బాల కొరియర్‌గా పనిచేసిన వయ్యా సామేలు(79) ఇకలేరు. కొంత కాలంగా కేన్సర్‌తో బాధపడుతున్న ఆయన గురువారం జగద్గిరిగుట్టలోని స్వగృహంలో కన్నుమూశారు. సాయంత్రం స్థానిక శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి. ఆయన స్వగ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లా దేవరుప్పల. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజాగాయకుడిగా పేరుపొందిన రాజారామానికి ఆయన స్వయానా తమ్ముడే. అన్న ప్రోద్బలంతో బాల్యంలోనే రైతాంగ పోరాటానికి మద్దతుగా నిలిచి కొరియర్‌గా మారారు. చాన్నాళ్లు అభ్యుదయ రచయితల సంఘం నగర అధ్యక్షుడిగా సేవలందించారు. వయ్యారి పాటలు, జన గర్జన, గళగర్జన, ప్రజావాణి నాబాణి, పోరుగీతం, హరితహారం, ప్రజాకంటకులు అనే పలు పుస్తకాలు రాశారు. సామేలు మరణం అభ్యుదయ రచయితల సంఘానికి తీరని లోటని తెలుగు యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు కందిమళ్ల ప్రతాపరెడ్డి, ప్రముఖ కవి రాపోలు సుదర్శన్, నాళేశ్వరం శంకరం తదితరులు నివాళులు అర్పించారు.

సీసీఎల్ఏ రద్దు...!

- స్టాంప్స్, రిజిస్ట్రేషన్స్, సర్వే సెటిల్‌మెంట్ కూడా
- రెవెన్యూలో విలీనం కానున్న కమిషనరేట్లు

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): భూపరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం (సీసీఎల్ఏ) రద్దు కానుందా..? అదే దారిలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, సర్వే సెటిల్‌మెంట్ కమిషనరేట్లు ఇతర శాఖల్లో విలీనం కానున్నాయా!? ఇందుకు 'ఔను' అనే అంటున్నాయి అధికార వర్గాలు. తెలంగాణలో అక్కర్లేని విభాగాధిపతుల కార్యాలయాలన్నీ రద్దు చేసి, సచివాలయ స్థాయిలో ఆయా శాఖల్లో కలిపేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. సచివాలయ స్థాయిలో మంత్రుల కోసం శాఖల ఏకీకరణ చేయాలని సీఎం కేసీఆర్ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. రెవెన్యూ అనుబంధ విభాగాలను ప్రయోగాత్మకంగా విలీనం చేసుకొని, ఫలితాలు ఎలా ఉంటాయో చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం సచివాలయ స్థాయిలో 32 శాఖలు; వందకుపైగా అనుబంధ విభాగాలు (కమిషనరేట్లు/డైరెక్టరేట్లు) ఉన్నాయి. సమీకృత సచివాలయం నిర్మించిన తర్వాత మిగిలిన శాఖల విభాగాలు సచివాలయంలో కలిసే అవకాశాలున్నాయి. ప్రస్తుతం మండలం, డివిజన్, జిల్లా, కమిషనరేట్, సెక్రటేరియట్ అనే ఐదంచెల పాలన వ్యవస్థ ఉంది. సచివాలయ స్థాయిలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. జీవోలు, పాలసీలు రూపొందించినా.. దాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయించడం కమిషనరేట్లు/డైరెక్టరేట్ల పని. ఇకముందు నిర్ణయాలు నేరుగా సచివాలయం నుంచి క్షేత్రస్థాయికి వెళ్లనున్నాయి. నేరుగా సీఎం కార్యాలయమే పాలనపై దిశానిర్దేశం చేస్తోంది. దాంతో, సమీకృత సచివాలయ ప్రతిపాదనల్లో భాగంగా ప్రయోగాత్మకంగా సీసీఎల్ఏ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే సెటిల్‌మెంట్ కమిషనరేట్లను సచివాలయంలో కలిపేయనున్నారు. నిజానికి, నాలుగున్నరేళ్ల కిందటే సీసీఎల్ఏను మూసేయాలని ప్రభుత్వం యోచించింది. అప్పట్లో ఓ కీలక అధికారి సీసీఎల్ఏ అవసరం లేదని సిఫారసు చేసినట్లు సమాచారం.

అమల్లోకి ధరణి

భూ రికార్డుల నవీకరణలో భాగంగా ప్రభుత్వం ప్రతిపాదించిన 'ధరణి' ప్రాజెక్టును కార్యక్షేత్రంలోకి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) రంగంలోకి దిగింది. సీఎంవో ఆదేశాలతో రెండు రోజులుగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. ధరణి సాఫ్ట్‌వేర్‌తో పరిగి, వికారాబాద్, నకిరేకల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా భూముల రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది. వాటి పరిధిలో మ్యుటేషన్ ప్రక్రియ ఏవిధంగా ఉంది? మ్యుటేషన్ కాగానే కొత్త పాస్ పుస్తకాల జారీకి ఇండెంట్ వెళుతోందా.. లేదా వంటి అంశాలను పరిశీలించడానికి శుక్రవారం రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారీ వికారాబాద్ జిల్లాలోని పరిగిలో పర్యటించనున్నారు. ధరణి సాఫ్ట్‌వేర్‌లో ప్రస్తుతం ఉన్న లోటుపాట్లను సవరించిన వెంటనే ఆ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించే అవకాశాలున్నాయి.

సిబ్బంది సర్దుబాటు

సీసీఎల్ఏ విలీనం తర్వాత భూ పరిపాలన పేరుతో ప్రత్యేక విభాగాన్ని సృష్టించే అవకాశాలున్నాయి. సిబ్బందిని సీనియారిటీ క్రమంలో సచివాలయంలో సర్దుబాటు చేసిన తర్వాత.. మిగిలిన సిబ్బందిని స్థానికత ఆధారంగా జిల్లాలకు పంపించనున్నారు.

స్పీకర్ ఎవరు?



- సీఎం కేసీఆర్ పెదవి దాటని మాట
- మంత్రి పదవి ఆశావహుల్లో ఉత్కంఠ
- గతంలో స్పీకర్, మండలి చైర్మన్ బీసీలకే
- ఈసారి రెండూ రెడ్డి సామాజిక వర్గానికేనా!?

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రెండో శాసనసభ స్పీకర్ ఎవరు? అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి నెల రోజులు పూర్తయినా సభాపతి విషయంలో సందిగ్ధం కొనసాగుతోంది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక వంటి రాజ్యాంగ ప్రక్రియల నిర్వహణకు 17 నుంచి అసెంబ్లీ సమావేశమవుతోంది. ఇందుకు మరొక్క వారమే ఉన్నా.. స్పీకర్ ఎవరో తేలక మంత్రి పదవుల ఆశావహులు ఉత్కంఠకు గురవుతున్నారు. స్పీకర్ పదవి కేటాయింపు, కేబినెట్ కూర్పు.. ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్న వ్యవహారం కావటమే ఇందుకు కారణం. జనవరి రెండో వారంలోకి అడుగుపెట్టినా.. మంత్రివర్గ విస్తరణపై స్పష్టత రాలేదు. సీఎం కేసీఆర్ నోటి నుంచి ఇప్పటి వరకూ మంత్రివర్గ విస్తరణ, స్పీకర్ పదవిపై కనీసం ప్రతిపాదన రూపంలోనైనా ఎవరి పేర్లూ బయటికి రాలేదని తెలుస్తోంది. ఆయన మనసులో ఏం ఉందో అంతుచిక్కడం లేదని టీఆర్ఎస్ ముఖ్య నేతలు అంటున్నారు. మరోవైపు కేబినెట్ విస్తరణ, స్పీకర్ పదవికి సంబంధించి మీడియాలో పలువురి పేర్లు ప్రచారంలోకి వస్తుండడంతో ఆయా నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మంత్రి పదవి ఆశిస్తున్న ఎమ్మెల్యేలు.. స్పీకర్ పదవిపై పెదవి విరుస్తున్నారు. స్పీకర్ పదవికి ఉన్న పరిమితుల దృష్ట్యా ప్రజలకు దూరమవుతామనే ఆందోళన అందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. తొలి స్పీకర్ మధుసూదనాచారి ఎన్నికల్లో ఓడిపోయిన సెంటిమెంట్ కూడా ఆ పదవిపై విముఖతకు మరో కారణంగా నిలుస్తోంది. స్పీకర్ పదవి దక్కుతుందని మీడియాలో ప్రచారంలోకి వస్తున్న పలువురు ఎమ్మెల్యేలు.. వివిధ మార్గాల ద్వారా తాము ఆ పదవి చేపట్టటానికి సుముఖంగా లేమని, మంత్రి పదవి దక్కకపోతే ఎమ్మెల్యేగానే ఉంటామని అధినేత కేసీఆర్‌కు సమాచారం చేరవేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఏ ప్రాతిపదికన అంటే..

స్పీకర్ పదవిపై పార్టీ ఎమ్మెల్యేల్లో విముఖత ఉన్నా.. 18న ఎవరో ఒకరికి ఆ పదవి దక్కడం లాంఛనమే. సీఎం కేసీఆర్ ఒకవేళ ఆ పదవిని ఆఫర్ చేస్తే, కాదు.. కూడదు అనే ధైర్యం ఎవరికీ ఉండదనే అభిప్రాయం టీఆర్ఎస్ ముఖ్యుల్లో ఉంది. రాజకీయ, సామాజిక, జిల్లా సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని ఆయన స్పీకర్ పదవి కోసం అభ్యర్థిని ఎంపిక చేస్తారని చెబుతున్నారు. టీఆర్ఎస్ తొలి ప్రభుత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మధుసూదనాచారిని స్పీకర్ పదవి వరించింది. అదే జిల్లా నుంచి కడియం శ్రీహరికి ఉప ముఖ్యమంత్రి పదవి; చందూలాల్‌కు మంత్రి పదవి దక్కింది. ఈసారి స్పీకర్ పదవి దక్కే జిల్లాకు మరో మంత్రి పదవి దక్కుతుందా అనే చర్చ పార్టీ శ్రేణుల్లో విస్తృతంగా జరుగుతోంది. మధుసూదనాచారి బీసీ సామాజిక వర్గానికి చెందినవారు. మండలి చైర్మన్‌గా బీసీ సామాజిక వర్గానికి చెందిన కె.స్వామిగౌడ్ ఉండగానే, అదే బీసీ సామాజిక వర్గానికి చెందిన మధుసూదనాచారిని స్పీకర్‌గా నియమించారు. తొందరలోనే మండలి చైర్మన్ స్వామిగౌడ్ ఎమ్మెల్సీగా పదవీ విరమణ చేయబోతున్నారు. ఆయనను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి పోటీ చేయిస్తారని ప్రచారం టీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతోంది. ఇదే నిజమైతే స్వామిగౌడ్ ఎమ్మెల్సీ పదవి రెన్యువల్ అనుమానమే. ఒకవేళ ఆయన ఎమ్మెల్సీ పదవి రెన్యువల్ చేయకుండా, లోక్‌సభ బరిలో దించితే మాత్రం, మండలికి కొత్త చైర్మన్ నియామకం అనివార్యమవుతుంది. మాజీ స్పీకర్ కేఆర్ సురేశ్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి, స్వామిగౌడ్ స్థానంలో మండలి చైర్మన్‌గా నియమిస్తారనే ప్రచారం ఆయన టీఆర్ఎస్‌లో చేరిన కొత్తలో వినిపించింది. ఈ సామాజిక సమీకరణంపై ఆధారపడి స్పీకర్ ఎంపిక ఉంటుందని తెలుస్తోంది. గతంలో మాదిరిగా బీసీ సామాజిక వర్గానికి మండలి చైర్మన్, స్పీకర్ పదవులు ఇస్తారా? లేక వేర్వేరు సామాజిక వర్గాలకు కట్టబెడతారా!?రెండూ రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తారా? అనే విషయంలో స్పష్టత లేదు. స్పీకర్ పదవికి తెలుగుతో పాటు ఆంగ్లం, ఉర్దూ భాషలపై కొంత పట్టు, న్యాయ శాస్త్రంపై అవగాహన కీలకమవుతాయని టీఆర్ఎస్ అధిష్ఠానం ముఖ్యులు అంగీకరిస్తున్నారు. ఈ లెక్కల ప్రకారమే రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటి వరకు సీఎం నుంచి ఎవరికీ సమాచారం వెళ్లలేదని తెలుస్తోంది. ఈ పదవిపై సస్పెన్స్ తప్పకపోవచ్చనే చర్చ టీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతోంది.

వ్యాపారులకు తాయిలం

(మూడోపేజీ తరువాయి)

రూ 40లక్షల దాకా ఉన్న ఏ సంస్థా జీఎస్టీ చెల్లించనవసరం లేదని, ఇది చిన్న, మధ్య తరగతి వ్యాపార సంస్థలన్నింటికీ పెద్ద ఊరట అని ఆర్థికమంత్రి జైట్లీ చెప్పారు. దీని వల్ల ప్రభుత్వ ఆదాయంలో రూ.5200 కోట్ల కోత పడుతుందన్నారు. ఈ మధ్యే దేశీయ వ్యాపారవర్గాలకు ఊరటనిస్తూ ఈ-కామర్స్ నిబంధనలను కేంద్రం కఠినతరం చేసింది. ముఖ్యంగా ఆన్‌లైన్ ట్రేడింగ్ జరిపే అమెజాన్, వాల్‌మార్ట్ లాంటి సంస్థలు ఒకే వ్యాపార కంపెనీ నుంచి 25 శాతానికి మించి ఉత్పత్తులు విక్రయించరాదని, అంతేకాక- ఏ కంపెనీతోనూ ప్రత్యేకంగా టై-అప్ పెట్టుకుని నేరుగా మార్కెటింగ్ చేయరాదని ఆంక్షలు పెట్టింది. ఇది అనేక చిన్న, మధ్య తరహా సంస్థలకు ఊరటనిచ్చే నిర్ణయంగా వ్యాపార వర్గాలు అభివర్ణించాయి. అంతేకాక- దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే ఎంఎస్ఎంఈల (మైక్రో, చిన్న-మధ్యతరహా వ్యాపార సంస్థల) రుణాల పునర్వ్యవస్థీకరణకు కూడా ఆర్బీఐ అనుమతి ఇచ్చింది. జనవరి 1 నాటికి రూ 25కోట్లుండే రుణాలను పునర్వ్యవస్థీకరించుకోవచ్చని తెలిపింది. జీఎస్టీని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అనేకమార్లు దీన్ని సరళీకరించింది. గత నెలలో 23 వస్తువులపై శ్లాబులను గణనీయంగా తగ్గించారు. సగటు జీఎస్టీ 15-16 శాతం ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారు. బహుశా సార్వత్రిక ఎన్నికల వేళకు దీన్ని ఒక కొలిక్కితీసుకొచ్చే అవకాశాలున్నాయి. అంటే ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్లో ఇందుకు సంబంధించిన కీలక ప్రతిపాదనలను చేర్చవచ్చంటున్నారు.

కేటీఆర్‌తో ఎమ్మెల్యేల మర్యాదపూర్వక భేటీ

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. పంచాయతీ ఎన్నికలు, రానున్న లోక్‌సభ ఎన్నికలు, వేములవాడ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై కేటీఆర్‌తో చర్చించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటరామిరెడ్డికి కేటీఆర్ సూచించారు. తెలంగాణలో పెట్టుబడుల కోసం జర్మనీ పారిశ్రామికవేత్తల జాబితాను రమేశ్.. కేటీఆర్‌కు అందజేశారు. నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ కూడా కేటీఆర్‌ను కలిశారు.

ఇంతకంటే దారుణం ఉంటుందా?: విజయశాంతి

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రైతులను బంధువుల్లా ఆదుకుంటున్నామని చెప్పే కేసీఆర్ పాలనలో ప్రతిరోజు 40 మంది రైతులు మరణిస్తున్నారని కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి అన్నారు. ఈ విషయాన్ని అధికారిక నివేదికలే స్పష్టం చేశాయంటే.. ఇంతకంటే దారుణం ఉంటుందా? అని మండిపడ్డారు. వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునే వరకు రైతుబంధు, రైతుబీమా పథకాలు ప్రవేశపెట్టకుండా చోద్యం చూసిన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దోషి అనాలా? క్రిమినల్ అనాలా అని ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

'ఈడబ్ల్యూఎస్'పై న్యాయపోరాటం: కృష్ణయ్య

రాంనగర్/హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): రిజర్వేషన్లు అడగని ఆర్థిక బలహీనవర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ బిల్లు ఒక్క రోజులోనే లోక్‌సభలో.. మరుసటి రోజే రాజ్యసభలో ఆమోదం పొందడం పార్లమెంటు చరిత్రలో రికార్డు సృష్టించిందని ఎద్దేవా చేశారు. బీసీ భవన్‌లో గురువారం జరిగిన 14 బీసీ సంఘాల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ.. ఈడబ్ల్యూఎస్ బిల్లును వెనక్కి తీసుకోకపోతే న్యాయపోరాటం చేస్తామన్నారు.

సచార్ సిఫారసులతోనే ముస్లింలకు న్యాయం

» విచారణ కమిషన్ చైర్మన్ సుధీర్

హైదరాబాద్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ముస్లింలకు ఇతరులతో సమానంగా అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని ముస్లింలపై ఏర్పాటైన విచారణ కమిషన్ చైర్మన్ జి.సుధీర్ తెలిపారు. మైనారిటీ సమస్యలపై గురువారం ఇక్కడ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే సచార్ కమిటీ, కుండూ కమిటీలు నివేదికలు ఇచ్చాయని, ఈ కమిటీల సిఫారసులతో ముస్లింలకు సమాన అవకాశాలు కల్పించవచ్చన్నారు.

సౌకర్యాలున్న రైళ్లు నడపాలి : ఎంపీ వినోద్

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : కాజీపేట-కాగజ్‌నగర్ మధ్య టాయిలెట్ సౌకర్యం ఉన్న రైళ్లను నడపాలని కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన రైల్వే యూజర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

లోక్‌సభ ఎన్నికలకు సీఈఓ ప్రతిపాదనలు

» 350 కోట్లతో సీఈఓ ప్రతిపాదనలు

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) కార్యాలయం సమాయత్తమవుతోంది. ఈ మేరకు లోక్‌సభ ఎన్నికలకు రూ.350 కోట్ల వ్యయం కోసం ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు రూ.275 కోట్లు ఖర్చయినట్లు సీఈఓ కార్యాలయ అధికారులు తెలిపారు. కాగా రూ.350 కోట్ల అంచనా వ్యయంతో లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు వారు పేర్కొన్నారు.

ఓబీసీలకు క్రీమీలేయర్ ఎత్తివేయరా?: వీహెచ్

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు 10శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్రం జనాభాలో అధికశాతం ఉన్న ఓబీసీల రిజర్వేషన్ల పెంపుపై ఆలోచించకపోవడం విచారకరమని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ అన్నారు. ఓబీసీలపై విధించిన క్రీమీలేయర్‌ను ఎత్తివేసే విషయాన్ని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గురువారం గాంధీ భవన్‌లో వీహెచ్ విలేకరులతో మాట్లాడారు. కేంద్రం అసలు ఉద్యోగాలే భర్తీ చేయనప్పుడు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎందుకని ప్రశ్నించారు. ఓబీసీలపై ఉన్న వార్షిక క్రీమీలేయర్ రూ.8లక్షల పరిమితిని ఎత్తివేస్తామని హామీ ఇవ్వాలని రాహుల్ గాంధీని కోరారు.

సస్పెన్షన్‌పై ఆంటోనీ ఆశ్చర్యపోయారు: సర్వే

న్యూఢిల్లీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సీనియర్ నాయకుడినైన తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై ఏఐసీసీ నేత ఏకే ఆంటోనీ ఆశ్చర్యపోయారని సర్వే సత్యనారాయణ తెలిపారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏఐసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ ఆంటోనీని కలిశానన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిపై తాను చేసిన వ్యాఖ్యలకు ఆయన వివరణ కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్‌కు ఉత్తమ్ శనిలా దాపురించాడని, ఆయన వల్ల పార్టీ మునిగిపోయిందని అభిప్రాయపడ్డారు. పీసీసీ అధ్యక్షుడిపై చర్య తీసుకోవాలని కోరగా.. ఆరోపణలన్నీ లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఆంటోనీ కోరినట్లు వివరించారు.

దుబాయి సభను జయప్రదం చేయండి: టీపీసీసీ

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శుక్రవారం దుబాయిలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రవాసులకు టీపీసీసీ పిలుపునిచ్చింది. యూఏఈలోని దుబాయి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో రాహుల్ సభ ఉంటుందని టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ వినోద్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఫసల్ బీమా.. పెద్ద కుంభకోణం!: కోదండరెడ్డి

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనతో రిలయన్స్, ఎస్సార్ వంటి ప్రైవేటు బీమా కంపెనీలే లాభపడ్డాయని.. పంట నష్టపోయిన రైతులకేమీ మేలు జరగలేదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపించారు. రైతులను ఆదుకుంటామంటూ మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాని ఫసల్ బీమా యోజన ఓ పెద్ద కుంభకోణమని.. ఇది రాఫెల్ కంటే పెద్దదని విమర్శించారు. గురువారం గాంధీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రైవేటు బీమా కంపెనీలు ఫసల్ బీమా యోజన ప్రీమియం కింద 2016లో రూ.9081 కోట్లు వసూలు చేశాయని, పంట నష్టపోయిన రైతులకు కేవలం రూ.638.5 కోట్లు మాత్రమే చెల్లించాయని చెప్పారు.

రాహుల్ రైతు పక్షపాతి: మల్లు రవి

ప్రజలకిచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతు రుణమాఫీ చేయడం ద్వారా ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ రైతుల పక్షపాతిగా నిలిచారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి కొనియాడారు. దేశంలోని రైతులంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, రాహుల్‌ని ప్రధానిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీని నాలుగు దఫాలుగా అమలు చేస్తే.. కాంగ్రెస్ ఏకకాలంలో చేసిందని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

పిండాలే అక్కడి బ్రాహ్మణులకు ఆహారం: ఇంద్రసేన

హైదరాబాద్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పెద్దలు చనిపోతే వారికి పెట్టే పిండాలనే ఆహారంగా తీసుకునే దుస్థితిలో కొంతమంది బ్రాహ్మణులు ఉన్నారని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు ఎన్.ఇంద్రసేనారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణుల జీవన స్థితిగతులపై పదేళ్ల క్రితం అధ్యయనం చేసిన సమయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని సోన్ అనే గ్రామంలో ఈ దుస్థితి కనిపించిందని చెప్పారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెడ్డి, వైశ్య, కాపు వంటి అగ్రకులాల్లోనూ పేదరికం ఉందన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ బిల్లు ఇలాంటి వారికి ఆసరాగా ఉంటుందన్నారు.

దేశానికి క్షిపణి రక్షణ



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

(మూడో పేజీ తరువాయి)

రూపొందించుకుంటున్నాం. ఉదాహరణకు ప్రతి పరిశోధనశాలలో ఉన్న శాస్త్రవేత్తల్లో 25 శాతం మంది.. భవిష్యత్తు టెక్నాలజీలపైనే పరిశోధనలు చేయాలి. వాటిని అభివృద్ధి చేయడానికి అవసరమైన వ్యూహాలను రూపొందించుకోవాలి. వచ్చే పదేళ్లలో పూర్తి స్వయం సమృద్ధి సాధించాలనేది మా లక్ష్యం. దానిని సాధిస్తామనే ధీమా మాకుంది.

☛ ఇతర దేశాలతో పోలిస్తే రక్షణ రంగంలో మనం ఎక్కడ ఉన్నాం? అభివృద్ధి చెందాల్సిన విభాగాలేమిటి?

అనేక రంగాల్లో మనం స్వయంసమృద్ధి సాధించాం. ఉదాహరణకు క్షిపణుల విషయంలో ఎవ్వరికీ తీసిపోం. రాడార్లు, సోనార్లు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్‌కు కావాల్సిన వ్యవస్థలు, ఏడబ్ల్యూడీలు, ట్యాంకులు వీటన్నింటిలోనూ చాలా అభివృద్ధి సాధించాం. తేలికపాటి యుద్ధవిమానాలను అభివృద్ధి చేసిన ఆరు దేశాల్లో మనమూ ఉన్నాం. అణు జలాంతర్గాములను అభివృద్ధి చేసిన దేశాల్లో మనమూ ఉన్నాం. అయితే కొన్ని బలహీనతలను అధిగమించాల్సి ఉంది. ఉదాహరణకు సెన్సర్ల విషయంలో మనం అభివృద్ధి సాధించాల్సి ఉంది. మెమ్స్ (మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్స్), నెమ్స్ (నానో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్స్) వంటి వాటిలో స్వయం సమృద్ధి సాధించాలి. దీని వల్ల మన సామర్థ్యం పెరగడమే కాదు.. దిగుమతులు కూడా తగ్గుతాయి. దీని కోసం మేము అనేక ప్రయత్నాలు చేస్తున్నాం. మెమ్స్, నెమ్స్ కోసం ఒక రిసెర్చ్ సొసైటీ ఉంది. ఇది చాలా సమర్థంగా పనిచేస్తోంది. దీనికి అవసరమైన మద్దతు ఇస్తున్నాం.

☛ భవిష్యత్తులో ఎలాంటి క్షిపణులు అభివృద్ధి చేయనున్నారు?

ఇది ప్రభుత్వ నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. అయినా, మనకు క్షిపణుల విషయంలో పూర్తి సామర్థ్యం ఉంది. అవసరమైనప్పుడు అవసరమైన క్షిపణులు తయారుచేయగలం.

☛ ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' పథకాన్ని ప్రకటించింది కదా.. దీనిని రక్షణ రంగంలో ఎలా అమలు చేస్తున్నారు?

రక్షణ రంగంలో అన్ని రకాల ఉత్పత్తులనూ ప్రభుత్వ సంస్థలే తయారుచేయలేవు. ప్రైవేటు రంగ భాగస్వామ్యం కూడా చాలా కీలకమైనది. అయితే ఈ రెండింటి మధ్య సమతౌల్యం ఉండాలి. ప్రభుత్వ రంగ సంస్థల దగ్గర మౌలిక సదుపాయాలు ఉంటాయి. ప్రైవేట్ సంస్థల వద్ద కొత్త కొత్త ఆలోచనలు ఉండాలి. ఈ రెండూ కలిసినప్పుడు కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయి. ఆకాశ్ క్షిపణినే తీసుకుంటే.. దీనిని ప్రభుత్వ రంగ సంస్థ బీడీఎల్ ఉత్పత్తి చేస్తుంది. దీనికి అవసరమైన 80 శాతం విడిభాగాలను ప్రైవేట్ సంస్థలు ఉత్పత్తి చేస్తున్నాయి. దీని వల్ల మనం విడిభాగాల కోసం ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఇదొక పద్ధతి. కొన్నిసార్లు.. కొన్ని రంగాల్లో ఇతర దేశాలతో కలిసి పనిచేయాల్సి వస్తుంది. వారి దగ్గర నుంచి మనకు కొంత నైపుణ్యం వస్తుంది. మన వల్ల వారికి కూడా ప్రయోజనం ఉంటుంది. ఇది రెండో పద్ధతి. మూడో పద్ధతిలో.. విదేశీ కంపెనీలు మన దగ్గరే మనకు అవసరమైన వ్యవస్థలను ఉత్పత్తి చేస్తాయి. ఈ మూడు పద్ధతుల ద్వారా మేకిన్ ఇండియా కార్యక్రమం విజయవంతమవుతోందనే చెప్పాలి.

☛ రక్షణ రంగంలో యువ పారిశ్రామికవేత్తలకు, స్టార్టప్ కంపెనీలకు ఎలాంటి ప్రోత్సాహం కల్పిస్తున్నారు?

కొత్త ఆవిష్కరణలే మన దేశాన్ని ప్రపంచం వేదికపై నిలబెడతాయి. అలాంటి ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి డీఆర్‌డీవో, భారత ప్రభుత్వం అనేక పథకాలను ప్రకటించాయి. దీని వెనుక ఉన్న ఉద్దేశాన్ని కూడా చెబుతాను. మనం కొత్త కొత్త ఉత్పత్తులను ఎగుమతి చేయాలనుకుంటాం. ఆ ఉత్పత్తులు అత్యున్నతమైనవి అయివుండాలి. వాటి ఎగుమతికి సులభమైన నిబంధనలుండాలి. అందుకే ఎగుమతి విధానాలను ప్రభుత్వం సులభతరం చేసింది. స్వదేశీ ఆవిష్కరణల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది. రక్షణ శాఖ ఐడెక్స్ అనే కార్యక్రమం ద్వారా స్టార్టప్స్‌ను ప్రోత్సహిస్తోంది. డీఆర్‌డీవో కూడా ఒక టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్‌ను ప్రారంభించింది. గత అక్టోబరులో 'డేర్ టు డ్రీమ్' అనే ఒక పోటీని రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ఈ పోటీలో ఆరు విభాగాలున్నాయి. విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ కంపెనీలు ఇలా ఈ ఆరు విభాగాల్లో ఎవరైనా తమకు వచ్చిన ఆలోచనలను పోటీకి పంపవచ్చు. మొదటి బహుమతి కింద రూ.10లక్షలు ఇస్తాం. గొప్ప ఆలోచన సాకారం కావడానికి నిధులనూ అందిస్తాం.

-స్పెషల్ డెస్క్

రక్షణ రంగంలో విశ్వవిద్యాలయాలు ఎలాంటి పాత్ర పోషించాలని భావిస్తున్నారు?

కొత్త ఆవిష్కరణలు రావాలంటే విద్యా సంస్థలు సహకరించాలి. అందుకే ప్రభుత్వం కొన్ని విద్యాసంస్థలను ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ ఎమినెన్స్ అండ్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా గుర్తించి ప్రోత్సాహం అందిస్తోంది. వీటితో మేం కలిసి పనిచేస్తున్నాం. మనకు రక్షణ రంగంలో కావాల్సిన ఉత్పత్తులను రూపొందించడం వీటి బాధ్యత. విశ్వవిద్యాలయాల స్థాయిలోనే కాదు. స్కూలు స్థాయి నుంచీ విద్యార్థులను ప్రోత్సహించాలి. దీని కోసమే కేంద్ర ప్రభుత్వం అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ప్రారంభించింది. వీటి నుంచి కూడా ఉత్తమమైన ఆవిష్కరణలు రావాలి.

నాగాయలంక క్షిపణి పరీక్ష కేంద్రం ఎక్కడిదాకా వచ్చింది?

కేంద్ర పర్యావరణశాఖ నుంచి కొన్ని మౌలిక అనుమతులు వచ్చాయి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోస్తా ప్రాంత నియంత్రణ చట్టంలో కొన్ని మార్పులు చేయాల్సి ఉంది. ఈ మార్పులు చేస్తే కేంద్ర పర్యావరణ శాఖ పూర్తిస్థాయి అనుమతులు ఇస్తుంది. ఈ క్షిపణి పరీక్ష కేంద్రం కోసం 500 కోట్ల రూపాయల దాకా పెట్టుబడి పెట్టి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ఆ తర్వాత వెయ్యి కోట్లకుపైగా పెట్టుబడులు వస్తాయి. అయితే- దీనిలో కాంట్రాక్టు ఉద్యోగులుగా తప్ప నేరుగా స్థానికులకు ఉపాధి లభించదు. కానీ పరోక్షంగా అనేక రకాలుగా రాష్ట్రానికి లబ్ధి చేకూరుతుంది. గార్డెనింగ్, కేటరింగ్, భవననిర్మాణం వంటి అనేక ఉపరంగాలలో స్థానికులను పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.

ఐడెక్స్ అంటే?



రక్షణ, ఏరోస్పేస్ రంగంలో సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించే ఉద్దేశంతో ఐడెక్స్ (ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్) అనే కార్యక్రమానికి రక్షణ శాఖ శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా డిఫెన్స్ ఇంక్యుబేటర్ల ఏర్పాటే లక్ష్యంగా దీన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా రక్షణ, ఏరోస్పేస్ రంగంలోని పరిశోధనలను ప్రోత్సహించేందుకు.. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు, స్టార్టప్స్, పరిశోధకులు, పరిశోధన సంస్థలకు, విద్యార్థులకు కేంద్రం ప్రత్యేకంగా నిధులు సమకూర్చనుంది. పరిశోధనలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించనుంది. ఐడెక్స్‌ను 2018 ఏప్రిల్‌లో ప్రధాని మోదీ ప్రారంభించారు. రక్షణ రంగానికి అవసరమైన ఆవిష్కరణలు చేసే సంస్థలకు రక్షణ శాఖ సహకారం అందించనుంది. ఇది డీఐవో (డిఫెన్స్ ఇన్నోవేషన్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో ఇది పనిచేయనుంది.

డేర్ టూ డ్రీమ్



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జ్ఞాపకార్థం, ఆయన జయంతి సందర్భంగా 'డేర్ టు డ్రీమ్' పేరుతో రక్షణ శాఖ ఏటా పోటీలను నిర్వహిస్తోంది. 2018 అక్టోబరులో ఈ పోటీలను రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, అటానమస్ సిస్టమ్స్, హైపర్ సోనిక్ టెక్నాలజీ, క్వాంటమ్ కంప్యూటింగ్, వంటి విభాగాలు ఉన్నాయి. ఆయా విభాగాల్లో తమకు వచ్చిన ఆలోచనలను విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ కంపెనీలు పోటీకి పంపవచ్చు. ఈ పోటీలో ఎంపికైన సంస్థకు మొదటి బహుమతి కింద రూ.10 లక్షలు, వ్యక్తులకు రూ.5 లక్షలు ఇస్తారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్స్



విద్యార్థుల్లో సృజన, నైపుణ్యాలను పెంపొందించి, వారి ఆలోచనలను పదును పెట్టేలా దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో కేంద్ర ప్రభుత్వం అటల్ టింకరింగ్ ల్యాబ్స్ (ఏటీఎల్)ను ఏర్పాటు చేయనుంది. అటల్ ఇన్నోవేషన్ మిషన్ కింద ల్యాబ్‌ల ఏర్పాటుకు మొదట రూ.10లక్షలు, ఐదేళ్ల కాలానికి నిర్వహణకు మరో రూ.10లక్షలు అందించనుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఏటీఎల్‌లను ఏర్పాటు చేసుకోవచ్చు. రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, అగ్రికల్చర్ కిట్స్, త్రీడీ ప్రింటర్లకు సంబంధించిన పరికరాలను ఈ ల్యాబ్‌లలో ఏర్పాటు చేస్తారు. 2020కల్లా పది లక్షల ఇన్నోవేటర్స్ తయారీ లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేస్తున్నారు.



విమానమెక్కిన చార్జీలు

థాయ్‌లాండ్‌కు ధర 8,900.. రాజమండ్రికి 18,105.. విశాఖకు శుక్రవారం 18,226..

» సంక్రాంతికి చుక్కలు చూపిస్తున్న చార్జీలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

హైదరాబాద్ నుంచి థాయ్‌లాండ్‌కు శుక్రవారం విమాన టిక్కెట్ ధర రూ.8,900. అదే సమయంలో హైదరాబాద్ నుంచి రాజమండ్రికి నేరుగా విమాన సర్వీసు టిక్కెట్ ధర ఎంతో తెలుసా? రూ.18,105. అలాగే హైదరాబాద్ నుంచి విశాఖకు శుక్రవారం ధర (గురువారం రాత్రి 10గంటలకు పేర్కొన్న వివరాల ప్రకారం) రూ.18,226గా ఉండగా.. శనివారం అది అమాంతం రూ. 18,477కు పెరిగిపోయింది. విజయవాడకు అసలు టిక్కెట్లే లేవు. ఈ ధరలు గంటగంటకూ పెరిగిపోతున్నాయి. సంక్రాంతికి జనమంతా సొంతూరు బాట పట్టడమే ఇందుకు కారణం. కోస్తాకు బస్సులు, రైళ్లతో పాటు విమానాలు కూడా కిక్కిరిసిపోతున్నాయి. గురువారం హైదరాబాద్ నుంచి కోస్తాకు వెళ్లే విమానాలన్నీ ఫుల్ అయ్యాయి. హైదరాబాద్ నుంచి విదేశాలకు వెళ్లేందుకు టిక్కెట్లు దొరుకుతున్నప్పటికీ కోస్తాలోని విశాఖ, విజయవాడ, రాజమండ్రికి మాత్రం ఆశలు సన్నగిల్లుతున్నాయి. శుక్రవారం ఆన్‌లైన్‌లో పరిశీలిస్తే థాయ్‌లాండ్‌తో పాటు సింగపూర్, మలేసియా, శ్రీలంక, దుబాయ్ కంటే రాజమండ్రి, విశాఖపట్నం,. విజయవాడకు అధికంగా విమాన టిక్కెట్టు ధరలు ఉండడం గమనార్హం.

బ్యాంకాక్‌లో నాలుగు రోజులు

హైదరాబాద్ నుంచి రాజమండ్రికి ఈ నెల 12న వెళ్లి.. 16న తిరిగి వచ్చేందుకు తక్కువ ధరలకు దేశీయ గమ్యస్థానాలను చేర్చే ఇండిగోలో చార్జీ రూ.23,662గా ఉంది. అదేసమయంలో.. సంక్రాంతికి ఎంచక్కా టూరిస్టు స్పాట్ థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ వెళ్లేవారికి బంపర్ ఆఫర్..! ఎయిరిండియాలో రౌండ్‌ట్రిప్ చార్జీ రూ. 16,414 మాత్రమే. రూ. 2,000 వీసా చార్జీ, అక్కడ హోటళ్లలో నాలుగు రోజులపాటు బస, పర్యాటక ప్రదేశాల సందర్శన ఖర్చు కలుపుకొన్నా.. రాజమండ్రి ఫ్లైట్ టికెట్ కంటే చాలా తక్కువ. ఇక ఇదే రోజుల్లో పలు దేశాల టికెట్ ధరలు (రానుపోను చార్జీలు కలిపి) చాలా తక్కువగా (శ్రీలంకకు రూ. 22,673, నేపాల్‌కు రూ. 19,449, మలేసియాకు రూ. 22,435, సింగపూర్‌కు రూ. 21,348) ఉన్నాయి.

హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు విమాన టిక్కెట్టు ధరలు ఇలా (గురువారం రాత్రి 10 గంటలకు)

తేదీ	థాయ్‌లాండ్	సింగపూర్	దుబాయ్	విశాఖపట్నం	రాజమండ్రి	విజయవాడ
	(2,420 కిమీ)	(3,300 కిమీ)	(2,554 కిమీ)	(502 కిమీ)	(430 కిమీ)	(283 కిమీ)
11వ తేదీ	రూ.8,990	రూ.14,776	రూ.17,248	రూ.18226	రూ.18105	టిక్కెట్లు లేవు
12వ తేదీ	రూ.8,900	రూ.16,840	రూ.16,952	రూ.18,477	రూ.14867	రూ.15,024

అలోక్‌కు ఉద్వాసన!

న్యూఢిల్లీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మను తిరిగి నియమిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన 48 గంటల్లోనే ఆయన అదృష్టం తారుమారైంది. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఉన్నతాధికార కమిటీ అలోక్‌వర్మను సీబీఐ నుంచి తప్పించాలని 2-1 మెజారిటీతో నిర్ణయించింది. జనవరి 31తో అలోక్ వర్మ నిర్దేశిత రెండేళ్ల పదవీకాలం ముగిసిపోతున్న తరుణంలో ఆయన్ను అర్ధంతరంగా తొలగించారు. ఇలా మధ్యలో ఉద్వాసనకు గురైన తొలి సీబీఐ డైరెక్టర్ ఆయనే. ఉన్నతాధికార కమిటీ నిర్ణయం వెలువడిన వెంటనే హోంశాఖ ఆయన్ను అగ్నిమాపక శాఖ డీజీగా నియమించింది. రెండున్నర నెలల పాటు తాత్కాలిక డైరెక్టర్‌గా పని చేసిన అదనపు డైరెక్టర్ ఎం.నాగేశ్వర్‌రావుకు తిరిగి సీబీఐ పగ్గాలు అప్పగించింది. ఆయన వెంటనే బాధ్యతలు స్వీకరించారు. సీబీఐ ప్రతిష్ఠను కాపాడేందుకు అలోక్‌వర్మను తప్పించడం అవసరమని త్రిసభ్య కమిటీలోని ప్రధాని మోదీ, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏకే సిక్రీ భావించగా, కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. నిరసన నోట్ సమర్పించారు. ఆశించినంత నిబద్ధతతో అలోక్ వర్మ పని చేయలేదని ప్రధాని అభిప్రాయపడ్డారు. అలోక్ వర్మను నిర్బంధ సెలవులో పంపాలని గత ఏడాది అక్టోబర్‌లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రెండు రోజుల క్రితం కొట్టేసింది. ఆయపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ప్రధాని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రతిపక్ష నేతతో కూడిన ఉన్నతాధికార కమిటీ తుది నిర్ణయం తీసుకోవాలని, అంతవరకు ఆయన ఎలాంటి విధాన నిర్ణయాలు తీసుకోకూడదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. గురువారం సాయంత్రం ప్రధాని నివాసంలో ఉన్నతాధికార కమిటీ సమావేశం జరిగింది. అలోక్‌వర్మ కేసులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గోగోయ్ తీర్పునిచ్చిన నేపథ్యంలో అదే అంశంపై కమిటీ సమావేశానికి రాకూడదని ఆయన నిర్ణయించుకున్నారు. తన ప్రతినిధిగా సీనియర్ న్యాయమూర్తి ఏకే సిక్రీని పంపారు. సీవీసీ నివేదికలో అలోక్ వర్మపై తీవ్ర ఆరోపణలు ఉన్నందువల్ల ఆయనను కొనసాగించడం సరైంది కాదని ప్రధాని, జస్టిస్ సిక్రీ అభిప్రాయపడ్డారు. అలోక్‌వర్మను కొనసాగిస్తే సీబీఐ పరువు ప్రతిష్ఠలు దిగజారుతాయన్నారు. ఈ వాదనతో మల్లికార్జున ఖర్గే ఏకీభవించలేదు. సీవీసీ నివేదికలపై దర్యాప్తు కమిటీని వేయాలని వాదించారు. 2-1 మెజారిటీతో అలోక్ తొలగింపు నిర్ణయాన్ని తీసుకున్నారు. అలోక్‌వర్మకు హైపవర్ కమిటీ ముందు వాదన వినిపించే అవకాశం ఇవ్వాల్సి ఉందని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ అభిప్రాయపడ్డారు. సీబీఐ డైరెక్టర్‌గా అలోక్‌వర్మను రెండురోజుల క్రితం పునఃప్రతిష్ఠించడంతో ప్రభుత్వానికీ, ఆయనకు మధ్య ఘర్షణ తీవ్రమైంది. బుధవారం బాధ్యతల్ని స్వీకరించిన అలోక్ వర్మ.. ఇన్‌చార్జి నాగేశ్వరరావు చేసిన బదిలీలన్నీ రద్దు చేసి, కొందరిని బదిలీ చేశారు. 'రాఫెల్'పైనా ఆయన దర్యాప్తునకు ఆదేశించనున్నారని ప్రచారం జరిగింది.



సీవీసీ నివేదికే ఆధారం?

ఉన్నతాధికార కమిటీకి సీవీసీ ఇచ్చిన నివేదికలో అలోక్‌వర్మపై ఎనిమిది రకాల అభియోగాలున్నాయి. కళంకితులైన అధికారులను సీబీఐలో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించారు. మాంసం ఎగుమతిదారు మొయిన్ ఖురేషీ కేసును, ఐఆర్‌సీటీసీ కేసును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించారు. ఖురేషీ వ్యవహారంలో రెండు కోట్లు చేతులు మారినట్లు రా గుర్తించింది. ఇందులో అలోక్ వర్మకు వ్యతిరేకంగా ప్రాథమిక ఆధారాలున్నాయని, ఆయనపై క్రిమినల్ కేసు దర్యాప్తు జరగాలని సీవీసీ వ్యాఖ్యానించింది. ఐఆర్‌సీటీసీ కుంభకోణంలో ఒక పేరును ఆయన ఉద్దేశ పూర్వకంగానే ఎఫ్ఐఆర్‌లో చేర్చకుండా వదిలేశారని ఆరోపించింది. రికార్డులు సమర్పించకపోవడం, తప్పుడు రికార్డులు సమర్పించడం లాంటి వ్యవహారాలకు అలోక్ వర్మ పాల్పడినట్లు తెలిపింది. గురుగ్రామ్‌లోని ఒక భూమి వివాదానికి సంబంధించి సీబీఐ ప్రాథమిక దర్యాప్తు చేపట్టిన తర్వాత 36 కోట్లు చేతులు మారాయని, అందులో అలోక్ వర్మ పాత్ర ఉందని ఆరోపించింది.

నాడు ఖర్గే వ్యతిరేకించారు...

తాజా పరిణామంపై కాంగ్రెస్ స్పందిస్తూ, "మోదీ సీబీఐ స్వతంత్ర డైరెక్టర్ ఆధ్వర్యంలో కానీ, జేపీసీ ద్వారా గానీ దర్యాప్తు అంటేనే భయపడుతున్నారని మరోసారి నిరూపితమైంది" అని వ్యాఖ్యానించింది. రాఫెల్ కుంభకోణంపై దర్యాప్తు జరపాలని 2018 అక్టోబరు 4న అరుణ్ శౌరి, యశ్వంత్ సిన్హా, ప్రశాంత్ భూషణ్‌లు సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మను కలిసి రాఫెల్ కుంభకోణంపై దర్యాప్తు చేయాలని కోరారు. ఆయన వారికి అపాయింట్‌మెంట్ ఇచ్చి మరీ ఫిర్యాదును స్వీకరించడంతో మోదీ సర్కారు అప్రమత్తమైంది. ఆ తర్వాత అక్టోబరు 23న ఆయన్ను సీబీఐ నుంచి బలవంతపు సెలవుపై పంపారు. తనను సెలవుపై పంపడాన్ని అలోక్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. 2017లో ఉన్నతాధికార కమిటీలో సభ్యుడిగా ఉన్న ఖర్గే అలోక్ వర్మ నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పుడు ఆయన్ను సమర్థిస్తున్నారు.

సీవీసీ నివేదిక ఆధారంగా సీబీఐ డైరెక్టర్‌ను తొలగించవద్దని సుబ్రహ్మణ్యస్వామి ప్రధానికి సూచించారు. ఇంకొక అధికారి ఇచ్చిన తప్పుడు నివేదిక ఆధారంగా సీవీసీ నివేదిక తయారైందని, దాని ఆధారంగా అలోక్ వర్మపై ఎలా చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు.

మోదీ అబద్ధాలకు బందీ: రాహుల్

ప్రధాని మోదీ తాను సృష్టించిన అబద్ధాలకు బందీ అయిపోయారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. రాఫెల్ కుంభకోణంలో అవినీతి ఆరోపణలు ఎక్కడ మెడకు చుట్టుకుంటాయోనని ఆయన భయపడిపోతున్నారని అన్నారు. "ఆయన నిద్ర పోలేరు. 30 వేల కోట్ల రూపాయలు వైమానిక దళం నుంచి దొంగిలించారు. అనిల్ అంబానీకి దోచి పెట్టారు. వరుసగా రెండుసార్లు సీబీఐ చీఫ్‌ను తొలగించారు. ఇవన్నీ చూస్తుంటే మోదీ తన అబద్ధాలకు బందీ అయిపోయారని అనిపిస్తోంది" అని ట్వీట్ చేశారు.

కూల్‌డ్రింక్‌ల కన్నా అన్నమే ప్రమాదం?



ఒక కప్పు అన్నంలో..
- 53.2 గ్రాముల కార్బోహైడ్రేట్లు
- 242 కెలోరీలు
- 4.4 గ్రాముల ప్రొటీన్లు
- 0.6 గ్రాముల ఫైబర్
- 0.4 గ్రాముల కొవ్వు ఉంటాయి.

అన్నం.. దాదాపు 200 కోట్ల మందికి ప్రధాన ఆహారం. 100 కోట్ల మందికి జీవనాధారం. భారత్, చైనా లాంటి దేశాల్లో శతాబ్దాలుగా ఆకలి తీర్చే అమృతం. ఇప్పుడు అదే విషంగా మారుతోందా? రక్తంలో చేరి రక్కసిలా పీడిస్తోందా? చాపకింద నీరులా మనిషిని కుంగదీస్తోందా? అంటే అవుననే అంటున్నాయి తాజా అధ్యయనాలు. కూల్‌డ్రింక్‌ల కన్నా అన్నమే ఎక్కువ ప్రమాదం అని పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. మధుమేహ వ్యాధి రావడానికి ఇది ప్రధాన కారణమవుతోందని చెబుతున్నాయి. బియ్యం తెల్లగా మెరవడానికి మిల్లుల్లో పాలిష్ చేయడం వల్ల ఉన్న పోషకాలన్నీ తౌడుగా మారిపోతున్నాయి. అలా పాలిష్ పెట్టిన బియ్యాన్ని మనం తినడం వల్ల పోషకాలు శరీరానికి అందక కేవలం గ్లూకోజ్ రూపంలో చక్కెర మాత్రమే రక్తంలో కలుస్తోంది. ఇది అంతకంతకూ పెరిగి చివరికి మధుమేహానికి దారితీస్తోందని హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ శాస్త్రవేత్తలు వెల్లడించారు. పరిశోధకులు చైనా, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియాలోని 3.5 లక్షల మందిని 20 ఏళ్ల పాటు పరీక్షించగా రోజూ ఒక కప్పు అన్నం తిన్న వారిలో వ్యాధి వచ్చే రేటు 11 శాతం పెరిగిందని పేర్కొన్నారు. అయితే, చిన్న కూల్‌డ్రింక్‌లోనైనా చక్కెర స్థాయి ఎక్కువగా ఉంటుందని, అలాంటిది అన్నాన్ని కూల్‌డ్రింక్ కంటే ప్రమాదమని చెప్పడాన్ని పలువురు ఖండిస్తున్నారు.

దొడ్డు బియ్యమే మేలు

బ్రౌన్ రైస్ తినడం వల్ల కొన్ని పోషకాలు ఒంటికి అంది ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉంటాయి. ఇక, సన్న బియ్యం కన్నా దొడ్డు బియ్యమే మేలు.

- క్వీ సన్ (ప్రొఫెసర్), హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్



'చిత్ర'మైన గిన్నిస్!

ఐదుగురు చిత్రకారులు నాలుగు గంటల్లో 950 మంది ముఖాలపై రంగుల చిత్రాలు గీసి గిన్నిస్ రికార్డు (2012లో ఇంగ్లండ్‌లో 680 మంది) బద్దలు గొట్టారు. చెన్నై కొళత్తూరులోని ఎవర్విన్ పాఠశాలలో గురువారం ఈ ఘనత చోటుచేసుకొంది. తమిళ ఫేస్ పెయింటర్లు రామచంద్రన్, అళగేశన్, ఆనందన్, విజయరాజ్, జాన్ విక్టర్‌ల అద్భుత ప్రతిభకు గిన్నిస్ బృందం ధ్రువీకరణ పత్రం అందించింది.

- చెన్నై, ఆంధ్రజ్యోతి



థియేటర్‌లో ప్రేమ పెళ్లి

చెన్నై, జనవరి 10(ఆంధ్రజ్యోతి): చెన్నైలోని రాయపేటలో ఉడ్‌ల్యాండ్ థియేటర్ అది. గురువారం ఉదయమే తమ అభిమాన హీరో రజనీకాంత్ సినిమా 'పేట్ట' విడుదల సందర్భంగా సందడిగా ఉంది. ఇంతలోనే పెళ్లి దుస్తులతో ఓ జంట అక్కడ ప్రత్యక్షమైంది. ఆ జంట రజనీకాంత్ కటౌట్ ముందు కూర్చోగానే మేళతాళాలు మోగాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రజినీ అభిమానులు అక్కడికి చేరారు. అందరి సమక్షంలో వరుడు అన్బరసు తాను ప్రేమించిన కామాక్షి మెడలో తాళి కట్టాడు. తంజావూర్‌లోని శాంతి థియేటర్ ముందు కూడా రజినీకాంత్ అభిమాన జంట పెళ్లి చేసుకుంది. రజనీకాంత్ సినిమాల విడుదల సందర్భంగా వినూత్న రీతిలో సందడి చేసుకునే ఆయన అభిమానులు.. పేట్ట విడుదల రోజు తమ జీవితంలో గుర్తుండిపోయే నిర్ణయం తీసుకున్నారు.



పీయూబీజీ వీడియో గేమ్‌కు బానిసై... తనను తానే తన్నుకున్నాడు!

జమ్ము, జనవరి 10: ప్లేయర్ అన్‌నోన్ బ్యాటిల్‌గ్రౌండ్ (పీయూబీజీ) ఒక ఆన్‌లైన్ వీడియో గేమ్. 100 మంది వరకు ఒకేసారి ఆడగల 'ప్రమాదకరమైన' ఆట! దక్షిణ కొరియా వీడియో గేమ్ కంపెనీ 'బ్లూహోల్' అనుబంధ 'పీయూబీజీ కార్పొరేషన్' ప్రవేశపెట్టింది. జమ్ముకు చెందిన ఓ ఫిట్‌నెస్ ట్రైనర్ పది రోజులుగా ఈ ఆటాడుతూ బానిసైపోయాడు. ఆటలో తొలి రౌండ్ పూర్తి చేశాడో లేదో పిచ్చోడైపోయాడు. తనను తానే చితక్కొట్టుకుని... తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. జమ్ములో ఇది మొదటి కేసు కాదు... ఆరోదట! ఆస్పత్రికి రానివాళ్లు ఇంకా చాలామందే ఉంటారని భావిస్తున్నారు. పిల్లలు ఒంటరిగా ఉంటున్నా, గంటల తరబడి మొబైల్ ఫోన్‌తో గడుపుతున్నా కనిపెట్టుకుని ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.



'నెలసరి గుడిసె' ఉసురు తీసింది

కాఠ్మాండు, జనవరి 10: నెలసరి సమయంలో మహిళలను ఊరు ఆవల గుడిసెలో ఉంచే దురాచారం మూడు నిండు ప్రాణాలను బలితీసుకుంది. చలి నుంచి రక్షణగా ఏర్పాటు చేసుకున్న బొగ్గుల కుంపటే వారి ఉసురు తీసింది. ఆ గుడిసెకు చిన్న కిటికీ కూడా లేకపోవడంతో కుంపటి నుంచి వెలువడిన పొగ కారణంగా ఊపిరి ఆడక తల్లి, ఆమె ఇద్దరు కుమారులు నిద్రలోనే ప్రాణాలు వదిలారు. నేపాల్‌లో చోటు చేసుకుందీ విషాదం. నెలసరి సమయంలో మహిళలను ఊరు అవతల ఉండే గుడిసెల్లో ఉంచే దురాచారం అక్కడ కొన్ని సామాజిక వర్గాల్లో ఇప్పటికీ ఉంది. బజురా జిల్లాలో అంబా బొహోరా (35) కూడా అలాగే తన 9, 12 ఏళ్ల వయసున్న కొడుకులతో కలిసి ఊరు బయట గుడెసెలోకి వెళ్లింది. నాలుగోరోజు రాత్రి భోజనాలయ్యాక కొడుకులతో కలిసి నిద్రించింది. ఉదయం ఆమె అత్త వచ్చి తలుపులు తీసి చూసేసరికి ముగ్గురూ విగతజీవులుగా పడివున్నారు.



17రోజులు కాపు కాసి.. 'ఏటీఎం' దొంగను పట్టుకుంది

ముంబై, జనవరి 10: ఏటీఎం నుంచి డబ్బు తీసేందుకు సాయం చేస్తానన్నవాడే డబ్బు కాజేశాడు. ఎలాగైనా ఆ మోసగాణ్ని పట్టుకోవాలని 17 రోజుల పాటు అదే ఏటీఎం వద్ద కాపుకాసి కేటుగాణ్ని పట్టుకుంది. ముంబైలోని బంద్రాకు చెందిన రెహానా షేక్.. డిసెంబరు 18న ఆఫీసుకు వెళ్లేప్పుడు ఒక ఏటీఎం వద్దకు వెళ్లింది. సాంకేతిక సమస్య రావడంతో ఒక వ్యక్తి సాయం చేసేందుకు ముందుకొచ్చాడు. కానీ డబ్బులు రాకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆమె ఆఫీసుకు వెళ్లి చూసుకోగానే.. తన ఖాతా నుంచి రూ.10 వేలు విత్‌డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. వెంటనే రెహానా పోలీసులకు ఫిర్యాదు చేస్తూ ఆఫీసుకు వెళ్లే ముందు ప్రతిరోజు అదే ఏటీఎం వద్ద కాపు కాసింది. అలా 17 రోజుల నిరీక్షణ తర్వాత నిందితుడు భూపేంద్రమిశ్రా పట్టుబడ్డాడు.



సిక్కింలో తొలిసారి కెమెరాకు చిక్కిన రాయల్ బెంగాల్ టైగర్

పేరులోనే రాజసాన్ని కలిగివున్న ఈ రాయల్ బెంగాల్ టైగర్ తొలిసారి సిక్కింలో సీసీ కెమెరా కంట పడింది. తూర్పు సిక్కింలోని పంగోలఖ వైల్డ్ లైఫ్ శాంక్చురీలో ఈ పులి జాడ కనిపించింది. హిమాలయ శ్రేణులవైపు రాయల్‌బెంగాల్ టైగర్ల వలసపై అధ్యయనానికి ఈ చిత్రాలు ఉపకరిస్తాయని అటవీ అధికారులు చెబుతున్నారు.



సినీ తారలతో నరేంద్రుడు

బాలీవుడ్ దర్శక నిర్మాతలు, యువ నటీనటులు గురువారం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీని కలిశారు. దర్శక నిర్మాతలు కరన్‌జోహార్, మహావీర్‌జైన్ ప్రధానితో ఈ భేటీని ఏర్పాటు చేశారు. జాతి నిర్మాణంలో యువ హిందీతారల సహకారాన్ని తీసుకోవాల్సిందిగా ప్రధానికి సూచించారు.

పాత మిత్రులతో దోస్తీకి సిద్ధం

- వాజ్‌పేయి బాటలోనే బీజేపీ
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

చెన్నై, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఒకవైపు మిత్రులు దూరమవుతూ.. మరోవైపు సొంత బలం తగ్గుతోందన్న సంకేతాల నేపథ్యంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాత మిత్రులతో దోస్తీకి సిద్ధంగా ఉన్నాం' అని ప్రకటించారు. తమిళనాడుకు చెందిన బీజేపీ కార్యకర్తలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ మాట చెప్పారు. ఇది కేవలం తమిళనాడు రాజకీయాలపై చేసిన వ్యాఖ్యలు కావని... దేశవ్యాప్తంగా కొత్త పొత్తులపై మోదీ సంకేతాలు పంపారని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో బీజేపీ తమిళనాట డీఎంకే, అన్నాడీఎంకేలతో దోస్తీ చేసింది. ఆ పార్టీల పేర్లు ప్రస్తావించకుండా పాత మిత్రులతో దోస్తీకి సిద్ధంగా ఉన్నామని మోదీ తెలిపారు. ఎన్నికల్లో ప్రజలతో పొత్తుపెట్టుకునేందుకే తాము ఇష్టపడతామంటూనే.. పాత మిత్రులను స్వాగతించేందుకు బీజేపీ రెడీగా ఉందని చెప్పారు. "మాజీ ప్రధాని వాజ్‌పేయి ఇరవైయేళ్ల కిందటే విజయవంతమైన కూటమిని ఏర్పాటు చేశారు. జాతీయ, ప్రాంతీయ పార్టీలు పరస్పరం కలిసికట్టుగా ప్రజా సంక్షేమం కోసం పాటుపడవచ్చని ఆయన నిరూపించారు. బీజేపీ ఆయన బాటలోనే పయనిస్తుంది" అని మోదీ తెలిపారు.

రక్షణలో కాంగ్రెస్ దళారీ రాజ్యం!

కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ దాడి తీవ్రం చేశారు. ఇన్నాళ్లూ రాహుల్ తనపై ప్రయోగించిన 'రాఫెల్' అస్త్రాన్ని ఇప్పుడు మోదీ అందుకున్నారు. 'మిషెల్‌తో కాంగ్రెస్ అగ్ర కుటుంబానికి సన్నిహిత సంబంధాలున్నాయి' అంటూ పరోక్షంగా సోనియాపై ఆరోపణలు చేశారు. "కాంగ్రెస్ పార్టీ మన భద్రతా బలగాలను బలహీనం చేసింది. మన రక్షణ రంగం దశాబ్దాల తరబడి బ్రోకర్లు, దళారులకు అడ్డాగా మారింది. ఇటీవలే ఒక దళారీని పట్టుకొచ్చాం! స్వయంగా కాంగ్రెస్ అగ్ర కుటుంబానికే అతను సన్నిహితుడు. రాఫెల్ విమానాల రాకలో జాప్యానికి దళారీ మిషెల్ కారణం. రక్షణ ఉత్పత్తుల సమీకరణలో జాప్యానికి ఈ దళారులు, భారత్ సైనికపరంగా బలోపేతం కాకూడదని భావించే విదేశీ శక్తులే కారణం" అని మోదీ ఆరోపించారు. తనపై ఎంత బురదజల్లినా పట్టించుకోనని.. 'ఇండియా ఫస్ట్' అనేదే తన నినాదమని చెప్పారు.

కోటా.. ఓట్లు కొల్లగొడుతుందా?

అగ్రవర్ణ ఓట్‌బ్యాంకుపైనే బీజేపీ దృష్టి.. 3 రాష్ట్రాల ఫలితాలతో మారిన దృక్పథం

- హిందీబెల్ట్‌లో దళిత, ఓబీసీలు సంఘటితమయ్యే ఛాన్స్

న్యూఢిల్లీ, జనవరి 10: సార్వత్రిక ఎన్నికల ముంగిట మోదీ ప్రయోగించిన బ్రహ్మాస్త్రం ఊహించినట్లే విపక్షాలను పార్లమెంట్ వరకూ నేల మట్టం చేయగలిగింది. ఆర్థికంగా బలహీనవర్గాల వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్రం విజయవంతమైంది. అయితే ఈ బిల్లు ఆమోదం పొందగానే పండగకాదనీ, దీని విపరిణామాలు అటు సుప్రీంకోర్టులో, ఇటు ప్రజాక్షేత్రంలో బలంగానే ఉంటాయని విశ్లేషకుల అంచనా. ముఖ్యంగా ఇది.. సార్వత్రిక ఎన్నికల క్షేత్రాన్ని వర్గాల వారీగా చీల్చే అవకాశం ఉందని, అగ్రవర్ణాలకూ- ఓబీసీ, దళిత వర్గాలకూ మధ్య సమరంగా మారవచ్చనీ అంటున్నారు. 2014లో యూపీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బిహార్, ఛత్తీస్‌గఢ్‌ల్లో ఉన్న మొత్తం 186 సీట్లలో 157 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోగలిగింది. బిల్లుతో ఒక వేళ అగ్రవర్ణాలను బీజేపీ తనవైపు తిప్పుకొన్నా అప్పటి తరహాలో సీట్లు సాధించడం సందేహమేనంటున్నారు. ఈ బిల్లు తేవడానికి తక్షణ కారణం.. మూడు కీలక హిందీబెల్ట్ రాష్ట్రాల్లో మరీ ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఓటమి. బ్రాహ్మణ-బనియా పార్టీగా గుర్తింపు పొందిన తమ పార్టీని అగ్రకులాలు దూరం పెట్టాయని బీజేపీ భావిస్తోంది. 2014 ఎన్నికల్లో కమలానికి అత్యధిక సీట్లు సంపాదించిపెట్టిన రాష్ట్రాలు చేజారిపోవడానికి ఒక కారణం దళితులపై వేధింపుల నిరోధక చట్టానికి సుప్రీంకోర్టు సవరణ చేస్తే దాన్ని కాదని పార్లమెంటు చట్టం చేయడం! ఇది అగ్రవర్ణాలకు ఆగ్రహం తెచ్చిందన్నది బీజేపీ అభిప్రాయం. కోటా బిల్లు అగ్రవర్ణాలను మళ్లీ తమవైపు తిప్పుతుందని బీజేపీ లెక్కలు వేసింది. అయితే విశ్లేషకులు ఈ వాదనతో ఏకీభవించ లేదు. హిందీబెల్ట్‌లో ఈడబ్ల్యూఎస్ బిల్లు దళితులు, ఓబీసీలు బీజేపీకి వ్యతిరేకంగా సంఘటితం కావడానికి దోహదం చేస్తుందని పేర్కొంటున్నారు. అగ్రకులాల అప్పటి ఆగ్రహం కేవలం ఎస్సీ ఎస్టీ వేధింపుల చట్ట దుర్వినియోగంపైనే తప్ప వారు రిజర్వేషన్లు కోరలేదని చెబుతున్నారు.అగ్రకులాలు నిజంగా బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేసి ఉండుంటే కమలానికి 100 సీట్లు కూడా వచ్చి ఉండేవి కావని వారి వాదన. ఎన్నికల దృష్టితోనే బీజేపీ ఈ బిల్లు తెచ్చిందని నమ్మే అగ్రవర్ణాల వారు బీజేపీకి గుండుగుత్తగా ఈసారి ఓటేస్తారా అంటే సందేహమేనని, ఇక దళిత, ఓబీసీ ఓటర్లు కూడా కమలానికి వ్యతిరేకంగా సంఘటితమైతే అంచనాలు తారుమారవుతాయని విశ్లేషకులు వివరిస్తున్నారు. బిహార్‌ను తీసుకొంటే బడుగు వర్గాలే నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. '2015 అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ రిజర్వేషన్ల విధానంపై సమీక్ష జరగాలని పిలుపిచ్చారు. ఆ వ్యాఖ్య ప్రభావం ఎన్నికల్లో కనిపించింది. బీజేపీ కొన్నిచోట్ల ఓటమి పాలైంది కూడా!" అని ఓ విశ్లేషకుడు అన్నారు. యూపీలో సైతం ఇదే పరిస్థితి. అక్కడ పార్టీల అధినేతలందరూ ఓబీసీలు, దళితులే. ఈ ఓటుబ్యాంకును చీల్చడానికి "అత్యంత వెనుకబడ్డ.. అతి వెనుకబడ్డ.. వెనుకబడ్డ.." అనే మూడు కేటగిరీలు చేయాలని కూడా బీజేపీ చేసిన ప్రయత్నాన్ని వారు మర్చిపోలేదు. రాజస్థాన్ విషయానికొస్తే నోటా మీట ఎక్కువ మంది నొక్కారనీ, ఆ నొక్కినవారు అగ్రవర్ణాలేనని, తమపై వ్యతిరేకతతోనే ఆ పనిచేశారనీ, ఈ బిల్లు వల్ల వారంతా తమ వైపు వచ్చేస్తారనీ కమలనాథుల అంచనా. కానీ విశ్లేషకులు ఈ వాదనతో ఏకీభవించలేదు. రాజస్థాన్‌లో అగ్రవర్ణాలు 17 శాతం కాగా, ఓబీసీలు 51 శాతం, దళితులు 31 శాతం దాకా ఉన్నారు. ఈ ఎన్నికల్లో అగ్రవర్ణాలు ఓటేసినా మిగిలిన వర్గాలు బీజేపీకి దూరమవుతాయని విశ్లేషకులు చెబుతున్నారు.

పేదల కోటాపై సుప్రీంలో వ్యాజ్యం

ఈడబ్ల్యూఎస్‌కు జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదించిన బిల్లుపై అప్పుడే సుప్రీంకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. 'యూత్ ఫర్ ఈక్వాలిటీ ఆర్గనైజేషన్' సంస్థతో కలిసి కౌశల్ కాంత్ మిశ్రా గురువారం ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. రిజర్వేషన్ కల్పించడానికి ఆర్థిక పరిస్థితి ఒక్కటే అర్హత కాజాలదని పిటిషనర్ పేర్కొన్నారు. రాజ్యాంగంలోని మౌలిక అంశాన్ని ఉల్లంఘిస్తున్న ఈ బిల్లును కొట్టివేయాలని పిటిషనర్ కోర్టును కోరారు. ఆర్థిక ప్రాతిపదికపై రిజర్వేషన్‌ను జనరల్ కేటగిరీలకు మాత్రమే పరిమితం చేయరాదనీ, రిజర్వేషన్ల గరిష్ఠ పరిమితి ఎట్టి పరిస్థితుల్లో 50 శాతాన్ని మించరాదని పిటిషనర్ పేర్కొన్నారు. పేదలకు కొత్తగా కోటా కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన 124వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఉభయసభలు భారీ మెజారిటీతో ఆమోదించిన సంగతి తెలిసిందే.

సాయుధ బలగాలకు 'కోటా' వర్తించదు!

ఆర్థిక బలహీన వర్గాల వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాయుధ బలగాలపై ప్రభావం ఉండదని అధికార వర్గాలు చెబుతున్నాయి. భద్రతా బలగాల ఎంపికలో కోటా పద్ధతికి మినహాయింపు ఉంటుంది. జవాన్లు, అధికారుల ఎంపిక ప్రక్రియ ప్రతిభ ఆధారంగా జరుగుతుంది. కొత్త కోటాపై రక్షణ మంత్రిత్వ శాఖ త్రివిధ దళాలను సంప్రదించలేదని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఆర్మీ వంటి సాయుధ దళాలు వాటి పరిధిలోకి రావని.. అలాంటప్పుడు కొత్త కోటా ప్రభావం ఉండదని స్పష్టం చేస్తున్నారు.

దేవెగౌడ ఎలా ఉన్నారు?

- కర్ణాటక మంత్రితో మోదీ సంభాషణ

బెంగళూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): 'నా బెస్ట్ ఫ్రెండ్ దేవెగౌడ ఎలా ఉన్నారు?' అంటూ ప్రధాని మోదీ.. కర్ణాటక మంత్రిని అడగడం కన్నడ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. అసలే రాష్ట్రంలోని కాంగ్రెస్-జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వం మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందనే సంకేతాల నేపథ్యంలో మోదీ తాజా వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. బుధవారం బీదర్ విమానాశ్రయంలో దిగిన మోదీని స్వాగతించేందుకు కర్ణాటక సహకారశాఖ మంత్రి బండెప్ప కాశంపూర్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. తనకు అభివాదం చేసిన బండెప్పతో 'హౌ ఈజ్ మై బెస్ట్ ఫ్రెండ్ దేవెగౌడ జీ..? కుమారస్వామి ఆరోగ్యంగా ఉన్నారా..?' అంటూ మోదీ ఆరా తీశారు. తానో ముఖ్యమంత్రిలా కాకుండా క్లర్క్‌లా పనిచేస్తున్నానని, సంక్రాంతి తర్వాత సంకీర్ణ ప్రభుత్వం ఏమవుతుందో చెప్పలేనని సీఎం కుమారస్వామి వాపోయినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు కలకలం సృష్టిస్తున్నాయి.

'హాల్' మూతకు కేంద్రం కుట్ర

- సర్కారుపై ఉద్యోగుల ఆరోపణ

న్యూఢిల్లీ, జనవరి 10: ప్రభుత్వరంగ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హాల్)ను మూసివేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని ఆ సంస్థలోని కొంతమంది ఉద్యోగులు ఆరోపించారు. తదుపరి విడత 90 రాఫెల్ విమానాల తయారీ కాంట్రాక్టు హాల్‌కి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాఫెల్ వివాదంపై గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌ను కలిసిన తర్వాత హాల్ కార్మిక సంఘ నేత రేణుక ఎస్ మాట్లాడారు. ఇప్పటికి ఒక్క రాఫెల్ విమానం సరఫరా చేయకపోయినా దసో ఏవియేషన్‌కు కేంద్రం 20 వేల కోట్ల అడ్వాన్స్ చెల్లించిందని ఆరోపించారు. 'హాల్‌కు సామర్థ్యం లేదని తప్పుడు కథనాన్ని రక్షణ మంత్రి నిర్మల ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.



రాహుల్ వ్యాఖ్యలు అనైతికం

- స్త్రీ ద్వేషపూరితం, అసభ్యకరం
- మహిళా కమిషన్ నోటీసు




న్యూఢిల్లీ, జనవరి 10: రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు అనైతికం, అసభ్యకరం, స్త్రీద్వేషంతో కూడుకున్నవిగా ఉన్నాయని జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం ఆయనకు నోటీసు జారీచేసింది. బుధవారం జైపూర్ ర్యాలీలో ఆయన చేసిన వ్యాఖ్యలు పలు పత్రికల్లో, చానళ్లలో ప్రసారమయ్యాయని.. వీటిని సుమోటోగా విచారణకు స్వీకరించినట్లు తెలిపింది. 'ఓ మహిళా మంత్రి పట్ల అవమానకరంగా మీరు మాట్లాడినట్లు వార్తల్లో వచ్చింది. 56 అంగుళాల ఛాతీ ఉన్న చౌకీదారు.. పారిపోయి.. నన్ను రక్షించండని ఓ మహిళను వేడుకున్నారు. నన్ను నేను కాపాడుకోలేను.. మీరే కాపాడాలని ఆమెను అభ్యర్థించారని రాహుల్ అన్నారు. ఇది రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉద్దేశించి చేసినవే. ఆయన వ్యాఖ్యలు అనైతికంగా, అసభ్యంగా, స్త్రీద్వేషపూరితంగా ఉన్నాయి. మహిళలు బలహీనులని ఆయన భావిస్తున్నారా? అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రక్షణ మంత్రిగా ఉన్న మహిళను బలహీనురాలని అనడం దారుణం' అని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖాశర్మ ట్వీట్ చేశారు. మహిళా కమిషన్ నోటీసుపై కాంగ్రెస్ మండిపడింది. తమ అధ్యక్షుడికి రాజకీయ దురుద్దేశంతో నోటీసు జారీచేసిందని ఆరోపించింది. సోనియాపై చేసిన వ్యాఖ్యలకు ప్రధానికి కూడా కమిషన్ నోటీసివ్వాలని డిమాండ్ చేసింది.

రాహుల్ వ్యాఖ్యలపై సుష్మ, స్మృతి, మెహబూబా ఫైర్


కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రులు సుష్మా స్వరాజ్, స్మృతి ఇరానీ, పీడీపీ నాయకురాలు మెహబూబా ముఫ్తీ విరుచుకుపడ్డారు. లోక్‌సభలో చర్చకు నిర్మల ఇచ్చిన జవాబుపై రాహుల్ వ్యాఖ్యలు రాజకీయాల్లో మరింత దిగజారుడుతనాన్ని బయటపెట్టాయని సుష్మ పేర్కొన్నారు. స్మృతి తన ట్వీట్‌కు 'స్త్రీద్వేషి రాహుల్' అని హ్యాష్‌ట్యాగ్ పెట్టారు. రాజకీయ ఉపన్యాసాల్లో స్త్రీద్వేషపూరిత వ్యాఖ్యలు సాధారణమవుతున్నాయని మెహబూబా ఆవేదన వ్యక్తంచేశారు.

'అయోధ్య' ధర్మాసనం నుంచి వైదొలిగిన జస్టిస్ లలిత్!

- న్యాయవాది అభ్యంతరంతో నిర్ణయం
- కొత్త ధర్మాసనం ఏర్పాటుకు సీజే కసరత్తు



న్యూఢిల్లీ, జనవరి 10: రామ జన్మభూమి-బాబ్రీ మసీదు స్థల వివాదంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణకు ఆదిలోనే హంసపాదు పడింది. గురువారం తొలిరోజు విచారణ సందర్భంగా ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం నుంచి జస్టిస్ యూయూ లలిత్ వైదొలిగారు. గతంలో బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో అప్పటి ముఖ్యమంత్రి కల్యాణ సింగ్ తరపున న్యాయవాదిగా వాదించిన లలిత్ ధర్మాసనంలో ఉండటంపై కొందరు పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో ఆయనీ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ విచారణను ఈ నెల 29కి వాయిదా వేశారు. ఆలోగా ఐదుగురు సభ్యులతో తిరిగి ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. జస్టిస్ గొగోయ్ అయోధ్య స్థల వివాద కేసును రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని మంగళవారం సొంతంగా నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని ఏదైనా కింది స్థాయి బెంచ్ సిఫార్సు చేయాలి. లేదా రాజ్యాంగానికి వ్యాఖ్యానం చెప్పాల్సిన ప్రశ్న ఒకటి పిటిషనర్ వేయాలి. అలాంటివేవీ లేకుండానే జస్టిస్ గొగోయ్ నిర్ణయం తీసుకొని సంచలనం సృష్టించారు. నిజానికి అయోధ్య కేసును రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాల దాఖలైన పిటిషన్‌ను త్రిసభ్య ధర్మాసనం కొట్టేసింది. ఆ తీర్పును నిర్వీర్యం చేస్తూ ప్రధాన న్యాయమూర్తి తాజా నిర్ణయం తీసుకున్నారు. రాజ్యాంగ ధర్మాసనంలో ఆయనతో పాటు భావి ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ ఎస్ఏ బాబ్డే, జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ డీవై చంద్రచూడ్ సభ్యులుగా ప్రకటించారు. ఇప్పుడు జస్టిస్ లలిత్ వైదొలగడంతో బెంచ్‌లో కొత్త జడ్జిని నియమించాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టు రూల్ బుక్ ప్రకారం ఏదైనా కేసులో సొంత నిర్ణయంతో ఇద్దరికి మించిన జడ్జిలతో ధర్మాసనం ఏర్పాటుచేసే విచక్షణాధికారం ప్రధాన న్యాయమూర్తికి ఉంది. ఈ అధికారాన్ని ఉపయోగించుకోవడం ఇదే ప్రథమం. రాజ్యాంగ ధర్మాసనం అక్కర్లేదన్న తీర్పును తోసిపుచ్చుతూ రాజ్యాంగ ధర్మాసనం వేయడం కూడా ఇదే ప్రథమం. గురువారం విచారణ సందర్భంగా సీజే సొంత నిర్ణయంతో ధర్మాసనం వేయడాన్ని న్యాయవాది రాజీవ్ ధావన్ ప్రశ్నించారు. ఈ కేసులో పరిశీలించాల్సిన పత్రాలు భారీ స్థాయిలో ఉన్నాయని, 113 అంశాలకు సమాధానం వెతకాల్సి ఉందని.. 2,886 పేజీల సాక్ష్యాన్ని, 257 పేజీల పత్రాలను సమర్పించారని వీటన్నింటినీ అధ్యయనం చేయడానికి త్రిసభ్య బెంచ్ సరిపోదని ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.